# జనం రిపోర్టర్
తెలుగు దినపత్రిక

సంపుటి : 01 సంచిక : 122 ఎడిటర్ : మార్పు సాయికుమార్ పేజీలు : 8, వెల రూ. 5, ఆదివారం - 11 - ఆగస్టు - 2024

Publisher from Srikakulam: circulated at vijayanagaram Visakhapatnam East Godavari West Godavari Krishna gunturu Prakasam Kurnool Nellore Chittoor Kadapa ananthapuram Hyderabad



విలేకరులు కావలెను

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడుపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.

అంకిత భావంతో పనిచేయుటకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948


## ఏపీలోని పలు జలాశయాలు నిండుకుండలా దర్శనం



ప్రకాశం బ్యారేజీకి 2,61,307 క్యూసెక్కుల వరద ప్రవాహం

శ్రీశైలం జలాశయం 10 గేట్లు 14 అడుగుల మేర ఎత్తి నీటిని దిగువకు విడుదల

శ్రీశైలం నుంచి నీటిని నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు విడుదల చేయడంతో సాగర్‌కు భారీగా వరద

## భారత్‌పై మాల్దీవుల అధ్యక్షుడి కొత్త రాగం



మాల్దీవుల అధ్యక్షుడు ముయిజ్జుతో శనివారం సమావేశమైన విషయం విదితమే.

మాల్దీవుల్లోని 28 ద్వీపాలలో మురుగునీటి ప్రాజెక్టుల సహకారానికి భారత్ ముందుకు రావడం శుభపరిణామం.

భారత్ అంటేనే కత్తులు నూరిన మల్దీవుల

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధిస్తా.. మాజీ మంత్రి బొత్స ధీమా



- ఎమ్మెల్సీ ఎన్నికల్లో తాను విజయం సాధిస్తానని మాజీ మంత్రి,
- వైసీపీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఈనెల 12న నామినేషన్ వేయనున్నట్లు వెల్లడించారు.

అమరావతి : ఉమ్మడి విశాఖ జిల్లాలో

## కుప్పకూలిన విమానం.. 62 మంది దుర్మరణం



బ్రెజిల్‌లో ఘోర విమాన ప్రమాదం జరిగింది.

విమానంలో 58 మంది ప్రయాణికులతోపాటు నలుగురు సిబ్బంది ఉన్నారని..

# కేరళకు అండగా ఉంటాం.. ప్రధాని మోడీ

## వయనాడ్ లో ప్రధాని మోడీ ఏరియల్ సర్వే




-కేరళను అన్ని విధాల ఆదుకుంటామని ప్రధాని మోదీ భరోసా ఇచ్చారు. అందరికీ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

- ఆ మార్గంలోనే కొండచరియలు విరిగిపడి తీవ్రంగా

## దెబ్బతిన్న ముండక్కై, చురాల్‌మల తదితర -ప్రాంతాల్లో ప్రధాని విహంగ వీక్షణం చేశారు

ప్రకృతి ప్రకోపంతో విధ్వంసమైన కేరళను అన్ని విధాల ఆదుకుంటామని ప్రధాని మోదీ భరోసా ఇచ్చారు. మయనాడ్ ప్రజలు తిరిగి జనజీవనంలోకి వచ్చేందుకు అవసరమైన సాయం కేంద్రం అందిస్తుందని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి పినరయ్ విజయన్ కు హామీ ఇచ్చారు.. ఇటీవల వయనాడ్ లో కొండచరియలు విరిగిపడి పలు గ్రామాలు నామరూపాల్లేకుండా శిథిలమమైన ప్రాంతాలలో నేడు ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఏరియల్ సర్వే నిర్వహించారు. హెలికాప్టర్ లో నుంచి విలయ ప్రాంతాలను చూసి చలించిపోయారు.. ఇంత తీవ్రమైన విలయం ఇంతకు ముందు ఎన్నడూ రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు.. ముందుగా ప్రధాని ఈ ఉదయం కన్నూర్ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్నారు. అక్కడ కేరళ గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్, ముఖ్యమంత్రి పినరయి విజయన్ ప్రధానికి స్వాగతం పలికారు. అనంతరం వీరంతా వాయుసేన హెలికాప్టర్‌లో వయనాడ్‌కు బయల్దేరారు. ఆ మార్గంలోనే కొండచరియలు విరిగిపడి తీవ్రంగా దెబ్బతిన్న ముండక్కై, చురాల్‌మల తదితర ప్రాంతాల్లో ప్రధాని విహంగ వీక్షణం చేశారు. ప్రధాని వెంట కేంద్రమంత్రి సురేశ్ గోపి కూడా ఉన్నారు. హెలికాప్టర్ సర్వే అనంతరం కాల్ పెట్ట నుంచి రోడ్డు మార్గంలో పయనించి కొండచరియలు విరిగిపడిన ప్రాంతాలను పరిశీలించారు.. రెస్క్యూ ఆపరేషన్, బాధితుల తరలింపు జరిగిన తీరును ప్రధానికి వివరించారు. అనంతరం సహాయక శిబిరాలు, ఆసుపత్రులకు వెళ్లి బాధితులను మోదీ పరామర్శించారు. వారిని ఓదార్చారు.. అందరికీ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

## తెలంగాణ టీడీపీ పగ్గాలు.. నారా లోకేష్‌కా, బ్రాహ్మణికా?

- తెలుగు జాతి బాగుండాలని కోరుకునే వ్యక్తి నేను' అని చంద్రబాబు స్పందించారు
- తెలంగాణ రాజకీయాల్లో వేడిని పెంచుతున్నాయి.
- గ్రేటర్‌లో కీలక స్థానాలను కైవసం చేసుకున్న టీడీపీ,
- 2019లో ఏపీలోనూ తెలుగు దేశం పార్టీ ఓడిపోవడంతో తెలంగాణలోనూ ఆ పార్టీ గడ్డుపరిస్థితులు ఎదుర్కొంది.



హైదరాబాద్: 'తెలంగాణ తెలుగు దేశం పార్టీ బాధ్యతలు నారా లోకేశ్‌కి అప్పగించే అవకాశం ఉందా? నారా బ్రాహ్మణిని వర్కింగ్ ప్రెసిడెంట్ చేస్తారా?' ఇదీ.. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు రిపోర్టర్లు అడిగినా ప్రశ్న. 'మీ ఆలోచనా విధానాలు చాలా ఫాస్ట్ ఉన్నాయి. మీ అంత వేగంగా మేం ఆలోచించడం లేదు. అక్కడైనా, ఇక్కడైనా తెలుగు జాతి బాగుండాలని కోరుకునే వ్యక్తి నేను' అని చంద్రబాబు స్పందించారు. ఈ కామెంట్స్ ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో వేడిని పెంచుతున్నాయి. రాష్ట్ర విభజన తరువాత టీడీ

## కేటీఆర్‌ను రేవంత్ జైల్లో వేస్తారు...



- కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటైనా బీజేపీ ధాటికి తట్టుకోలేనంతగా యుద్ధం చేస్తాం"
- నాతో సహా బీజేపీ కార్యకర్తలను కేటీఆర్ హింసించిన, జైల్లో వేసిన తీరును ఎవరూ మర్చిపోలేదు.

హైదరాబాద్, ఆగస్టు 10: "కేటీఆర్‌ను రేవంత్ రెడ్డి జైల్లో వేస్తారనే నమ్మకం ఉంది…కేటీఆర్ చేసిన అరాచకాలు, అవినీతి అందరికీ తెలుసు…నాతో సహా బీజేపీ కార్యకర్తలను కేటీఆర్ హింసించిన, జైల్లో వేసిన తీరును ఎవరూ మర్చిపోలేదు. రేవంత్‌పై నమ్మకం పోయిన రోజు నుంచి కాంగ్రెస్‌తో జరగబోయేది యుద్ధమే. కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటైనా బీజేపీ ధాటికి తట్టుకోలేనంతగా యుద్ధం చేస్తాం" అంటూ కేంద్రమంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు.

## అమెరికాలో మరో యూనివర్సిటీతో తెలంగాణ ప్రభుత్వం ఒప్పందం




రాష్ట్రంలో పెట్టుబడులే లక్ష్యంగా ఆయన టూర్ కొనసాగుతోంది.

ఇప్పటి వరకు దాదాపు 11 కంపెనీలు తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయి

ప్రముఖ కంపెనీల అధినేతలు, ప్రతినిధులతో రేవంత్ రెడ్డి బృందం వరుసగా సమావేశాలు

అమెరికాలో సీఎం రేవంత్‌రెడ్డిపర్యటన కొనసాగుతోంది. రాష్ట్రంలో పెట్టుబడులే లక్ష్యంగా ఆయన టూర్ కొనసాగుతోంది.

## అత్యున్నత పౌర పురస్కారం.. బంగారు కిరీటం..

జావెలిన్ త్రోలో స్వర్ణ పతకం గెలిచి చరిత్ర సృష్టించాడు

మరోవైపు పాక్ ప్రభుత్వం కూడా అతడిని ఘనంగా సత్కరించేందుకు సిద్ధమవుతోంది.

అతడిని బంగారు కిరీటంతో సత్కరించనున్నట్లు సింధ్ ప్రభుత్వం వెల్లడించింది.



పారిస్ ఒలింపిక్స్ 2024) జావెలిన్ త్రోలో స్వర్ణ పతకం గెలిచి చరిత్ర సృష్టించాడు పాకిస్థాన్ అథ్లెట్ అర్షద్ నదీమ్ దీంతో ఆ దేశం సంబరాల్లో మునిగిపోయింది. అతడి ప్రతిభపై సర్వత్రా ప్రశంసలు కురుస్తున్నాయి. పలువురు క్రికెటర్లు, సెలబ్రిటీలు అతడిని ఆకాశానికి ఎత్తుతున్నారు. మరోవైపు పాక్ ప్రభుత్వం కూడా అతడిని ఘనంగా సత్కరించేందుకు సిద్ధమవుతోంది. ఇందులో భాగంగా అతడికి భారీగా రివార్డులు, అవార్డులను ప్రకటిస్తున్నారు. నదీమ్ 150 మిలియన్ పాకిస్థాన్ రూపాయల (రూ.4.5 కోట్లు) కంటే ఎక్కవ మొత్తం అందుకోనున్నట్లు సమాచారం. ఇందులో పంజాబ్ ముఖ్యమంత్రి మరియం నవాజ్ ప్రకటించిన 100 మిలియన్లు ఉన్నాయి. పంజాబ్ గవర్నర్ సర్దార్ సలీం హైదర్ ఖాన్ 2 మిలియన్ రివార్డు అందించనున్నట్లు తెలిపారు. సింధ్ ముఖ్యమంత్రి 50 మిలియన్ మొత్తాన్ని నదీమ్‌కు ఇవ్వనున్నట్లు చెప్పారు. అలాగే గవర్నర్ 1 మిలియన్ ప్రకటించారు. నదీమ్ ప్రతిభను మెచ్చిన ప్రముఖ పాకిస్థాన్ సింగర్ అలీ జఫర్ 1 మిలియన్ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇంతే మొత్తాన్ని నదీమ్‌కు తన ఫౌండేషన్ ద్వారా ఇవ్వనున్నట్లు క్రికెటర్ అహ్మద్ షాదాజ్ వెల్లడించారు. అర్షద్ నదీమ్ ప్రతిభకు గుర్తింపుగా అత్యున్నత పౌర పురస్కారంతో సత్కరించాలని పాకిస్థాన్ జాతీయ అసెంబ్లీ ప్రభుత్వానికి సిఫార్సు చేస్తూ ఏకగ్రీవంగా తీర్మానం చేసినట్లు అక్కడి రేడియో పాకిస్థాన్

# రోజా ఏపీ రాజకీయాలకు గుడ్ బై

తన పని తాను చేసుకోబోతున్న రోజా పైన ఆసక్తికర చర్చ

రాజకీయాలలో రోజా మాట్లాడిన మాట్లాడకపోయినా సంచలనమే.

కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబు పైన, లోకేష్ పైన, పవన్ కళ్యాణ్ పైన నోరు పారేసుకున్న రోజా



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాలలో రోజా మాట్లాడిన మాట్లాడకపోయినా సంచలనమే. ప్రస్తుతం గత ఎన్నికల ఓటమితో సైలెంట్ గా తన పని తాను చేసుకోబోతున్న రోజా పైన ఆసక్తికర చర్చ జరుగుతుంది. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబు పైన, లోకేష్ పైన, పవన్ కళ్యాణ్ పైన నోరు పారేసుకున్న రోజా ప్రస్తుతం పార్టీ అధికారంలో లేకపోవడంతో రోజా సైలెంట్ అయ్యారు. అలాగే నగరి నియోజకవర్గంలో రోజా ఓటమిపాలు కావడంతో ఆమె పొలిటికల్ కెరీర్ పైన ప్రస్తుతం సోషల్ మీడియా వేదికగా చర్చ జరుగుతుంది. రోజా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెప్పి తమిళ స్టార్ హీరో విజయ్ పార్టీ తరఫున పోటీ చేస్తారని ప్రస్తుతం వార్తలు వినిపిస్తున్నాయి. ఇటీవల ఎక్కువగా తమిళనాడులోనే తిరుగుతున్న రోజా తమిళ రాజకీయాలలోకి ఎంట్రీ ఇస్తారని, ఏపీ రాజకీయాల నుంచి వైదొలుగుతారని ఆసక్తికర చర్చ జరుగుతుంది.

### రోజా పై జరుగుతున్న ప్రచారానికి కారణం ఇదే

రోజా సొంత నియోజకవర్గమైన నగరిలోనూ సొంత పార్టీలో ఆమెకు శత్రువులు ఉండడంతో వైసీపీలో ఇమడలేకపోతున్నట్టుగా కూడా టాక్ వినిపిస్తుంది. ఓ పక్క వైసిపి అధికారంలో లేకపోవడం, మరోవైపు సొంత పార్టీ నేతలతో ఉన్న సమస్యలు, వైసీపీకి గుడ్ బై చెప్పి వేరే పార్టీలోకి వెళదామన్నా

## ఏపీలో భారీగా గంజాయి స్వాధీనం..



అమరావతి : ఏపీలోని గుంటూరు జిల్లా మంగళగిరి వద్ద ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ పోలీసులు భారీ ఎత్తున గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం గంజాయి నిర్మూలకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటుండటంతో పోలీసులు పలుచోట్ల విస్తృతంగా తనిఖీలు చేస్తున్నారు. ఇందులో భాగంగా శనివారం మంగళగిరి కాజి టోల్‌గేట్ వద్ద ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ పోలీసులు వాహనాలను తనిఖీ చేశారు. రెండు కార్లలో అనుమానం ఉన్న వ్యక్తులను గమనించి కార్లను తనిఖీ చేయగా అందులో ఉన్న 230 కిలోల గంజాయి ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. కారులో ఉన్న అమీర్, అబ్దుల్లా ఫారుఖ్, కార్తికేయన్, మల్లికార్జున్, కాలేయ్ మృధన్ అనే ఐదుగురిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి 34 వేల నగదు, ఆరు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు గుంటూరు పోలీసులు వెల్లడించారు.

## బ్లూ ఎకానమీ ప్రాజెక్ట్ తో సముద్రాన్ని లంఘించనున్న పవన్ కళ్యాణ్



- బ్లూ ఎకానమీ ప్రాజెక్ట్ పై చర్చించిన పవన్ కళ్యాణ్
- ఏపీలో బ్లూ ఎకానమీ ప్రాజెక్ట్ కు వరల్డ్ బ్యాంక్ సాయం కోరిన పవన్ కళ్యాణ్
- సానుకూలంగా స్పందించిన ప్రపంచ బ్యాంక్
- బ్లూ ఎకానమీ ప్రాజెక్ట్ తో రాష్ట్రానికి సంపద

# అమెరికాలో మరో యూనివర్సిటీతో తెలంగాణ ప్రభుత్వం ఒప్పందం

మొదటి పేజి తరువాయి

ఈ నేపథ్యంలోనే తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు పలు కంపెనీలతో ఎంవోయూ కుదుర్చుకుంది తెలంగాణ ప్రభుత్వం. ఇప్పటి వరకు దాదాపు 11 కంపెనీలు తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయి. ప్రముఖ కంపెనీల అధినేతలు, ప్రతినిధులతో రేవంత్ రెడ్డి బృందం వరుసగా సమావేశాలు నిర్వహిస్తూ ఒప్పందాలు కుదుర్చుకుంటున్నారు. తాజాగా తెలంగాణ ప్రభుత్వంతో కలిసి పనిచేయడానికి కాలిఫోర్నియాలోని స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ ముందుకు వచ్చింది. అమెరికా పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి డి శ్రీధర్ బాబు నేతృత్వంలోని ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం స్టాన్ ఫోర్డ్ యూనివర్సిటీని సందర్శించింది. స్టాన్ ఫోర్డ్ బైర్స్ సెంటర్ ఫర్ బయోడిజైన్ విభాగంలోని సీనియర్ ప్రతినిధులతో సమావేశమైంది. తెలంగాణలో ఏర్పాటు చేసే యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ, న్యూ లైఫ్ సైన్సెస్ యూనివర్సిటీలో భాగస్వామ్యం పంచుకోవాలని ప్రభుత్వం వారిని ఆహ్వానించింది. పరస్పరం అధునాతన పరిజ్ఞానాన్ని పంచుకునే కార్యక్రమాలతో పాటు ఉమ్మడిగా పరిశోధనలు నిర్వహించాలనే అభిప్రాయాలు ఈ సమావేశంలో వ్యక్తమయ్యాయి. తెలంగాణ ప్రభుత్వానికి తగిన సహకారం అందిస్తామని యూనివర్సిటీలోని బయోడిజైన్ విభాగం అధిపతులు డాక్టర్ అనురాగ్ మైరాల్, డాక్టర్ జోష్ మాకోవర్ ప్రకటించారు. తమ ఆసక్తిని వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖను అందించారు. భారీ వైద్య పరికరాల పరిశ్రమను అభివృద్ధి చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం దృష్టి సారించిందని, దీంతో రాష్ట్రంలో యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయని ప్రస్తావించారు. వైద్య పరికరాల విద్య, కొత్త ఆవిష్కరణలకు తమ మద్దతు ఉంటుందని ఆ లేఖలో స్పష్టం చేశారు

# రోజా ఏపీ రాజకీయాలకు గుడ్ బై

మొదటి పేజి తరువాయి

ఏపీలోని ఇతర పార్టీలలోకి వెళ్లలేని పరిస్థితి వెరసి రోజా రాజకీయాలలో ఎలాంటి అడుగు వేయాలో అర్థంకాక తమిళనాడు రాజకీయాలపై ఫోకస్ చేస్తున్నారని ప్రచారం సాగుతుంది.

రోజా సైలెన్స్ తోనూ అనుమానం

అయితే గత కొద్ది రోజులుగా రోజా పొలిటికల్ కెరీర్ పైన పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతున్నా దీనిపైన ఇప్పటివరకు రోజా స్పందించలేదు. ఇది నిజమా.. అబద్దమా.. తన రాజకీయ భవితవ్యం ఏంటి అన్న విషయం పైన రోజా ఇప్పటివరకు మాట్లాడలేదు. దీంతో కూడా ఆమె రాజకీయంగా సంచలన నిర్ణయం తీసుకుంటారన్న అనుమానం బలపడుతుంది.

రోజా మౌనం వీడితేనే విషయం తెలిసేది

అయితే రోజా పార్టీ మారుతున్నట్టు పెద్ద ఎత్తున ప్రచారం అవుతున్న వార్తల పైన ఆమె వేగంగా స్పందిస్తే బాగుంటుందని నెటిజెన్లు అభిప్రాయపడుతున్నారు. మరి ఏపీ రాజకీయాలకు నిజంగానే రోజా గుడ్ బై చెబుతారా? రోజా రాజకీయాల విషయంలో సంచలన నిర్ణయం తీసుకున్నారా? అన్నదానికి రోజానే సమాధానం చెప్పాలి.

## ఏపీలోని పలు జలాశయాలు నిండుకుండలా దర్శనం

మొదటి పేజి తరువాయి

అమరావతి : ఏపీలోని పలు జలాశయాలు నిండుకుండలా దర్శనం ఇస్తున్నాయి. ప్రకాశం బ్యారేజీ శ్రీశైలం రిజర్వాయర్ లకు వరద ఉధృతి కొనసాగుతుంది. ప్రకాశం బ్యారేజీకి 2,61,307 క్యూసెక్కుల వరద ప్రవాహం వస్తుండగా 50 గేట్లు 6 అడుగులు, 20 గేట్లు 5 అడుగుల మేర ఎత్తి 2,46,950 క్యూసెక్కులు దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రకాశం బ్యారేజ్ నుంచి కాల్వలకు 14,357 క్యూసెక్కులు విడుదల చేస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. శ్రీశైలం జలాశయం 10 గేట్లు 14 అడుగుల మేర ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టుకు 2,86,919 క్యూసెక్కులు ఇన్ ఫ్లోగా వస్తుండగా, 4,11,236 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. రిజర్వాయర్ పూర్తి స్థాయి నీటి మట్టం 885 అడుగులు కాగా ప్రస్తుతం 882.50 అడుగులకు చేరుకుంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి నిల్వ 215.8070 టీఎంసీలు కాగా ప్రస్తుతం 202.0439 టీఎంసీలకు చేరుకుంది. కుడి, ఎడమ జల విద్యుత్ కేంద్రాలలో విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతోంది. శ్రీశైలం నుంచి నీటిని నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు విడుదల చేయడంతో సాగర్‌కు భారీగా వరద ప్రవాహం వచ్చి చేరుకుంటోంది. ప్రాజెక్టు నుంచి 26 గేట్లను ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. 16 గేట్లు పదిఅడుగుల మేర, 10 గేట్లు 5 అడుగుల మేర ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధిస్తా .. మాజీ మంత్రి బొత్స ధీమా

మొదటి పేజి తరువాయి

త్వరలో జరుగనున్న స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తాను విజయం సాధిస్తానని మాజీ మంత్రి, వైసీపీ నాయకుడు బొత్స సత్యనారాయణ ధీమాను వ్యక్తం చేశారు. శనివారం విశాఖ కార్పొరేటర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసీపీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఈనెల 12న నామినేషన్ వేయనున్నట్లు వెల్లడించారు. పోలింగ్ వరకు తమ వ్యూహం ఎవరికి అంతు పట్టదని అన్నారు. విశాఖలో వైసీపీకి సంపూర్ణ మెజారిటీ ఉందని అన్నారు. కూటమి ఎన్ని అడ్డంకులు సృష్టించినా తన విజయాన్ని ఎవరూ ఆపలేరని పేర్కొన్నారు. వైసీపీ కి 620 పైగా ఓట్లు ఉన్నాయని, టీడీపి కి 200 ఓట్ల బలం మాత్రమే ఉందని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను చంద్రబాబు ప్రభుత్వం అమలు చేయడం లేదని ఆరోపించారు. మాజీ మంత్రి కన్నబాబు మాట్లాడుతూ కూటమికి ఈ ఎన్నికల్లో బలం లేకున్నా పోటీ చేస్తుందని, దొడ్డిదారిన ప్రలోభాలకు గురిచేసి గెలిచేందుకు కుట్రలు పన్నుతుందని ఆరోపించారు. సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ గెలిస్తే కౌన్సిల్‌లో ప్రజా సమస్యలపై గొంతు విప్పుతారని అన్నారు.

# భారత్‌పై మాల్దీవుల అధ్యక్షుడి కొత్త రాగం

మొదటి పేజి తరువాయి

అధ్యక్షుడు మహమ్మద్ ముయిజ్జు ఇవాళ కొత్త పల్లవి అందుకున్నారు. భారత విదేశాంగ శాఖ మంత్రి ఎస్. జైశంకర్.. మాల్దీవుల అధ్యక్షుడు ముయిజ్జుతో శనివారం సమావేశమైన విషయం విదితమే. భారత్, మాల్దీవుల మధ్య తెగిపోతున్న సంబంధాలను బలోపేతం చేయడమే లక్ష్యంగా జైశంకర్ పర్యటన సాగింది. సమావేశం అనంతరం ముయిజ్జు మాట్లాడుతూ.. తమ దేశానికి నిత్యం సహాయ సహకారాలు అందిస్తున్నందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి, భారత ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. భద్రత, అభివృద్ధి, సాంస్కృతిక విషయాల్లో పరస్పర సహకారం ద్వారా ఢిల్లీ, మలే మధ్య బంధం మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. "ఇవాళ జైశంకర్‌ని కలవడం, మాల్దీవుల్లోని 28 ద్వీపాలలో మురుగునీటి ప్రాజెక్టుల సహకారానికి భారత్ ముందుకు రావడం శుభపరిణామం. మాల్దీవులకు ఎల్లప్పుడూ మద్దతు ఇస్తున్నందుకు భారత ప్రభుత్వానికి, ప్రధాని మోదీకి ప్రత్యేక ధన్యవాదాలు. భద్రత, అభివృద్ధి, సాంస్కృతిక మార్పిడిలో పరస్పరం సహకరించుకుంటే ఇరు దేశాల మధ్య బంధం మరింత బలోపేతం అవుతుంది. మేం కలిసి ఇరు దేశాల ఉజ్వల భవిష్యత్తును నిర్మిస్తాం" అని ముయిజ్జు ఎక్స్‌లోని ఓ పోస్ట్‌లో తెలిపారు. మాల్దీవుల్లోని 28 ద్వీపాలకు నీటి సరఫరా, మురుగునీటి పారుదల సౌకర్యాల కల్పించడంలో భారత్ సహకరించింది. ఇందుకోసం ఎగ్జిమ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వడ్డీ రాయితీతో కూడిన రుణాన్ని అందించింది.

## అత్యున్నత పౌర పురస్కారం.. బంగారు కిరీటం..

మొదటి పేజి తరువాయి

నదీమ్ స్వదేశానికి చేరుకోగానే.. అతడిని బంగారు కిరీటంతో సత్కరించనున్నట్లు సింధ్ ప్రభుత్వం వెల్లడించింది. సుక్కురులోని కొత్త స్పోర్ట్స్ స్టేడియానికి నదీమ్ పేరు పెట్టనున్నట్లు అధికారులు తెలిపారు. కరాచీలో 'అర్షద్ నదీమ్ అథ్లెటిక్స్ అకాడమీ'ని ప్రారంభించనున్నట్లు నగర మేయర్ ముర్తుజా వహబ్ ప్రకటించారు. నదీమ్‌కు సోలార్ ఎనర్జీ సిస్టమ్‌ను అందించనున్నట్లు అక్కడి ప్రముఖ సోలార్ ఎనర్జీ కంపెనీ బీకన్ ఎనర్జీ వెల్లడించింది ఓ వైపు ఆర్థిక ఇబ్బందులు.. మరోవైపు శిక్షణ కష్టాలను దాటి అర్షద్ నదీమ్ చరిత్ర సృష్టించాడు. అతడు పారిస్ ఒలింపిక్స్‌లో 92.97 మీటర్లు జావెలిన్ విసిరి.. పాకిస్థాన్‌కు 32 ఏళ్ల తర్వాత ఒలింపిక్ పతకాన్ని అందించాడు. ఇక వ్యక్తిగత విభాగంలో ఆ దేశం నుంచి స్వర్ణ పతకం గెలిచిన తొలి అథ్లెట్ అతడే కావడం విశేషం. దీంతో అతడికి స్వదేశంలో ఘనంగా స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు చేయాలని పలువురు సెలబ్రిటీలు పాకిస్థాన్ ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# కేరళకు అండగా ఉంటాం.. ప్రధాని మోడీ

మొదటి పేజి తరువాయి




వైద్య చికిత్స, సహాయ కార్యక్రమాల ఎలా సాగుతున్నాయనే విషయాలను మోడీ బాధితులను అడిగి తెలుసుకున్నారు .అనంతరం ఆయన కన్నూర్ లో ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి విజయన్ కూడా పాల్గొన్నారు.. బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలించడంలోనూ, శిధిలాల నుంచి వెలికి తీయడంలోనూ నిరంతరం శ్రమించిన ఆర్మీ, పౌర,పోలీస్ అధికారులను మోడీ ప్రశంసించారు.. ప్రతికూల పరిస్థితులలోనూ వేలాది మంది ప్రాణాలు కాపాడిన రెస్క్యూ సిబ్బందిని అభినందించారు.. కాగా , కష్టంలో కేరళను అన్నివిధాల ఆదుకుంటామని మోడీ చెప్పారు.. రోడ్లు,భువన, వంతెనలు, విద్యుత్ నిర్మాణాలకు అవసరమై మేర కేంద్రం సాయం చేస్తుందని సిఎంకు చెప్పారు.. అలాగే బాధితులు తిరిగి జనజీవనంలో వచ్చేందుకు వారికి కూడా తగిన సాయం అందిస్తామని అన్నారు.. కేరళ ప్రజలను అదుకునేందుకు దేశ ప్రజలందరూకలిసి రావాలని మోదీ పిలుపు ఇచ్చారు.

# కేటీఆర్‌ను రేవంత్ జైల్లో వేస్తారు...

మొదటి పేజి తరువాయి

చాలా కతలే ఉన్నాయ్.. మాధురిపై వాణి సంచలన కామెంట్స్..!

శనివారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో బండి మాట్లాడుతూ... బీఆర్‌ఎస్‌తో బీజేపీ చర్చలు ఫేక్ న్యూస్ అని అన్నారు. బీఆర్ఎస్ అవుట్ డేటెడ్ పార్టీ అంటూ వ్యాఖ్యలు చేశారు. కవిత బెయిల్‌కు, బీజేపీకి ఏం సంబంధమని ప్రశ్నించారు. సిసోడియాకు బెయిల్ వస్తే... బీజేపీకి సంబంధముందా అని నిలదీశారు. కోర్టు విషయాలను పార్టీతో ముడిపెట్టడం సరికాదన్నారు. నిజాయితీగా పనిచేసే ఐఏఎస్‌లకు నేటికీ పోస్టింగ్ ఇవ్వడం లేదన్నారు. బీఆర్ఎస్‌కు కొమ్ముకాసిన ఐఏఎస్‌లకే మళ్లీ మంచి పోస్టింగులిస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్‌కు, బీఆర్ఎస్‌కు తేడా లేకుండా పోయిందన్నారు. అతి తక్కువ టైంలో ప్రజా వ్యతిరేకత చూరగొన్న ఏకైక పార్టీ కాంగ్రెస్సే అని వ్యాఖ్యలు చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ మధ్యే పోటీ అని స్పష్టం చేశారు. పంచాయతీలకు నిధులిచ్చే పరిస్థితి రాష్ట్ర ప్రభుత్వానికి లేదన్నారు. ఏకగ్రీవ పంచాయతీలకు కూడా ప్రోత్సహక నిధులివ్వడం లేదన్నారు. కేంద్ర నిధులతోనే పంచాయతీలు నడుస్తున్నాయన్నారు. మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీ, జడ్పీటీసీలే మా బ్రాండ్ అంబాసిడర్లు అని చెప్పుకొచ్చారు. ఏ పార్టీ గెలిస్తే పంచాయతీలు అభివృద్ధి అవుతాయనే గుండె మీద చేయి వేసుకుని ఆలోచించాలన్నారు.



పంచాయతీలకు కేంద్రమే నిధులిస్తోందని హరీష్ రావు ఇప్పటికైనా చెప్పడం శుభ పరిణామమన్నారు. హైదరాబాద్ చుట్టుపక్కల భూములు కొనుగోలు దందా బాధ్యతను కాంగ్రెస్ నేతకు అప్పగించిందన్నారు. తమ్ముడి కోసమే రేవంత్ రెడ్డి అమెరికా వెళ్లారనడం సరికాదన్నారు. రాజకీయాల్లో విమర్శలు చేసేటప్పుడు హుందాగా వ్యవహరించాలని హితవుపలికారు. కాంగ్రెస్‌లో లుకలుకలు మొదలైనయన్నారు. ఇతర పార్టీలను చీల్చి లాభం పొందాలనే ఆలోచన బీజేపీకి లేదన్నారు. కాంగ్రెస్‌కు ప్రజలు ఐదేళ్ల తీర్పు ఇచ్చారని.. ఐదేళ్లు అధికారాన్ని ఉంచుకుంటారా? వదులుకుంటారా? అనేది ప్రభుత్వ తీరుపై ఆధారపడి ఉందన్నారు.

**వినేశ్ ఫొగట్ అప్పీల్‌పై నేడే తీర్పు.. రాత్రి 9.30 కోసం భారతావని ఎదురుచూపు**

"పాతబస్తీలో రోహింగ్యాలున్న మాట వాస్తవమే కదా... ఆనాడు డిప్యూటీ సీఎం మహమూద్ అలీయే రిబ్బన్ కటింగ్ చేశారు కదా? అసదుద్దీన్ ఒవైసీ.. ఎన్ని వక్ఫ్ బోర్డు భూములను కాపాడారో సమాధానం చెప్పాలి. ఒకచోట ఊరు ఊరంతా వక్ఫ్ బోర్డు భూములేనని చెప్పడం ఎంత వరకు న్యాయం? వక్ఫ్ బోర్డు భూములకు సంబంధించి ఎంత మంది పేద ముస్లింలకు ఇచ్చారో చెప్పగలరా? ప్రైవేట్ భూములు కూడా చాలా చోట్ల వక్ఫ్ బోర్డులో ఉన్నాయి... పూర్తి విచారణ చేస్తే వివరాలు బయటకొస్తాయి. గతంలో వక్ఫ్ బోర్డు భూములను కాంగ్రెస్, ఎంఐఎం నేతలు చాలా చోట్ల కబ్జా చేశారు. వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు ఆమోదం పొందితే... వాస్తవాలన్నీ బయటకు వస్తాయి. నేను అందరి మనిషిని... కొందరు కాదనుకుంటే నేనేం చేయగలను. పార్టీకి, శాసనసభ్యులకు మధ్య గ్యాప్ ఉందనేది సరికాదు. నా పార్లమెంట్ పరిధిలో 80 శాతానికిపైగా ఓట్లు నమోదు చేయించిన పోలింగ్ బూత్ కమిటీలను త్వరలోనే సన్మానిస్తా. రాష్ట్ర అధ్యక్ష మార్పు జాతీయ అధ్యక్షులు నడ్డా చూసుకుంటారు. హైకమాండ్ నిర్ణయమే మాకు శిరోధార్యం" అని బండి సంజయ్ స్పష్టం చేశారు.

# తెలంగాణ టీడీపీ పగ్గాలు.. నారా లోకేష్‌కా, బ్రాహ్మణికా?

మొదటి పేజి తరువాయి

ఏపీకి పరిమితం అయింది. 2014 ఎన్నికల్లో ఎన్డీఏ కూటమితో పోటీచేసి.. గ్రేటర్‌లో కీలక స్థానాలను కైవసం చేసుకున్న టీడీపీ, ఆ తర్వాత పక్కకు తప్పుకుంది. 2018 ఎన్నికల్లో కాంగ్రెస్‌తో జట్టుకట్టి మహాకూటమి పేరుతో ప్రజల్లోకి వెళ్లగా రెండుస్థానాలు గెలిచింది. ఆ ఎన్నికల్లో గెలిచిన ఇద్దరు ఎమ్మెల్యేలు అప్పట్లో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీలోకి వెళ్లిపోవడంతో క్యాడెర్ చెరో దారి చూసుకున్నారు. విభజనకు ముందు తెలంగాణ, రాయలసీమ, కోస్తాంధ్ర మూడు ప్రాంతాల్లో గట్టి పట్టున్న టీడీపీకి.. విభజన తర్వాత తెలంగాణకు ప్రత్యేక శాఖ ఏర్పాటు చేయాల్సిన పరిస్థితి వచ్చింది. అలా టీటీడీపీ అధ్యక్షుడిగా ఎల్ రమణను నియమించారు. 2014ఎన్నికల్లో ఏపీలో అధికారంలోకి వచ్చినా తెలంగాణలో మాత్రం అనుకున్న ఫలితాలు రాలేదు. 2018ఎన్నికల తర్వాత టీడీపీ పరిస్థితి మరీ దారుణంగా తయారైంది. ఎల్ రమణ బీఆర్ఎస్‌లో చేరడంతో పార్టీ సీనియర్ నేత బక్కని నర్సింలుకు తెలుగు దేశం బాధ్యతలు అప్పగించారు. ఆయన సారథ్యంలోనూ టీటీడీపీకి పెద్దగా ప్రయోజనం చేకూరిందేమీ లేదు. టీడీపీ మరింతగా ప్రాభవం కోల్పోయింది.

**కాసానికి అప్పగించినా ఫలితం శూన్యం..**

2019లో ఏపీలోనూ తెలుగు దేశం పార్టీ ఓడిపోవడంతో తెలంగాణలోనూ ఆ పార్టీ గడ్డుపరిస్థితులు ఎదుర్కొంది. నేతలు పార్టీ మారినా... ఏళ్ల తరబడి టీడీపీ సిద్ధాంతాన్ని నమ్ముకుని వెన్నంటే ఉండే కార్యకర్తలు తెలుగు దేశానికి వెన్నెముకగా నిలిచారు. అదే.. ఇప్పటికీ తెలంగాణలో టీడీపీకి బలమైన క్యాడర్ ఉండేలా చేసింది. ఏపీలో కూడా ఓడిపోవడంతో పార్టీ అధ్యక్ష బాధ్యతలను బీసీ నేత కాసాని జ్ఞానేశ్వర్‌కు అప్పగించారు. అయితే 2024 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేయొద్దని టీడీపీ అధిష్టానం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఆయన తన పదవికి రాజీనామా చేశారు. అనంతరం మాజీ సీఎం కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లోకి చేరారు. అలా వరుసగా పార్టీ అధ్యక్షులే ఇతర పార్టీల్లోకి జంప్ కావడంతో క్యాడర్ మరింత డీలా పడింది.

**ఏపీ గెలుపుతో జోష్..**

ఏపీలో అయిదేళ్ల అరాచకపాలనను అంతమొందిస్తూ.. టీడీపీ సారథ్యంలోని ఎన్డీయే కూటమి 2024 అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం చేపట్టింది. ఇక తెలంగాణపైనా ఫోకస్ పెడతామన్న చంద్రబాబు.. అందుకు తగినట్లే అడుగులు వేస్తున్నారు. శనివారం ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌కి వచ్చిన ఆయన కీలక నిర్ణయం తీసుకున్నారు. టీటీడీపీలో పాత కమిటీలను రద్దు చేస్తూ నిర్ణయించారు. పార్లమెంట్, అసెంబ్లీ సెగ్మెంట్‌ల వారిగా ఉన్న కమిటీలను రద్దు చేశారు. ఏపీ, తెలంగాణలలో ఒకేసారి కొత్త కమిటీలు ఏర్పాటు చేయాలని నేతలకు దిశానిర్దేశం చేశారు. కమిటీల ఏర్పాటు అనంతరం టీటీడీపీ అధ్యక్షుడిని ప్రకటిస్తారని సమాచారం. అయితే తెలంగాణలోనూ పునర్వైభవం సాధించాలని చూస్తున్న టీడీపీ ఈసారి పెద్ద నేతలనే రంగంలోకి దింపాలని చూస్తోంది. టీటీడీపీ అధ్యక్ష బాధ్యతలను నారా బ్రాహ్మణి లేదంటే నారా లోకేష్‌కి ఇస్తారనే వార్తలు వినిపిస్తున్నాయి. ఇదే విషయాన్ని రిపోర్టర్లు ప్రశ్నించగా.. బాబు కూడా నవ్వుతూ సమాధానమిచ్చారు. చంద్రబాబే రంగంలోకి దిగడంతో తెలంగాణలో టీడీపీకి పునర్వైభవం రావడం పక్కా అని ధీమా వ్యక్తం చేస్తున్నారు తెలంగాణ తెలుగు తమ్ముళ్లు.

# బ్లూ ఎకానమీ ప్రాజెక్ట్ తో సముద్రాన్ని లంఘించనున్న పవన్ కళ్యాణ్

మొదటి పేజి తరువాయి

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఏపీలో అడవులు, పర్యావరణ శాఖల మంత్రిగా అడవులను పరిరక్షించడానికి పర్యావరణ పరిరక్షణ కోసం తనవంతుగా కృషి చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించి ఎటువంటి పర్యావరణ హాని లేకుండా ఆదాయ వనరులను సమకూర్చే ఆలోచనలు చేస్తున్నారు. ఇదే క్రమంలో తాజాగా పవన్ కళ్యాణ్ సముద్ర వనరుల సమర్థ వినియోగం, బ్లూ ఎకానమీ ప్రాజెక్టు అమలు అంశంపైన ప్రపంచబ్యాంకు ప్రతినిధులతోనూ, సీనియర్ పర్యావరణ శాస్త్రవేత్తలతో చర్చించారు. సముద్ర వనరుల సమర్థ వినియోగం ద్వారా ఆర్థిక ప్రగతి సాధన కోసం ఆయన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న వనరులను పర్యావరణానికి హానికలగకుండా అందుకోగలిగిన బ్లూ ఎకానమీ గురించి చర్చించారు. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వెలగపూడిలోని సచివాలయంలో ప్రపంచ బ్యాంకు ప్రతినిధులు, సీనియర్ పర్యావరణ శాస్త్ర వేత్తలు అవనీష్ కాంత్, పి.సిద్ధార్ద లతో సమావేశమై రాష్ట్రంలో సముద్రవనరుల సమర్థ వినియోగం, బ్లూ ఎకానమీ ప్రాజెక్ట్ అమలు అంశంపై చర్చించారు. ఇప్పటికే కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలలో ఈ ప్రాజెక్ట్ అమలుకు వరల్డ్ బ్యాంక్ అందిస్తున్న ఆర్థిక, సాంకేతిక సహాయాలను బ్యాంకు ప్రతినిధులు ఉపముఖ్యమంత్రికి వివరించారు. అదే తరహాలో ఈ ప్రాజెక్ట్ ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా అమలు చేసేందుకు అనుకూలతలను ఆయన వారికి వివరించి వరల్డ్ బ్యాంకు ఆర్థిక సహాయం అందించాలని కోరారు. ఇందుకు వరల్డ్ బ్యాంకు ప్రతినిధులు సానుకూలంగా స్పందించారు. ఈ సమాలోచన కార్యక్రమంలో నేషనల్ సెంటర్ ఫర్ కోస్టల్ రిసెర్చ్ సంస్థ డైరక్టర్ డా.ఎం.వి.రమణమూర్తి, శాస్త్రవేత్త అల్లూరి సత్యకిరణ్ రాజు, కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి పాల్గొన్నారు. బ్లూ ఎకానమీ అనేది సముద్ర మరియు సముద్ర తీర పర్యావరణ వ్యవస్థల ఆరోగ్యాన్ని కాపాడుతూ సముద్ర సంపదల అన్వేషణ, ఆర్థిక అభివృద్ధి మరియు రవాణా కోసం సముద్ర వనరుల స్థిరమైన వినియోగాన్ని సూచిస్తుంది. భారతదేశంలో బ్లూ ఎకానమీ వ్యవస్థ షిప్పింగ్ టూరిజం ఫిషరీస్ మరియు ఆఫ్ షోర్ ఆయిల్ మరియు గ్యాస్ అన్వేషణతో సహా అనేక రంగాలను కలిగి ఉంది. ఇక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న సముద్ర వనరుల సమర్థ వినియోగం కోసం దృష్టి సారించిన పవన్ కళ్యాణ్ ఈ క్రమంలోనే ప్రపంచ బ్యాంకు అధికారులతో చర్చలు జరిపారు. ప్రపంచ బ్యాంకు ఏపీలో బ్లూ ఎకానమీకి ప్రాజెక్టుకు పవన్ కళ్యాణ్ విజ్ఞప్తి మేరకు సానుకూలంగా స్పందించింది.



## దేశంలోనే నెంబర్ వన్ మినిస్టర్ గా పని చేస్తాను... కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు



హైదరాబాద్ : తెలుగు రాష్ట్రాల్లో కొత్త ఎయిర్ పోర్టుల నిర్మాణాలకు చర్యలు తీసుకుంటున్నామని కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు వెల్లడించారు. శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఏవియేషన్ సెక్యూరిటీ కల్చర్ వీక్ నిర్వహించారు. ఈ సందర్భంగా 10కే రన్ ప్రారంభించి ప్రధాని మోదీ పిలుపు మేరకు ఏక్ పేడ్ మా కే నామ్ కార్యక్రమంలో భాగంగా ఒక మొక్క నాటారు. అనంతరం రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ తెలంగాణాలో కొత్త విమానాశ్రయాల ఏర్పాటుకు సిద్ధంగా ఉన్నామన్నారు. అనేక సందర్భాల్లో తెలంగాణలోని ఇతర ప్రాంతాల్లో ఎయిర్ పోర్టులను నిర్మించాలనే అంశం వచ్చిందన్నారు. తెలంగాణ ఇతర ఎయిర్ పోర్టుల నిర్మాణానికి మేము ప్రణాళికలు రెడీ చేస్తున్నాం.. త్వరలోనే వివరాలు వెల్లడిస్తానని తెలిపారు. అలాగే విమానాశ్రయాల భద్రతలో అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ప్రయాణికులు సైతం విమానాశ్రయాల్లో తనిఖీలు, భద్రత పట్ల అవగాహన కలిగి ఉండి.. భద్రతా సిబ్బందికి సహకరించాలని కోరారు. చంద్రబాబు హయాంలోనే శంషాబాద్ ఎయిర్ పోర్టుకు బీజం పడిందని తెలిపారు. అప్పుడు ఇంత భూమి ఎందుకు కేటాయించారని పలువురు విమర్శలు చేశారన్నారు. చంద్రబాబు దూరదృష్టితోనే శంషాబాద్ విమానాశ్రయానికి అంతర్జాతీయ స్థాయిలో టాప్ 10లో ఒకటిగా, దేశంలో నాల్గవ అతిపెద్ద ఎయిర్ పోర్టుగా పేరు వచ్చిందని చెప్పారు. దేశంలో 2014కు ముందు 60మిలియన్ల మంది విమానాల్లో ప్రయాణించారని, గత పదేళ్ల నుంచి 160 మిలియన్ల ప్రయాణికులకు చేరారన్నారు. సివిల్ ఏవియేషన్ లో సెక్యూరిటీ అనేది కీలకమైందని, దాన్ని మరింతగా మెరుగుపరుస్తామన్నారు. రాష్ట్రాలు కూడా సివిల్ ఎయిర్ పోర్ట్ కు సపోర్ట్ చేస్తున్నాయన్నారు. సివిల్ ఏవియేషన్ మంత్రిగా నిన్న పార్లమెంట్ లో ఏవియేషన్ కు సంబంధించిన బిల్ పాస్ చేసుకున్నామన్నారు. శక్తివంతమైన ఇండస్ట్రీగా ఏవియోషన్‌ను తీర్చి దిద్దుతానని దేశంలోనే నంబర్ వన్ మినిస్టర్ గా పని చేస్తాననన్నారు. ఆగస్టు 5నుంచి 11వరకు నిర్వహించే ఏవియేషన్ సెక్యూరిటీ కల్చర్ వీక్‌ను అంతా విజయవంతం చేయాలని కోరారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని కేంద్రమంత్రి సూచించారు.

## కుప్పకూలిన విమానం.. 62 మంది దుర్మరణం

మొదటి పేజి తరువాయి

బ్రెజిల్‌లో ఘోర విమాన ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో 62 మంది దుర్మరణం చెందారు. విమానంలో 58 మంది ప్రయాణికులతోపాటు నలుగురు సిబ్బంది ఉన్నారని.. అంతా మరణించారని అధికారులు వెల్లడించారు. సావో పువాలో లోని విన్ హెడోలో ఈ ఘటన చోటు చేసుకుంది. ప్రమాదానికి గల కారణాలు మాత్రం తెలియరాలేదు. విమానంలో సాంకేతిక లోపం తలెత్తి ఉండవచ్చని భావిస్తున్నారు. పరానాలోని కాస్కావెల్ నుంచి సావో పాలో గౌరుల్హోస్ అంతర్జాతీయ విమానాశ్రయానికి వెళుతుండగా ఈ ఘటన చోటుకుంది.నివాస ప్రాంతంలో విమానం నివాస ప్రాంతంలో కుప్పకూలిపోయింది. అయితే విమానం నివాసిత ప్రాంతంలో పడిన స్థానికులు ఎవరికీ గాయాలు కాలేదని అధికారులు తెలిపారు. అక్కడ ఒక నివాస ప్రాంతం మాత్రం దెబ్బతినిందని చెప్పారు. సమాచారం అందుకున్న వెంటనే సహాయక సిబ్బంది, అధికారులు ఘటన స్థలికి చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించారు. మంటలను ఆర్పేందుకు రెస్క్యూ ఆపరేషన్ చేపట్టారు ప్రమాద ఘటనపై



అధ్యక్షుడు లుయాజ్ లులా డిసిల్వా విచారం వ్యక్తం చేశారు

# అవగాహనతోటే సికెల్ సెల్ ఎనేమియా నివారణ సాధ్యమవుతుంది



వి.ఆర్.పురం, **ఆగస్టు 10 జనం రిపోర్టర్ :** అవగాహనతోటే సికిల్ సెల్ అనీమియా నివారణ సాధ్యమవుతుందని రేఖపల్లి ప్రాథమిక వైద్య అధికారి అనిల్ అన్నారు. శనివారం రేఖపల్లి ప్రధాన కూడలిలో నిర్వహించిన కళా జాతర లో సికిల్ సెల్ ఎనీమియా గురించి గ్రామస్తులకు గిరిజన విద్యార్థినిలకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ వ్యాధి అంటువ్యాధి కాదని, ఒక వ్యక్తి నుండి ఒక వ్యక్తికి గాలి, నీరు, చర్మములైన వాటి ద్వారా రాదని ఆహార అలవాట్లు వల్ల సంభవించదని జన్యుపరంగా తల్లిదండ్రుల నుండి మాత్రమే సంక్రమిస్తుందని అన్నారు. చికెన్ సెల్ వ్యాధి రక్తహీనతను 2023 బడ్జెట్ వద్ద ఏర్పాటుచేసి 2047 నాటికి నిర్మూలించే మిషన్‌ను ప్రకటించడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రభావిత గిరిజన ప్రాంతాల్లో జీరో నుండి 45 ఏళ్ల మధ్య వయస్సున్న జనాభాకు అవగాహన కల్పించడం సార్వత్రిక నిర్ధారణ పరీక్షలు కౌన్సిలింగ్ ద్వారా ఈ వ్యాధిని అరికట్టడానికి ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని అన్నారు. సికిల్ సెల్ ఎనీమియా అనే వ్యాధి వారసత్వంగా వచ్చిన ఎర్ర రక్త కణాల రుగ్మతల సమూహం అని రక్తములో హిమోగ్లోబిన్ ఉత్పత్తికి కారణమయ్యే జన్యువులు లోపబూయిష్టంగా మారతాయని. ఆక్సిజన్ శాతం తక్కువగా ఉన్న ప్రాంతాలలో హిమోగ్లోవిన్ కొడవలి కణాలుగా మారి తద్వారా ఏ భాగంలోనైనా కణజాలం, అవయవ వైకల్యానికి దారితీస్తుందని తెలియజేశారు. కొడవలి ఆకారంలో కణాలు మారడం వలన రక్తహీనత పరిస్థితులకు దారితీస్తుందని జన్యుల లోపం వలన దీనిని సికిల్ సెల్ ఎనిమియా అనే పిలవబడే తీవ్రమైన వ్యాధికి దారితీస్తుంది అని వివరించారు. ఈ వ్యాధి వచ్చిన వారిలో రక్తహీనత కళ్ళు పసుపు రంగులోకి మారడం తీవ్రమైన ఒళ్ళు నొప్పులు కలిగి ఉండడం శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది అలసట తరచుగా వచ్చే అంటూ వ్యాధులు, గర్భధారణ సమయంలో సమస్యలు అవయవ నష్టం అనగా వైకల్యం కలగవచ్చని తెలియజేశారు. ఈ వ్యాధి లక్షణాలు వచ్చినప్పుడు క్రమం తప్పకుండా వైద్యుల సలహా మేరకు మందులు వాడాలని తరచూ నీళ్లు తాగుతూ ఉండాలని, సమతుల ఆహారం, పౌష్టికాహారం తీసుకోవాలని విపరీతమైన వాతావరణ పరిస్థితిలకు ఎదురు కాకుండా జాగ్రత్త తీసుకోవాలని, ఆరోగ్యకరమైన జీవనశైలి ఏర్పాటు చేసుకోవాలని ఎత్తైన ప్రదేశాలకు వెళ్లకూడదని తెలియజేశారు. ఈ వ్యాధిని నిర్ధారించడానికి ఎలక్ట్రోఫోరోసిస్ అనే రక్తపరీక్ష ద్వారా మాత్రమే నిర్ధారించవచ్చని ఎవరైనా అనుమానితులు ఉన్నట్లయితే ఈ పరీక్ష చేయించుకుని చికిత్స పొందినట్లయితే ఈ వ్యాధిని నివారించడం ద్వారా వారి జీవనశైలి మెరుగుపడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు,వైద్య సిబ్బంది , కళాజాతర కళాకారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు.



వికారాబాద్ జిల్లా **ఆగస్టు 10 జనం రిపోర్టర్ :** వికారాబాద్ జిల్లా మున్సిపల్ పట్టణంలోశనివారం వన మహోత్సవం కార్యక్రమం లో భాగంగా మున్సిపల్ పరిధిలోని 14వ వార్డు, 23 వ వార్డు లలో గల పార్కులలో మున్సిపల్ చైర్మన్ మంజుల రమేష్ లతో కలిసి మొక్కలు నాటి నీళ్లు పోశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మానవ మనుగడ కు మొక్కలే ఆధారమని, సకాలంలో వర్షాలు కురిసేందుకు చెట్లు దోహద పడతాయని, పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని అన్నారు. పార్కుల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మున్సిపల్ పార్కుల అభివృద్ధి తోపాటు ప్రజలకు ఉపయోగ పడే వాకింగ్ ట్రాక్ లను ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా కమిషనర్ ను కలెక్టర్ ఆదేశించారు. పార్కుల్లో యోగ బెడ్స్ ను, పిల్లలు ఆడుకునేందుకు వీలుగా వివిధ పరికరాలను ఏర్పాటు చేయాలనీ కలెక్టర్ తెలిపారు. వార్డులవారీగా పారిశుద్ధ కార్య క్రమాలను చేపట్టి పరిసరాలు పరిశుభ్రంగా



ఉండేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. 23 వ వార్డు చిన్నారుల తో పార్క్ లో మీకు ఎలాంటి ఆట వస్తువులు కావాలని పిల్లలతో ముచ్చటించారు. మున్సిపల్ సిబ్బంది మరియు డి ఆర్ డి ఎ, ఆర్ పి లతో మాట్లాడి వారికి ఉన్న సమస్య లను వివరాలు అడిగి తెలుసు కున్నారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రమేష్, కమిషనర్ జాకీర్ అహ్మద్, మున్సిపల్ మెప్మా అధికారి.రవి కుమార్, కౌన్సిలర్లు , రామస్వామి, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు పదిహేను నిర్వహణకు నిధులు పెంపు పై హర్షం వ్యక్తం



వి ఆర్ పురం,**ఆగస్టు 10 జనం రిపోర్టర్ :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అతి తక్కువ కాలంలోనే అనేక సంక్షేమ పథకాలు చేపడుతూ ఉందని దీనిలో భాగంగానే పంద్రాగస్టు వేడుకలు నిర్వహణకు పంచాయతీలకు పెద్దమొత్తంలో నిధులు కేటాయించడంపై మండల జనసేన పార్టీ అధ్యక్షులు మొలకాల సాయికృష్ణ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన పత్రిక విలేకరులతో మాట్లాడుతూ అభివృద్ధి పథంలో రాష్ట్రాన్ని నడిపించడానికి డిప్యూటీ సీఎం కవన్ కళ్యాణ్ కృషి వెలకట్టలేమని అన్నారు. రాష్ట్రానికి పట్టుకొమ్మలైన పంచాయతీల అభివృద్ధి కొరకు తనదైన మార్క్ తో నూతన విధివిధానాలతో రాష్ట్ర ప్రజల సుభిక్షం కొరకు అనుక్షణం ఆలోచిస్తూ ఉంటారని అన్నారు. మునుముందు రాష్ట్ర ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అభివృద్ధి జరిగేలా మరిన్ని చర్యలు చేపట్టాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# రాజ్యాంగ బద్దంగా సంక్రమించిన హక్కులతో గిరిజనులు అభివృద్ధి చెందాలి

### -ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని గిరిజనులకు దుప్పట్లు ఫ్రూట్స్ బ్రెడ్ పిల్లలకు చాక్లెట్స్ బిస్కెట్లు పంపిణీ

### -ఎస్పీ జగదీష్ హడహళ్లి



రాజవొమ్మంగి, **ఆగస్టు 10 జనం రిపోర్టర్ :** అల్లూరి జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అమిత్ బర్ధర్ ఆదేశాలు మేరకు రంపచోడవరం అడిషనల్ ఎస్పీ జగదీష్ హడహల్లి ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకొని రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం దాకరాయి గ్రామాన్ని సందర్శించి ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని దాకరాయి గిరిజన ప్రజలతో జరుపుకోవడం జరిగింది,ఈ కార్యక్రమంలో భాగంగా గిరిజనులతో ఎస్పీ మాట్లాడుతూ రాజ్యాంగ బద్దంగా సంక్రమించే హక్కులను గిరిజనులు వినియోగించుకొని అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు కేంద్రరాష్ట్ర ప్రభుత్వ పథకాలను యువత వినియోగించుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని తెలియజేశారు ప్రతిఒక్కరూ తమ పిల్లలను చదివించి విద్యావంతులను చేయాలని పేర్కొన్నారు యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని తెలుపుతూ గంజాయి వంటి మత్తు పదార్దాలు జోలికి వెళ్ళవద్దని, గంజాయి రవాణ ,వాడకాన్ని నిర్మూలించాలన్నారు అలాగే చెడు వ్యసనాలు వలన



కలిగే అనార్దలను ఆన్లైన్ గేమ్స్, ఆన్లైన్ లోన్లు వల్ల కలిగే నష్టాలను వారికి వివరించారు అనంతరం గ్రామస్తులకు దుప్పట్లు,బోజనప్యాకేట్లు,ఫ్రూట్స్ తోపాటు విద్యార్థులకు బిస్కెట్స్,చాక్లెట్స్,బ్రెడ్,పుస్తకాలు,పెన్నులు అందజేశారు ఈ కార్యక్రమంలో ఆయన వెంట సిఐ ఎన్ సన్యాసినాయుడు,రాజవొమ్మంగి ఎస్ఐ వెంకయ్య జడ్డంగి ఎస్ఐ రఘునాథరావు,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## రైతాంగం ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తోన్న మూడో విడత రుణమాఫీపై తెలంగాణ ప్రభుత్వం తీపి కబురు చెప్పింది..!!




వికారాబాద్ జిల్లా **ఆగస్టు 10 జనం రిపోర్టర్ :** తెలంగాణ రాష్ట్రంలో రైతు రుణమాఫీ ఎప్పుడెప్పుడు అని ఎదురుచూస్తున్న రైతులకు ఆగస్టు 15 నాటికి రూ.2 లక్షల వరకు రైతుల రుణమాఫీ చేస్తామని ఉప-ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రకటించారు. ఆగస్టు 15లోగా రైతులకు రుణమాఫీ తీరుతామన్న ముఖ్యమంత్రి ఎనముల రేవంత్‌రెడ్డి చేసిన సవాల్‌ను నిరూపించుకోనున్నామని ఆయన అన్నారు. వైరా వేదికగానే రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేస్తామని ప్రకటించారు. శుక్రవారం తన సొంత జిల్లా ఖమ్మంలో పర్యటించిన డిప్యూటీ సీఎం.. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. వైరా మున్సిపాల్టీతో పాటు ఆయన స్వగ్రామం స్నానాల లక్ష్మీపురంలో సుమారు రూ. 100 కోట్ల విలువైన పనులు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ..స్వాతంత్ర్య దినోత్సవం రోజున సీతారామ పంప్‌హౌస్‌లను ప్రారంభిస్తామని తెలిపారు. అనంతరం వైరాలో పండుగలా బహిరంగ సభను నిర్వహించి ఆ వేదికపై నుంచే రూ.2 లక్షల వరకు రుణాలున్న రైతుల ఖాతాల్లోకి నిధులు జమచేయనున్నట్టు ఆర్థిక మంత్రి వెల్లడించారు. ఎన్నికల్లో హామీ మేరకు రైతు రుణమాఫీ పూర్తిచేస్తున్నామని పేర్కొన్నారు. రుణమాఫీపై జులై 15 న జీవో జారీచేసి .. తొలి విడతగా జులై 18న ఒక లక్ష రూపాయల రుణమాఫీ కోసం 6,983 కోట్లు విడుదల చేశామని తెలిపారు. రెండో విడతలో రూ.6190.02 కోట్లతో నెలాఖరున మళ్లీ విడుదల చేసి లక్షన్నర వరకు రుణాలను మాఫీ చేశామని చెప్పారు.

# యువతకు ఉద్యోగ ఉపాధి కల్పనలో పాలకులు విఫలం

### ఏ ఐ వై ఎఫ్ జిల్లా కార్యదర్శి కుతుబ్



అమరచింత (వనపర్తి జిల్లా) **ఆగస్టు 10 జనం రిపోర్టర్ :** యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడంలో పాలకులు విఫలమయ్యారని ఏ ఐ వై ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎండి కుతుబ్ విమర్శించారు. శనివారం వనపర్తి ఆఫీస్ లో జిల్లా కమిటీ సమావేశంలో మాట్లాడారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం రెండున్నర లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని, నిరుద్యోగులకు రూ. 3000 నిరుద్యోగ భృతి ఇస్తామని ఆశ చూపి మోసం చేసిందన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలో రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పిందని, 8 నెలలు కావస్తున్న లక్ష ఉద్యోగాలు కూడా భర్తీ చేయలేదన్నారు. ఉద్యోగాల భర్తీలో వేగం పెంచాలన్నారు. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో వేరుశనగ, పత్తి వివిధ రకాల పంటలు పండుతాయని వ్యవసాయ పంటల అనుబంధ పరిశ్రమలు ఏర్పాటు చేయాలన్నారు. పలుగురాయి, సున్నపురాయి, నాపరాయి, వెదురు పలు రకాల ఖనిజాలు దొరుకుతాయని అందుకు అనుగుణంగా పరిశ్రమలు పెట్టాలన్నారు. వనపర్తి లోని అనేక వనరులు ఉన్నాయని పరిశీలించాలన్నారు. స్వయం ఉపాధి కింద పరిశ్రమలు పెట్టుకుని నిరుద్యోగులకు ప్రభుత్వ గ్యారంటీతో రూ. 25 లక్షల వరకు బ్యాంకు లోన్లను ఇవ్వాలన్నారు. అంతవరకు రూ. 5000 నిరుద్యోగ భృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# హర్ ఘర్ తిరంగా-తిరంగ యాత్ర" కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



అమరచింత (వనపర్తి జిల్లా) **ఆగస్టు 10 జనం రిపోర్టర్ :** బిజెపి భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా ఆదేశాల మేరకు హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా మక్తల్ పట్టణంలో కార్యక్రమ ఉద్దేశాన్ని మండల అధ్యక్షులకు ముఖ్య నాయకులకు తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా స్వాతంత్ర సమరయోధుల విగ్రహాల పరిశుభ్రత లో భాగంగా మక్తల్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహాన్ని శుభ్రపరచి పూలమాలతో ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండయ్య, లక్ష్మీకాంత్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి భాస్కర్ గారు, జిల్లా ఉపాధ్యక్షులు సోమశేఖర్ గౌడ్ జిల్లా కార్యదర్శి నాగప్ప బిజెపి పట్టణ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి గారు, మాగనూరు మండల అధ్యక్షులు నారాయణ జయానంద్ రెడ్డి, నర్సప్ప లింగం , నాగరాజు గౌడ్ అజిత్ ,మల్లేష్ రవి కుమార్ రెడ్డి వెంకటేష్ గా నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# అన్ని రంగాలలో మహిళాల సమానత్వం కోసం బలమైన పోరాటాలు నిర్మించాలి

### ప్రగతి శీల మహిళా సంఘం ( పి ఓ డబ్ల్యూ) రాష్ట్ర అధ్యక్షురాలు జి.ఝాన్సీ






నిజామాబాద్ **ఆగస్టు 10 జనం రిపోర్టర్ :** అన్నీ రంగాలలో మహిళల సమానత్వం కోసం బలమైన పోరాటాలు నిర్మించాలని పి వో డబ్ల్యూ ( పి ఒ డబ్ల్యూ)రాష్ట్ర అధ్యక్షురాలు జి.ఝాన్సీ మహిళలకు పిలుపునిచ్చారు. నిజామాబాద్ నగరంలో ద్వారకానగర్ ఐ ఎఫ్ టి యు కార్యాలయంలో పి ఒ డబ్ల్యూ నిజామాబాద్ జిల్లా 7వ మహాసభ నిర్వహించటం జరిగింది. ముందుగా పి ఒ డబ్ల్యూ జెండాను జిల్లా అధ్యక్షురాలు ఆకుల అరుణ ఎగురవేశారు. అనంతరం ఏర్పాటు చేసిన జిల్లా మహాసభలో పి ఒ డబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షురాలు జి.ఝాన్సీ మాట్లాడుతూ సమాజంలో మహిళల పోరాటాల ఫలితంగా ప్రభుత్వాలు అనేక చట్టాలు తీసుకువచ్చాయని, కానీ నేడు ప్రభుత్వాలు మహిళా చట్టాలను అమలు చేయటం లేదని అన్నారు. కోట్లాడి సాధించుకున్న హక్కులను ప్రభుత్వాలు వెనక్కి తీసుకోపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళా హక్కుల కోసం నిరంతరం పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. దేశ వ్యాప్తంగా వయస్సుతో సంబంధం లేకుండా మహిళలపై అత్యాచారాలు, హత్యలు, దాడులు చేస్తున్నారని వాటిని అరికట్టాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. మనువాద భావజాలం, సామ్రాజ్యవాద విషసంస్కృతిలో బాగంగానే ఇలాంటివి జరుగుతున్నాయి అని అన్నారు. స్థిరమైన ఉపాధి అవకాశాల కోసం పోరాడాలని, 33 శాతం మహిళా రిజర్వేషన్స్ అమలు చేయాలని, మత్తు పదార్థాలు, మద్యానికి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. నిజామాబాద్ జిల్లాలో విప్లవాత్మక మార్పు కోసం మహిళలు చైతన్యవంతమై, బలమైన పోరాటాలు నిర్మించాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభలో వక్తలుగా వచ్చిన సీపీఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య, పి ఒ డబ్ల్యూ,రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పిట్ల సరిత లు ప్రసంగిస్తూ.. ఆటవిక యుగం నుండి సమాజ పరిణామ క్రమంలో అభివృద్ధిలో మహిళా పాత్రే కీలకం అన్నారు. నేటికీ మహిళలు ప్రాధాన్యత ఉంటే మహిళ పథకాలు, మహిళల చుట్టూ రాజకీయాలు, దేశ రాజకీయాలను ప్రభావితం చేస్తున్నారో అర్థం అవుతుంది అన్నారు. స్త్రీ , పురుష సమానత్వాని కై ఈ ప్రభుత్వాల మీద పోరాడాలని అన్నారు. ఈ సభకు అధ్యక్షత పి ఒ డబ్ల్యూ, జిల్లా అధ్యక్షురాలు ఆకుల అరుణ వహించారు. ఈ సభలో పి ఒ డబ్ల్యూ నగర అధ్యక్ష, కార్యదర్శులు నీలం లక్ష్మి, జి.సంజన, పద్మ, చిట్టెక్క, వెల్పూర్ లక్ష్మి, అనంతక్కా, భారతి, డిశెట్టి రాధ, పుష్పలత, అనురాధ శైలజ మరియు 100 మంది మహాసభ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం



నిజామాబాద్ **ఆగస్టు 10 జనం రిపోర్టర్ :** నిజామాబాద్ నగరంలో టీఎన్జీవోఎస్ లో ఏర్పాటుచేసిన ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం నిజామాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఇటీవల తెలంగాణ ప్రభుత్వం విద్యాశాఖలో పదోన్నతి కల్పించినటువంటి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు నిజాంబాద్ జిల్లా శాఖ పక్షాన సన్మానం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ యానం విజయకుమార్ గారు ముఖ్య అతిథిగా పాల్గొని ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయులు అందరూ వృత్తినిబద్ధతతో పాఠశాలలో పనిచేసే విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి తోడ్పడాలని, రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయులకు వెంటనే ఆరు డీఏలను ప్రకటించాలని, అర్హులైన ఎస్జీటి ఉపాధ్యాయులకు ఎల్లపల్లి హెచ్ఎం ప్రమోషన్ కల్పించాలని, జీవో నంబర్ 342ను పూర్తిస్థాయిలో అవకాశం కల్పించాలని కోరారు .ఈ కార్యక్రమంలో సుధాం గడపాలే సభాధ్యక్షులుగా వ్యవహరించారు.రాష్ట్ర ఉపాధ్యక్షులు గోలి లింగయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి బిభోజన్న కామారెడ్డి జిల్లా అధ్యక్షులు టి సుధాకర్ రాష్ట్ర బాధ్యులు తుకారాం, దేవ సాయం జిల్లా బాధ్యులు పోషన్న సురేష్ పెద్దన్న నాగ రావు గారు అన్ని మండలాల ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం అధ్యక్ష కార్యదర్శులు, సన్మాన గ్రహీతలు మరియు ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయులు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



హసన్ పర్తి మండలం **ఆగస్టు 10 జనం రిపోర్టర్ :** హసన్ పర్తి మండల పరిధిలోని నాగారం గ్రామానికి చెందిన రాగుల సదయ్య గారు అనారోగ్యంతో మరణించగా నేడు వారి భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తంగెళ్ళపల్లి తిరుపతి, మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, బిల్లా ఉదయ్ రెడ్డి,గ్రామ కాంగ్రెస్ నాయకులు సంతోష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు

# ఆగస్టు 13న విజయ దండోర యాత్ర ను విజయవంతం చేయండి



హసన్ పర్తి మండలం **ఆగస్టు 10 జనం రిపోర్టర్ :** ఎమ్మార్పీఎస్ హుస్నాబాద్ నియోజకవర్గం ఇన్చార్జి మాట్ల వెంకటస్వామి,మాదిగ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మహిళా ఎమ్మార్పీఎస్ అధ్యక్షురాలు జేపీ లత,మాదిగ ఎమ్మార్పీఎస్ ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జ్ మంద రాజు మాదిగ, హనుమకొండ జిల్లా ఎంఎస్ పి పార్టీ అధ్యక్షులు బండారు సురేందర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శాంతి కుమార్ మాదిగ,హాజరై మాట్లాడుతూ ఈనెల 13న ఢిల్లీ కోటపై విజయకేతనం ఎగరవేసిన ఎస్సీ వర్గీకరణ రథసారథి మందకృష్ణ మాదిగకి పెద్ద ఎత్తున స్వాగతం పలకాలని మాదిగలకు మాదిగ ఉపకులాలకు పిలుపునిచ్చారు ఎస్సీ వర్గీకరణ సాధించి రాజ్యాంగఫలాలను మోసుకొస్తు శంషాబాద్ ఎయిర్పోర్ట్ నుండి హైదరాబాదులో డిగిడుతున్న మహనీయునికి ఘనంగా మాదిగలు మాదిగ ఉపకులాలు స్వాగతించాలని అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు భీమదేవరపల్లి నక్క సునీల్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు రేణు కుంట్లబిక్షపతి మాదిగ, మాడుగుల ప్రభుదాస్ మాదిగ, హుస్నాబాద్ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొలుగూరి అశోక్ మాదిగ తదితరులు పాల్గొన్నారు

# గురుకుల పాఠశాల విద్యార్థుల మరణం ప్రభుత్వ నిర్లక్ష్యం....



రామగుండం **ఆగస్టు 10 జనం రిపోర్టర్ :** జగిత్యాల జిల్లా మెట్పల్లి మండలం పెద్దాపూర్ గురుకుల పాఠశాలలో విద్యార్థి పాము కాటుతో మృతి పట్ల నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ జస్టిస్ మూమెంట్ పెద్దపల్లి జిల్లా కమిటి ఆధ్వర్యంలో గోదావరిఖని మహాత్మ జ్యోతిబాపూలే బాయ్స్ హాస్టల్ కు వెళ్లి ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల పది రోజుల వ్యవధిలో ఇద్దరు విద్యార్థులు మరణించడం, మరో నలుగురు ఆస్పత్రి పాలుకావడం చాలా బాధాకరం.ఇలాంటి సంఘటనలు గోదావరిఖని ప్రాంతంలో జరగకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని ప్రిన్సిపాల్ ని కోరుతూ, హాస్టల్ పరిసరా ప్రాంతంలో అశుభ్రత గా ఉందని శుభ్రత గా పాటిస్తూ, పాములు విష కీటకాల కాటుకు గురికాకుండా చూసుకోవాలని, అలాగే హాస్టల్ లో మరుగుదొడ్లు, నీటి, డార్మెంటరీలు చాలా అధ్వానంగా ఉన్నాయని ఈ సమస్యల పైన ప్రభుత్వ పెద్దలకు తెలియజేస్తామని , నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ జస్టిస్ మూమెంట్, రాష్ట్ర జాయింట్ సెక్రెటరీజిల్లా అధ్యక్షులు, వడ్లకొండ మహేందర్ గౌడ్,జిల్లా లీగల్ అధ్యక్షులు నాముతాబాద్ కిరణ్ జి, జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగుల కనకరాజు,జిల్లా కన్వీనర్ కడమండ శ్రీహరి,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వేయగండ్ల శీను,జిల్లా వైస్ ప్రెసిడెంట్ కర్రావుల రామరాజు ,రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# మనస్థాపంతో మృతి చెందిన లారీ డ్రైవర్ రమేష్



చొప్పదండి,**ఆగస్టు 10 జనం రిపోర్టర్ :** కిస్తీలు కట్టలేక,ఫైనాన్సియర్ ల ఒత్తిడి భరించలేక చొప్పదండి కి చెందిన మురుకుట్ల రమేష్ గడ్డి మందు తాగి చనిపోయాడని ఎస్ ఐ జి.అనూష తెలిపారు.ఎస్ ఐ తెలిపిన వివరాల ప్రకారం చొప్పదండి లోని బాలాజీ నగర్ కు చెందిన మురుకుట్ల రమేష్ సన్నాఫ్ భీమరాజు వయసు 49 సం"రాలు అను వ్యక్తి లారీ డ్రైవర్ గా పనిచేస్తున్నాడు.ఇతను ఒక ఫైనాన్స్ కంపెనీలో లోన్ ద్వారా 5 లక్షలకు ఒక లారీ తీసుకున్నాడు,మరొక సంవత్సరం తర్వాత 12 లక్షల తో మరొక లారీ తీసుకున్నాడు.ఈ రెండు లారీలకు సంబంధిన లోన్ డబ్బులను కిస్తీలలో కడుతూ వచ్చాడు.గత రెండు నెలలుగా వర్షాల కారణంగా లారీలు నడవనందున డబ్బులు లేక కిస్తీలు కట్టలేకపోయాడు.సదరు ఫైనాన్స్ కంపెనీ వ్యక్తులు రమేష్ ఇంటికి వచ్చి కిస్తీలు ఎందుకు కట్టడం లేదని గొడవ చేసి అవమానకరంగా మాట్లాడి కట్టకపోతే లారీలు తీసుకెళ్తాం అని చెప్పగా అదే విషయం మనసులో పెట్టుకొని జీవితంపై విరక్తి చెంది పురుగుల మందు తాగి కరీంనగర్ లోని హాస్పిటల్ నందు చికిత్స పొందుతూ చనిపోయాడు.మృతుడి భార్య మురుకుట్ల రాజేశ్వరి ఫిర్యాదు మేరకు చొప్పదండి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ తెలిపారు.

## గోలివాడ ప్రసన్న కుమార్ గంగపుత్ర ఆధ్వర్యంలో రామగుండం పట్టణ క్రికెట్ క్రీడాకారుడికి ఆర్థిక సహాయం.....




రామగుండం **ఆగస్టు 10 జనం రిపోర్టర్ :** స్థానిక గోదావరిఖని పట్టణంలోని ఎన్సీపీ పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షులు గోలివాడ ప్రసన్న కుమార్ గంగపుత్ర ఆధ్వర్యంలో రామగుండం పట్టణానికి చెందిన నిరుపేద క్రీడాకారుడు షానవాజ్ హుస్సేన్ కు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఎన్సీపీ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల శ్రీధర్ యాదవ్ క్రికెట్ క్రీడలో ఉత్తమ ప్రతిభ కనబరుస్తున్న షానవాజ్ హుస్సేన్ కు మొదటగా శాలువాతో సత్కరించి, అనంతరం క్రికెట్ క్రీడా సామాగ్రి కొనుగోలు చేయడానికి ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడని తెలుసుకొని ,పదివేల రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మేకల శ్రీధర్ యాదవ్ మాట్లాడుతూ, రామగుండం పారిశ్రామిక ప్రాంతం నుండి క్రీడలలో ప్రాతినిధ్యం వహిస్తున్న వారు అతి కొద్ది మంది ఉన్నారని, షానవాజ్ హుస్సేన్ కు క్రికెట్ క్రీడలో మంచి నైపుణ్యం ఉన్నదని, కానీ ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయని తన దృష్టికి రావడం జరిగిందని, అందుకు షానవాజ్ హుస్సేన్ ఉత్తమ క్రికెట్ ఆడటానికి అవసరమైన క్రికెట్ క్రీడా సామాగ్రి కొనుగోలు చేయడానికి ఆర్థిక సహాయం చేయడం జరిగిందని, భవిష్యత్తులో క్రికెట్ క్రీడలో ఉన్నత శిఖరాలకు అధిరోహించి, రామగుండం పారిశ్రామిక ప్రాంతానికి పేరు ప్రఖ్యాతులు తీసుకరావాలని" అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్సీపీ పార్టీ నాయకులు సంకె రాజు నేత, డాక్టర్ గూడ సాయి చందర్, చెన్నూరి నాగరాజు, మక్బూల్ భాయ్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన ఎమ్మెల్యే సత్యం



చొప్పదండి, **ఆగస్టు 10 జనం రిపోర్టర్ :** మండల కేంద్రంలోని లారీ డ్రైవర్ మురికుంట్ల రమేష్ ఆత్మహత్య చేసుకోగా తక్షణ సహాయం కింద వారి కుటుంబ సభ్యులకు చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని మండల కాంగ్రెస్ నాయకులతో అందచేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ ఛైర్మన్ కొత్తూరు మహేష్, పట్టణ అధ్యక్షుడు ముద్దం తిరుపతి, బిసి సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రం రమేష్ గౌడ్, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు కడారి శంకర్, మావురపు రాములు, నిజానపురం చందు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే నాగరాజును కలిసిన అన్వేష్ రెడ్డి



హసన్ పర్తి మండలం **ఆగస్టు 10 జనం రిపోర్టర్ :** హనుమకొండ సుబేదారి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు రాష్ట్ర సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ ఎస్. అన్వేష్ రెడ్డి నేడు వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజును మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది అనంతరం ఎమ్మెల్యే అన్వేష్ రెడ్డికి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేయటం జరిగింది ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు బొంపెల్లి దేవేందర్ రావు, హనుమకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రావు నర్సింహారెడ్డి, మాజీ జడ్పీటీసీ సింగిలాల్,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ విసం సురేందర్ రెడ్డి,66 డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు కనపర్తి కిరణ్, కాంగ్రెస్ నాయకులు కొండమిడి సంతోష్,బండారి సుమన్,శివ, నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు,యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## వయనాడ్ బాధితుల కోసం విరాళాల సేకరణ.



పొన్నూరు **ఆగస్టు 10 జనం రిపోర్టర్ :** ఇటీవలకురిసిన భారీ వర్షాలకు కేరళ రాష్ట్రం వయనాడ్ జిల్లాలో అనేక గ్రామాలు ముంపుకు గురవటమే కాక కొండచరియలు విరిగిపడి నందువలన అనేక గ్రామాలు స్మశానంగా మారాయి అని ప్రాణ,ఆస్తి నష్టం విపరీతంగా జరిగాయని ఆంధ్ర ప్రదేశ్ ప్రజా నాట్యమండలి గుంటూరు జిల్లా కార్యదర్శి అరేటి రామారావు అన్నారు. అనేక శవాలు ఇంకా శిధిలాలనుండి తీస్తున్నారని తల్లుల్లి కోల్పోయిన బిడ్డలు, బిడ్డల్ని వృద్దులు ఎందరో అనాదులుగా మారారని, విపరీతమైన ప్రాణ నష్టం మరియు ఆస్తి నష్టం జరిగిన దని వారిని ఆదుకొనే నిమిత్తం అనేక రాష్ట్రాల్లో మరియు మన రాష్ట్రంలో ఇప్టా జాతీయ కౌన్సిల్ పిలుపుమేరకు ఆంధ్ర ప్రదేశ్ ప్రజా నాట్యమండలి ఆధ్వర్యములో బాధిత ప్రజలకోసం ప్రజలనుండి విరాళాలు సేకరించి వారికి పంపటం జరుగు తుందని ప్రజలు అధిక సంఖ్య లో విరాళాలిచి సహకరించ వలసినదిగా విజ్ఞప్తి చేశారు. వయనాడ్ జిల్లాలో జరిగిన ప్రాణ, ఆస్తి నష్టం గురించి ప్రజా నాట్యమండలి కళా కారుడు గంటా. రాజేంద్ర కుమార్ పాడిన" బలై పోయారు... ఎందరో బలై పోయారు" అనే పాటలు ప్రజలను బాగా ఆకట్టుకొని విరాళాలు సేకరించటానికి దోహదపడ్డాయి. ఈకార్యక్రమంలో గేయరచియిత దేవరకొండ శ్రీనివాస్, గాయకులు చిట్టి బాబు భరత్ కుమార్,హనీఫ్, నవదీప్ తేజ, సాత్విక్ చైతన్య, దాసరి. అంకయ్య, చింతా. వాసు తదితరులు పాల్గొన్నారు.

## సుధాకర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్



హసన్ పర్తి మండలం **ఆగస్టు 10 జనం రిపోర్టర్ :** గ్రేటర్ వరంగల్ 12వ డివిజన్ కు చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, గణిపాక సుధాకర్ జన్మదిన సందర్భంగా మూడవ డివిజన్ కార్పొరేటర్ శిబారాణి అనిల్ కుమార్, శనివారం సుధాకర్ కు శుభాకాంక్షలు, అభినందనలు,తెలిపి శాలువాతో సత్కరించారు, అంతకుముందు,జర్నలిస్టుల మిత్రులు,వివిధ డివిజన్లకు చెందిన వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు స్నేహితులు శ్రేయోభిలాషులు, బంధువులు.సుధాకర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో.కాసగాని వేణు గౌడ్,రఘువీర్,ఖాదర్ బాషా, గణిపాక కిరణ్,భాను,కిషోర్, రాజు,భాను, రాజేష్. గణిపాక కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## వెయ్యి లీటర్ల బెల్లం పూట ధ్వంసం
### నాటు సారా అమ్ముతున్న మహిళ అరెస్టు



రేపల్లె **ఆగస్టు 10 జనం రిపోర్టర్ :** నాటు సారా తయారుచేసిన విక్రయించిన చట్టపరమైన చర్యలు తప్పు అని నగరం సబ్ ఇన్స్పెక్టర్ ఆర్ యు వి ఎస్ ప్రసాద్ తెలియజేశారు. శనివారం నిజాంపట్నం మండలంలోని జంపని వారి పాలెం ఉత్తర దిక్కున కిలోమీటర్ దూరంలో ముండ్ల కుదలలో నాటు సారా కాసేందుకు సిద్ధం చేసిన 1000 లీటర్ల బెల్లం ముతాను కనుగొని దానిని దాసులు చేయడం జరిగిందని ఇన్స్పెక్టర్ తెలియజేశారు అలాగే నిజాంపట్నం హార్బర్ వద్ద అక్రమంగా మద్యం విక్రయం చేస్తున్న పీత వీరరాఘవమని అదుపులోకి తీసుకోగా ఆమె వద్ద 24 బాటిళ్లు మద్యం సీసాలు ఉన్నాయని ఆమెను అరెస్టు చేయడం జరిగిందన్నారు మీరు వెంట హెడ్ కానిస్టేబుల్ చిలక రాజు కానిస్టేబుల్ గోపికృష్ణ పాల్గొన్నారు

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ను నిలదీసే వామపక్ష పార్టీల నాయకులను చట్ట సభల్లో ప్రతినిధులు గా ఎన్నుకోవాలి....

-ఎర్ర జెండాలు పట్టుకుని బయట ఎన్ని పోరాటాలు చేసినా ఉపయోగం లేదు.

-జిడికె 11వ. ఇంక్లయిన్ లో ఇరుకుగా ఉన్న కార్మికుల షెడ్లను ఆధునీకరించాలి....

-క్యాంటీన్ ను ఆధునీకరించి సౌకర్యాలు కల్పించాలి....

-మ్యాన్ రైడింగ్ ట్రాలీలను పెంచి పని స్థలాలకు వెళ్ళేందుకు పొడిగించాలి....

-జిడికె 5వ ఇంక్లైన్ నుంచి 11వ ఇంక్లయిన్ కు రోడ్డు ను బాగు చేయాలి....

-ఏఐటియుసి అడిషనల్ జనరల్ సెక్రటరీ మిరియాల రంగయ్య....



రామగుండం **ఆగస్టు 10 జనం రిపోర్టర్ :** దేశంలో, రాష్ట్రంలో ప్రజలు, కార్మికుల కోసం ఎర్ర జెండాలు పట్టుకుని ఎన్ని పోరాటాలు చేసినా ఉపయోగం లేదని, వారి శ్రేయస్సు కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను నిలదీసే ప్రతినిధులను ఎన్నుకుంటే చట్ట సభల్లో మన వాణిని వినిపిస్తారని , నేడు కేంద్రం లో రాష్ట్రం లో తగినంత వామపక్ష పార్టీల ప్రతినిధులు లేక సమస్యలు పరిష్కారం కావడం లేదని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి అడిషనల్ జనరల్ సెక్రటరీ మిర్యాల రంగయ్య పేర్కొన్నారు. శనివారం సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని జిడికె 11వ. ఇంక్లయిన్ లో జరిగిన గేట్ మీటింగ్ లో ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. సింగరేణి లో జెండాలు వేరైనా, కండువాలు కప్పుకున్నా కార్మిక వర్గ సమస్యల పై అంతా కలిసి పోరాటాలు చేస్తారని ఆయన అన్నారు. సింగరేణి లో గుర్తింపు ఎన్నికలు జరిగి ఏడు నెలల గడిచినా రాజకీయ జోక్యం తో గుర్తింపు పత్రం ఇవ్వడం లేదని ఆయన ఆరోపించారు. గుర్తింపు కాలపరిమితి రెండు సంవత్సరాలు ఉండాలని కొన్ని యూనియన్ లు అంటున్నాయని, దీనికి తోడు రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి లో రాజకీయ జోక్యం తో యాజమాన్యం గుర్తింపు పత్రం ఇవ్వకుండా,కార్మికుల సమస్యలను పరిష్కరించకుండ నిర్లక్ష్యం చేస్తుందని ఆయన ఆరోపించారు. సింగరేణి లో గుర్తింపు నియమం ప్రకారం గతంలో రెండు సంవత్సరాలు ఉన్న కాలపరిమితి ని బొగ్గు ఉత్పత్తి కి భంగం కలుగుతుందని బావించి, నాలుగు సంవత్సరాల కాలపరిమితి పెంచారని ఆయన గుర్తు చేశారు. గుర్తింపు సంఘం కాలపరిమితి నాలుగు సంవత్సరాలు ఉండే విధంగా గుర్తింపు పత్రం ఇవ్వాలని లేకుంటే ఏఐటియుసి ఆందోళనలు చేపడుతుందని ఆయన హెచ్చరించారు. సింగరేణి లో కార్మికుల కు చెందిన అనేక సమస్యలు పరిష్కారం కాక పెండింగ్లో ఉన్నాయని, ముఖ్యంగా కార్మికుల కు రావలిసిన ప్రమోషన్ లు, ఇంక్రిమెంట్ లు, మైనింగ్ స్టాఫ్, ట్రేడ్స్ మెన్, క్లరికల్ సమస్యలను గుర్తింపు సంఘం తో యాజమాన్యం జరిపె సమావేశాల్లో లేవతీద్దామంటె గుర్తింపు పత్రం ఇవ్వక జేసిసి, స్ట్రక్చర్ సమావేశాలు యాజమాన్యం ఏర్పాటు చేయడం లేదని ఆయన ఆరోపించారు. జిడికె 11వ. ఇంక్లయిన్ లో కార్మికుల పని స్థలాల్లో సరైన వెంటిలేషన్ లేదని, మ్యాన్ రైడింగ్ ట్రాలీలను పెంచక పోవడం, పని స్థలాల వరకు మ్యాన్ రైడింగ్ ట్రాలీలను పంపక పోవడం తో కార్మికులు అనేక అవస్తలు పడుతున్నారని, జిడికె 11వ. ఇంక్లయిన్ లో రక్షణ చర్యలు యాజమాన్యం సరిగా చేపట్టక పోవడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని ఆయన అన్నారు. గనిలో ప్రమాదాలు జరుగకుండా యాజమాన్యం మెరుగైన రక్షణ చర్యలు చేపట్టి కార్మికుల ప్రాణాలకు భద్రత కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. జిడికె 5 ఇంక్లైన్ రోడ్ నుండి 11ఏ. ఇంక్లయిన్ కు విధులకు వచ్చే కార్మికులకు రోడ్డు సౌకర్యం మెరుగు పరచాలని, జిడికె 2వ. ఇంక్లైన్ రోడ్డు నుంచి రావడం వల్ల కార్మికులు ప్రమాదాలకు గురయ్యి ప్రాణాలు పోగొట్టుకున్నారని ఆయన ఆరోపించారు. జిడికె 11వ. ఇంక్లయిన్ లో కార్మికుల షెడ్లు అధ్వాన్నంగా ఉన్నాయని, క్యాంటీన్ కూడా సౌకర్యం గా లేదని కొత్త షెడ్లు విశాలంగా ఉండే విధంగా యాజమాన్యం చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా యూనియన్ ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్ సింగరేణి కార్మికులకు ఏఐటియుసి అండగా ఉంటుందని, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తుందని ఆయన పేర్కొన్నారు. ఏఐటీయుసి పిట్ సెక్రటరీ ఎం.సంపత్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం, బ్రాంచి సహాయ కార్యదర్శి రంగు శ్రీనివాస్, ఏఐటియుసి నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.ఎ.గౌస్, నాయకులు నాయిని శంకర్, ఎం.చక్రపాణి, ఆరెల్లి రాజేశ్వరరావు, ఏ.వి.ఎస్. ప్రకాశ్, పొన్నం రంజిత్, తాళ్ళపెల్లి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ షార్ట్ సర్క్యూట్స్ రెండు గేదెలచావిల్లు దగ్ధం
### ఒక దూడ చనిపోగా నాలుగు గేదులు గాయాల పాలయ్యాయి



రేపల్లె **ఆగస్టు 10 జనం రిపోర్టర్ :** శుక్రవారం రాత్రి 11:00 సమయం లో అరవపల్లి గ్రామం లో తెనాలి. సోమయ్య మరియు తెనాలి. వెంకట సుబ్బారావు యొక్క పశువుల చావిడి లు రెండు షార్ట్ సర్క్యూట్ కారణం గా పూర్తిగా దగ్ధం అయినాయి.. ఆ సమయం లో పశువులు చావిడి లో వున్నా 5 పశువులు 2 దూడలు మంటల లో చిక్కుకుని తీవ్ర కాలిన గాయలతో ఇబ్బంది పడుతున్న విషయాన్నీ రైతులు వెంటనే రాత్రి 12:30 గంటలకు పశుసంవర్ధక సహాయ సంచాలకులు డాక్టర్. బి. నాంచారయ్య గారు కి ఫోన్ ద్వారా తెలియచేయ్యగానే వెంటనే రేపల్లె మండల పశువైద్యాధికారి వారికి సంఘటన జరిగిన స్థలానికి చేరుకొని తక్షణఅత్యవసర వైద్య సహాయం అందించాలని ఆదేశాలు జారీ చేశారు.. వెంటనే డాక్టర్ ప్రవీణ్ కుమార్ గారు వారి సిబ్బంది తో అక్కడ కు చేరుకొని కాలిన గాయలతో ఇబ్బంది పడుతున్న పశువులకు వైద్య సహాయం అందించారు.. ఒక గేదె పడ్డ చనిపోయింది అని మిగతా 3 చూడి గేదెలు ఒక దూడ లో ఒక చూడి గేదే యొక్క ఆరోగ్య పరిస్థితి విషమం గాను మిగిలిన పశువులు ఆరోగ్య పరిస్థితి నిలకడ గాను వుంది అని తెలియచేసారు...



అరవపల్లి గ్రామం లో తెనాలి. సోమయ్య మరియు తెనాలి. వెంకట సుబ్బారావు యొక్క పశువుల చావిడి లు రెండు షార్ట్ సర్క్యూట్ కారణం గా పూర్తిగా దగ్ధం అయినాయి.. ఆ సమయం లో పశువులు చావిడి లో వున్నా 5 పశువులు 2 దూడలు మంటల లో చిక్కుకుని తీవ్ర కాలిన గాయలతో ఇబ్బంది పడుతున్న విషయాన్నీ రైతులు వెంటనే రాత్రి 12:30 గంటలకు పశుసంవర్ధక సహాయ సంచాలకులు డాక్టర్. నాంచారయ్య గారు కి ఫోన్ ద్వారా తెలియచేయ్యగానే వెంటనే రేపల్లె మండల పశువైద్యాధికారి వారికి సంఘటన జరిగిన స్థలానికి చేరుకొని తక్షణఅత్యవసర వైద్య సహాయం అందించాలని ఆదేశాలు జారీ చేశారు.. వెంటనే డాక్టర్ ప్రవీణ్ కుమార్ గారు వారి సిబ్బంది తో అక్కడ కు చేరుకొని కాలిన గాయలతో ఇబ్బంది పడుతున్న పశువులకు వైద్య సహాయం అందించారు.. ఒక గేదె పడ్డ చనిపోయింది అని మిగతా 3 చూడి గేదెలు ఒక దూడ లో ఒక చూడి గేదే యొక్క ఆరోగ్య పరిస్థితి విషమం గాను మిగిలిన పశువులు ఆరోగ్య పరిస్థితి నిలకడ గాను వుంది అని తెలియచేసారు..

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్స్ రెండు గేదెలచావిల్లు దగ్ధం
### ఒక దూడ చనిపోగా నాలుగు గేదులు గాయాల పాలయ్యాయి

రేపల్లె **ఆగస్టు 10 జనం రిపోర్టర్ :** శుక్రవారం రాత్రి 11:00 సమయం లో అరవపల్లి గ్రామం లో తెనాలి. సోమయ్య మరియు తెనాలి. వెంకట సుబ్బారావు యొక్క పశువుల చావిడి లు రెండు షార్ట్ సర్క్యూట్ కారణం గా పూర్తిగా దగ్ధం అయినాయి.. ఆ సమయం లో పశువులు చావిడి లో వున్నా 5 పశువులు 2 దూడలు మంటల లో చిక్కుకుని తీవ్ర కాలిన గాయలతో ఇబ్బంది పడుతున్న విషయాన్నీ రైతులు వెంటనే రాత్రి 12:30 గంటలకు పశుసంవర్ధక సహాయ సంచాలకులు డాక్టర్. బి. నాంచారయ్య గారు కి ఫోన్ ద్వారా తెలియచేయ్యగానే వెంటనే రేపల్లె మండల పశువైద్యాధికారి వారికి సంఘటన జరిగిన స్థలానికి చేరుకొని తక్షణఅత్యవసర వైద్య సహాయం అందించాలని ఆదేశాలు జారీ చేశారు.. వెంటనే డాక్టర్ ప్రవీణ్ కుమార్ గారు వారి సిబ్బంది తో అక్కడ కు చేరుకొని కాలిన గాయలతో ఇబ్బంది పడుతున్న పశువులకు వైద్య సహాయం అందించారు.. ఒక గేదె పడ్డ చనిపోయింది అని మిగతా 3 చూడి గేదెలు ఒక దూడ లో ఒక చూడి గేదే యొక్క ఆరోగ్య పరిస్థితి విషమం గాను మిగిలిన పశువులు ఆరోగ్య పరిస్థితి నిలకడ గాను వుంది అని తెలియచేసారు... అరవపల్లి గ్రామం లో తెనాలి. సోమయ్య మరియు తెనాలి. వెంకట సుబ్బారావు యొక్క పశువుల చావిడి లు రెండు షార్ట్ సర్క్యూట్ కారణం గా పూర్తిగా దగ్ధం అయినాయి.. ఆ సమయం లో పశువులు చావిడి లో వున్నా 5 పశువులు 2 దూడలు మంటల లో చిక్కుకుని తీవ్ర కాలిన గాయలతో ఇబ్బంది పడుతున్న విషయాన్నీ రైతులు వెంటనే రాత్రి 12:30 గంటలకు పశుసంవర్ధక సహాయ సంచాలకులు డాక్టర్. నాంచారయ్య గారు కి ఫోన్ ద్వారా తెలియచేయ్యగానే వెంటనే రేపల్లె మండల పశు వైద్యాధికారి వారికి సంఘటన జరిగిన స్థలానికి చేరుకొని తక్షణఅత్యవసర వైద్య సహాయం అందించాలని ఆదేశాలు జారీ చేశారు.. వెంటనే డాక్టర్ ప్రవీణ్ కుమార్ గారు వారి సిబ్బంది తో అక్కడ కు చేరుకొని కాలిన గాయలతో ఇబ్బంది పడుతున్న పశువులకు వైద్య సహాయం అందించారు.. ఒక గేదె పడ్డ చనిపోయింది అని మిగతా 3 చూడి గేదెలు ఒక దూడ లో ఒక చూడి గేదే యొక్క ఆరోగ్య పరిస్థితి విషమం గాను మిగిలిన పశువులు ఆరోగ్య పరిస్థితి నిలకడ గాను వుంది అని తెలియచేసారు..

## పుట్ట రవిని పరామర్శించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు



హసన్ పర్తి మండలం**ఆగస్టు 10 జనం రిపోర్టర్ :**హసన్ పర్తి:మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎంఆర్ పిఎస్) జాతీయ నాయకుడు పుట్ట రవి మాదిగ ని హన్మకొండ జిల్లా హసన్ పర్తి మండలం సుబ్బయ్యపల్లి లోని ఆయన నివాసంలో పలువురు రాజకీయ నాయకులు శనివారం పరామర్శించారు.పుట్ట రవి కి గతవారం క్రితం అనారోగ్యానికి గురై హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో స్టంట్స్ పడ్డాయి. ప్రస్తుతం ఆయన సుబ్బయ్య పల్లిలోని ఆయన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు.ఈ సందర్భంగా పుట్ట రవిని హసన్ పర్తి మండలం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బండి రజినీ కుమార్,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సంగాల విక్టరీ బాబు,కాంగ్రెస్ నాయకుడు రుద్రోజు మణింద్ర నాథ్,జర్నలిస్ట్ లు అహ్మద్, బాబు,తదితరులు ఉన్నారు.

## జిల్లా జనసేన ప్రధాన కార్యదర్శి గడ్డం మనుగు రవికుమార్ కుమారుడి నిశ్చితార్థానికి హాజరైన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



జీలుగుమిల్లి **ఆగస్టు 10 జనం రిపోర్టర్ :** ఏలూరు జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి గడ్డమనుగు రవి కుమార్ ప్రథమ కుమారుని నిశ్చితార్థ వేడుక కొవ్వూరు - యువరాజు ఫంక్షన్ హాల్ నందు..పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు మరియు ఏలూరు జిల్లా జనసేన ప్రధాన కార్యదర్శి కరాటం సాయి కరాటం ఉమా పాల్గొనడం జరిగింది. ఎమ్మెల్యే భోజనం అనంతరం వధూవరులను ఆశీర్వదించారు కొయ్యలగూడెం రిసెప్షన్ హాజరైన ఎమ్మెల్యే కొయ్యలగూడెం టిడిపి నాయకులు బొలుసు నాగేశ్వరరావు కుమారుడి రిసెప్షన్ కి హాజరైన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## దోమల బెడద నివారించండి



నార్పల **ఆగస్టు 10 జనం రిపోర్టర్ :** మండల కేంద్రం నార్పల లో దోమల బెడద ఎక్కువైందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దోమ కాటు వల్ల డెంగ్యూ, విష జ్వరాల ప్రమాదం పొంచి ఉందని అంటున్నారు. అధికారులు ఫాగింగ్ చేయకుండా నిర్లక్ష్యంగా ఉన్నారని మండల కేంద్రంలోని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. అధికారుల వద్ద ఫాగింగ్ యంత్రం ఉందో.. లేదో తెలియని పరిస్థితి నెలకొందని విమర్శలు వస్తున్నాయి. దోమలు ప్రజలపై దండయాత్ర చేస్తుంటే సంబంధిత అధికారులు తమకేమీ పట్టి పట్టనట్టు వ్యవహరించడం సరికాదని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా వెంటనే మండల కేంద్రంలో ఫాగింగ్ చేయాలని మండల కేంద్రంలోని ప్రజలు అధికారులను కోరుచున్నారు.

## వెంకయ్య స్వామి గుడి నిర్వాహకులు గారి సహకారంతో నిరుపేదలకు భోజనం పంపిణీ



పొదిలి **ఆగస్టు 10 జనం రిపోర్టర్ :**దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మేముసైతం అని కార్యక్రమం మొదలుపెట్టిన విషయం తెలిసిందే ఈ కార్యక్రమంలో భాగంగా మిగిలిన భోజనం మాత్రమే కాదు ప్రతివారం వంద మందికి సరిపడా భోజనం వండి ఇస్తామని శ్రీ వెంకయ్య స్వామి గుడి నిర్వాహకులు మోహన్ మురళి మరియు చంద్రశేఖర్ గార్లు ఆరు నెలల నుండి క్రమం తప్పకుండా ప్రతి శనివారం మంచి భోజనాన్ని దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ వారికి అందజేయడం జరిగింది భోజనాన్ని ఈ వారం కూడా పొదిలి కాలేజ్ రోడ్డులోని శ్రీపతి నగర్ లో పంపిణీ చేయడం జరిగింది. భోజనం అందుకున్న నిరుపేదలు సంతృప్తి వ్యక్తం చేశారు. ఫౌండేషన్ సభ్యులు పూర్తి వివరాలకు 8500009928 నెంబర్ను సంప్రదించవలసినదిగా దీని సందర్భంగా తెలియజేశారు

## అమ్మ ప్రేమ స్వచ్ఛంద సేవ సంస్థ ఆశ్రమంలో బర్త్డే వేడుకలు చేసుకున్నా అంగన్వాడీ టీచర్



బుట్టాయిగూడెం **ఆగస్టు 10 జనం రిపోర్టర్ :** ఏలూరు జిల్లా. బుట్టాయిగూడెం మండలం లోని అంగన్వాడీ టీచర్ గా పనిచేస్తున్న తోటకూర సుధా పుట్టినరోజు అమ్మ సేవ సంస్థ ఆశ్రమంలో ఘనంగా జరుపుకున్నారు భోజనం ఏర్పాట్లు పిల్లలకు బట్టలు ఇవ్వడం జరిగింది. అక్కడ సిబ్బంది మాట్లాడుతూ ఇలాగే మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని సుధాని ఆశీర్వదించారు. ఇంకా ఎంతోమంది ఆశ్రమంలో అనాధ పిల్లలను మేము సైతం అంటూ అమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ అనాధ శరణాలయాలుకు ముందుకు వచ్చి అనాధ పిల్లలకు అండగా నిలవాలని కోరుకుంటున్న సేవా సంస్థ యాజమాన్యం ఈ కార్యక్రమంలో కాళ్ళ సాయి, ప్రసన్న, నాగమణి, వరికూటి రాజేష్ పాల్గొనడం జరిగింది

## శ్రావణమాసం ప్రత్యేక పూజలు



నార్పల **ఆగస్టు 10 జనం రిపోర్టర్ :** మండలంలోని గూగుడు లో వెలసిన కలియుగ ఆంజనేయ స్వామి ఆలయంలో శనివారం శ్రావణ మాసం ప్రత్యేక పూజలను అర్చకులు రాయలు స్వామి నిర్వహించారు.స్వామి వారికి వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేక అలంకారం చేశారు.శ్రావణ మాసం శనివారం రోజు పూజలు కోర్కెలు ఫలిస్తాయని భక్తుల నమ్మిక ప్రకారం మహిళలు ఎక్కువగా పూజలో పాల్గొన్నారు.

# అర్జీ -1 ఏరియా ఆసుపత్రి లో పలు సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి....

## డిప్యూటీ సి ఎం ఓ కిరణ్ రాజ్ ను కలిసి కోరిన అర్జీ -1 వైస్ ప్రెసిడెంట్ సదానందం....




రామగుండం **ఆగస్టు 10 జనం రిపోర్టర్ :** ఐఎన్టియుసి సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ నాయకత్వం లో ఖని అర్జీ -1 ఏరియా ఆసుపత్రి లో కార్మికులు, రోగులు ఎదుర్కొంటున్న పలు సమస్యల పై డిప్యూటీ సి ఎం ఓ కలిసి వినతి పత్రాన్ని అందచేసిన అర్జీ -1 వైస్ ప్రెసిడెంట్ సదానందం. ముఖ్యంగా అర్జీ రీజియన్ లో ఉన్న అర్జీ -1,2,3 ఏరియా లలో నివసిస్తున్న దాదాపు 13 వేల కార్మికుల, కుటుంబ సభ్యుల వైద్య అవారాల నిమిత్తం అర్జీ రీజియన్ కేంద్రంగా ఉన్న అర్జీ -1 ఏరియా ఆసుపత్రి లో వైద్య సౌకర్యాలు అంతత మాత్రమే ఉన్నాయని మండిపడ్డారు. గత కొన్ని నెలలు గా ఇక్కడ ఆసుపత్రి లో శాశ్వత పిల్లల వైద్యులు , డ్యూటీ డాక్టర్లు లేరని ఉన్న కాంట్రాక్ట్ బేసిస్ వైద్యులు కూడా కార్మికుల పట్ల దుసురుగా ప్రవర్తిస్తున్నారని, చాలా మంది కార్మికులు యూనియన్ దృష్టి కి తీసుక వచ్చారని వెంటనే శాశ్వత పిల్లల వైద్యులు, డ్యూటీ డాక్టర్లు అడుబాటులోకి తీసుకురావాలని, అలాగే కార్మికుల పట్ల స్నేహ భావంతో కాకుండా దురుసుగా ప్రవర్తించే డాక్టర్ల మీద చర్యలు తీసుకోవాలని, అలాగే కోట్ల రూపాయలు ఖర్చు చేసి అల్ట్రా సౌండ్ పరికరం కొని దానిని ఆపరేట్ చేసే రేడియాలజీ డాక్టర్ లేకపోవటం వల్ల అది నిరుపయోగంగా ఉందని, వెంటనే రేడియాలజీ డాక్టర్ ను సమకూర్చి దానిని ఉపయోగంలోకి తేవాలని , అలాగే ఫార్మసిస్ట్ ల కోతర వల్ల కార్మికుల, కుటుంబ సభ్యుల వ్యాధులకు సంబంధించిన డాటా ఎంట్రీ చేయటం లేదని వెంటనే డాటా ఎంట్రీ చేయాలని , డాక్టర్ ల పేరు, వారి స్పెషాలజేషన్ లలో కూడిన నేమ్ బోర్డ్ డాక్టర్ గది బయట, టేబుల్ మీద పెట్టాలని , అలాగే మరుగు దొడ్ల సమస్య పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ సెక్రెటరీ పోచయ్య , మైనింగ్ స్టాఫ్ ఇంఛార్జి సమ్మయ్య యాదవ్ , బ్రాంచ్ సెక్రెటరీ శ్రీనివాస్ , పుట్ట రమేష్ , పిట్ సెక్రెటరీ అశోక్ చక్రవర్తి , శిషీలా తదితరులు పాల్గొన్నారు.

# సహారాలో దాచుకున్న డబ్బులు తక్షణమే చెల్లించే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలి...

## -సహారా బాధితులకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ క్షమాపణ చెప్పాలి....

## -మద్దెల దినేష్....




రామగుండం **ఆగస్టు 10 జనం రిపోర్టర్ :** సహారాలో దాచుకున్న డబ్బులు తక్షణమే చెల్లించే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మద్దెల దినేష్ డిమాండ్ చేశారు. అనంతరం అయిన మాట్లాడుతూ. దేశ వ్యాప్తంగా నాలుగు కోట్ల మంది సహారా బాధితులు ఉన్నారని బాధితులు ఎన్నో ఆందోళన కార్యక్రమాల తరువాత కేంద్ర ప్రభుత్వం స్పందించి, దశల వారీగా చెల్లించేందుకు సిద్ధపడిందని చెప్పారు. ఇప్పటికీ పూర్తిస్థాయిలో పంపిణీ చేయలేదని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి సారించి బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. పార్లమెంట్ సమావేశాలలో సహారా ఇండియా సంస్థపై తప్పుడు సమాచారం ఇచ్చిన కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రజలకు క్షమాపణ చెప్పాలని మద్దెల దినేష్ డిమాండ్ చేశారు. పార్లమెంటు సమావేశంలో ప్రతిపక్ష పార్టీలు అడిగిన ప్రశ్నలకు సభను తప్పుదోవ పట్టించే విధంగా మాట్లాడిన ఆర్థిక మంత్రి సీతారామన్ దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలన్నారు. ప్రభుత్వం పోర్టల్ ద్వారా ఆన్లైన్లో సహారా లో పెట్టిన ఖాతాదారులు అప్లై చేసుకోవాలని, 2023 జూలై అమిత్ షా ప్రకటిస్తే నాలుగు కోట్ల మంది దరకాస్తుదారులు అప్లై చేసుకుంటే కేవలం 361 కోట్ల రూపాయలు 24 లక్షల మందికి ఇచ్చినట్లు అమిత్ షా పార్లమెంట్ సాక్షిగా చెప్పరన్నారు. కానీ ఇటీవల జరిగిన సమావేశంలో ఆర్థిక శాఖ మంత్రి సీతారామన్ నిర్మల మేము డబ్బులు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని , 24 వేల కోట్లు బ్యాలెన్స్ మా దగ్గర ఉన్నాయి ఖాతాదారులు తీసుకోవడానికి సిద్ధంగా లేరు అని పార్లమెంట్లో చెప్పడం సిగ్గుచేటు అని పేర్కొన్నారు. గత పది సంవత్సరాల నుంచి పేద మధ్యతరగతి ప్రజలు మా డబ్బులు మాకు ఇవ్వండి అని రోడ్డుపైకి వచ్చి ఆందోళన చేస్తా ఉంటే సీతారామన్ ను కనిపించడం లేదా...? డబ్బులు రాక ఎంతో మంది మధ్యతరగతి కుటుంబాలలో చీకటి అలుముకుందన్నారు . ఎంతోమంది ఖాతాదారులు ఏజెంట్లు మృత్యవాత పడ్డారని వెల్లడించారు. వృద్ధాపంలో పనికి వస్తాయని చదువులకు ఉపయోగపడతాయని, గంపెడు ఆశతో పొదుపు చేసుకుంటే ఏ అవసరానికి పనికి రాకుండా పోయాయని మండిపడ్డారు. ఇప్పటికైనా అప్లై చేసుకున్న నాలుగు కోట్ల మంద కి డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా సీతారామన్ చెప్పినటువంటి మాటలు నిలబెట్టుకోవాలన్నారు. మేం డబ్బులు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాం తీసుకోవడానికి ఖాతాదారులు లేరు అని అనడం వల్ల ఖాతాదారులందరూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. సహారా బాధితులు అందరికీ దళిత హక్కుల పోరాట సమితి అండగా ఉంటుందని మద్దెల దినేష్ తెలిపారు. దశల వారి ఆందోళనకు దళిత హక్కుల పోరాట సమితి శ్రీకారం చుడుతుందని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# టీ. నర్సాపురం హై స్కూల్ చైర్మన్ గా ఎన్నికైన మోదుగ లక్ష్మణరావు



టీ. నర్సాపురం **ఆగస్టు 10 జనం రిపోర్టర్ :**ఏలూరు జిల్లా టీ. నర్సాపురం మండలం జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ ఎస్ఎంసి ఎన్నికల్లో విద్యార్థుల తల్లిదండ్రుల సమక్షంలో చైర్మన్ గా ఎన్నికైన మోదుగ లక్ష్మణరావు ఈ



సందర్భంగా మాట్లాడుతూ స్కూల్లో ఏ సమస్య ఉన్న పరిష్కరించే దిశగా ఉంటానని ఆయన అన్నారు. చదువు విషయంలో విద్యార్థుల శ్రద్ధ కలిగి ఉండాలని ఆయన అన్నారు. విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు ఐకమత్యం కలిగి ఉండాలని ఆయన అన్నారు. పాఠశాల ఆవరణం మొత్తం కూడా పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు నాకు సహకరించిన ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు స్కూలు యాజమాన్యానికి ధన్యవాదములు తెలుపుకున్నారు ఈ కార్యక్రమంలో హెచ్ఎం. లింగస్వామి, లిల్లీ మార్తా, కిరణ్ మై, ఈశ్వరి, కృష్ణారావు, గ్రామస్తులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు

# పోలవరం జనసేన మండల ప్రెసిడెంట్ గుణపర్తి చిన్ని ని పరామర్శించిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



పోలవరం **ఆగస్టు 10 జనం రిపోర్టర్ :** ఏలూరు జిల్లా జనసేన పోలవరం మండల ప్రెసిడెంట్ గునపర్తి సత్యనారాయణ (చిన్ని ) అనారోగ్యం రీత్యా రాజమండ్రి - కందుల న్యూరో కేర్ లో అడ్మిట్ అయ్యారు అని తెలుసుకొని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు




పరామర్శించిచారు... వారి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు..డాక్టర్ తో మాట్లాడినా చిన్ని నీకు ఏ ప్రాబ్లెమ్ ఏమి లేదు.. మీకు మంచి ట్రీట్మెంట్ ఇస్తున్నారు .ఏదైనా పరిస్థితి నాకు కమ్యూనికేట్ చేయండి... అని భరోసా కల్పించారు...

# ఆటో యూనియన్ల జెఏసి ఉత్తర తెలంగాణ జిల్లాల జోన్-1 ఇంచార్జీగా దార మధు....

## -ఆటో కార్మికుల భవిష్యత్ పోరాటాలకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తా...

## -దార మధు...




రామగుండం **ఆగస్టు 10 జనం రిపోర్టర్ :** పెద్దపెల్లి జిల్లా రామగుండం మండలం ఆటో కార్మికులను భవిష్యత్ పోరాటాలకు సిద్ధం చేయడం కోసం కరీంనగర్ జిల్లా కేంద్రంలో జరిగిన ఆటో యూనియన్ల సమావేశంలో దార మధు ను ఉత్తర తెలంగాణ జిల్లాల జోన్ -1 ఇంచార్జీగా నియమిస్తున్నట్లు ఆటో యూనియన్ల జె ఏ సి రాష్ట్ర అధ్యక్షులు మంద రవికుమార్ తెలిపారు. ఉత్తర తెలంగాణ జిల్లా లోని జిల్లా కమిటిలు,మండల కమిటిలు,నియోజకవర్గ ఇంచార్జీల ను నియమించాలని, తద్వారా రాష్ట్ర ప్రభుత్వంపై పోరాటాలకు ఆటో కార్మికులను సిద్ధం చేయాలని, ఈ నెల 25న. వరంగల్ లో జరిగే ఆటో యూనియన్ల జె ఏ సి రాష్ట్ర స్థాయి రౌండ్ టేబుల్ సమావేశం ను విజయవంతం చేయాలని, మంద రవికుమార్ తెలుపుతూ, దారా మధుకు నియామక పత్రం జారీ చేశారు.

# సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ అసెంబ్లీ అధ్యక్షులుగా మ్యాతారి గోపాల్

అమరచింత వనపర్తి జిల్లా **ఆగస్టు 10 జనం రిపోర్టర్ :** సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ నియోజకవర్గ అధ్యక్షులుగా రాయికోడు గ్రామానికి చెందిన మ్యాతరి గోపాల్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవన్లో సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ జిల్లా ఉపాధ్యక్షులు చిన్నయ్య ఆధ్వర్యంలో జిల్లా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎలిగండ్ల వెంకటేష్ ముదిరాజ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నారాయణపేట జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో, నియోజకవర్గాల వారీగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట అసెంబ్లీ ఇంచార్జ్ ఎడ్ల కురుమయ్య,కృష్ణ మండల ప్రధాన కార్యదర్శి జిందప్ప,అసెంబ్లీ నాయకులు గణేష్,మండల నాయకులు సందకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలో డిజి తరగతులుకు దాతలు రావడం అభినందనీయం.

## చల్లావారి మెరకలో డిజి క్లాస్ రూమ్ ను ప్రారంబిస్తున్న ఎమ్మెల్యే నాయకర్, టీడీపీ ఇన్చార్జ్ రామరాజు, మాజీ మంత్రి కొత్తపల్లి



మొగల్తూరు, **ఆగస్టు 10 జనం రిపోర్టర్ :** మారుమూల ప్రభుత్వ పాఠశాలలో డిజిటల్ తరగతులు నిర్వహణకు దాతలు ముందుకు రావడం అభినందనీయమని నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ అన్నారు. శనివారం పేరుపాలెం సౌత్ పం చాయతీ చల్లావారిమెరక యూపీ స్కూల్లో నోర్డ్ ఆంగ్లేయ ఎద్యుకేషన్ ఇండియా ప్రయివేట్ లిమిటెడ్ సంస్థ రూ.11లక్షల 61వేలతో నిర్మించిన డిజి తరగతి భవనం, క్లాస్ రూమ్లను మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు, నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ పొత్తూరి రామరాజులతో కలిసి ఎమ్మెల్యే ప్రారంబించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఇదే పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థి చల్లా బెనర్జీ నోర్డ్ ఇండియా సంస్థలో ఉన్నత స్థితిలో ఉద్యోగం చేస్తున్నారన్నారు. దీంతో తాను చదువుకున్న పాఠశాలలో డిజిటల్ రూమ్ ఏర్పాటుపై తాను పని చేస్తున్న కంపెనీ ప్రతినిధులను సంప్రదించి రూ.11.61లక్షలు నిధులు మంజూరు చేయించారన్నారు. ఈనిధులతో డిజిటల్ క్లాస్



రూమ్ అందుల్లోకి కావల్సిన కంప్యూటర్, ప్రింటర్, స్క్రీన్, ఇన్వెర్టలను సమకూర్చడం అభినందనీయమన్నారు. ఉన్నత స్థితికి చేరుకున్న ప్రభుత్వ పాఠశాలల పూర్వ విద్యార్థులు బెనర్జీని ఆదర్శంగా తీసుకుంటే ప్రభుత్వ



పాఠశాలలు మరింత అభివృద్ధి చెందుతాయని కొనియాడారు. ఈ సందర్భంగా స్థల దాతలు చల్లా వీర వెంకట సత్యనారాయణ, దానయ్య నాయుడు, రేణుకా శ్రీనివాస్, సంస్థ ప్రతినిధులు నున్నా సునీల్ కుమార్, వీర నరేంద్ర, కె.ఆనంద్, ఎం.సురేష్ కుమార యాదవ్ లను గ్రామస్థులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి చిన్నా, మండల టీడీపీ అధ్యక్షుడు గుబ్బల నాగరాజు, జనసేన అధ్యక్షుడు కొల్లాటి గోపి, మేళం బన్ను, ఎస్ఎంసి చైర్మన్ చెన్ను శ్రీనివాస్, సత్తినేని త్రినాద్, సర్వేశ్వరరావు, వనమాల శ్రీనివాస్, సర్పంచ్ పేరు పాలెం వెంకన్న, కుంకట పెద్దిరాజు, ఈవన శ్రీనివాస్, దేవరపల్లి సత్తిబాబు, పృధ్వి రాజు, ఓసూరి రాంబాబు, చల్లా లక్ష్మణ్ కుమార్,ఏఈవో శ్యామ్యూల్ జాన్, హెచ్ఎం దేగల ధృవిత తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సత్యలక్ష్మి గిఫ్ట్ ఆర్టికల్స్ షాప్ ప్రారంభించిన జ్యోతుల మణి



కాకినాడ జిల్లా ,జగ్గంపేట, **ఆగస్టు 10 జనం రిపోర్టర్ :**స్థానిక గోకవరం రోడ్డులో లైన్స్ కంటి ఆసుపత్రి పక్కన పుష్కర కాలువ వద్ద శ్రీ సత్య లక్ష్మి ఆర్టికల్స్ షాపు శనివారం ఉదయం జగంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ సతీమణి జగ్గంపేట కో-ఆపరేటివ్ రూరల్ బ్యాంక్ మాజీ అధ్యక్షురాలు జ్యోతుల మణి చేతుల మీదుగా ప్రారంభించారు. మొదటి, ద్వితీయ, తృతీయ కొనుగోలు చేసిన మారిశెట్టి భద్రం, ఎస్వీఎస్ అప్పలరాజు, డాక్టర్ రమేష్. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ విజయవాడ వెళ్లడంతో ముందు రోజు రాత్రి షాపుకు వచ్చి షాపు యజమాని జగ్గంపేట మండల టిడిపి కార్మిక విభాగం అధ్యక్షుడు నేదూరి గణేష్ కు శుభాకాంక్షలు తెలియజే సి నూతన వ్యాపారం దినదనాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. షాప్ యజమాని గణేష్ మాట్లాడుతూ మా అభిమాన నాయకులు జ్యోతుల నెహ్రూ, వారి సతీమణి జ్యోతుల మణిమ్మ చేతి మీద షాపు ప్రారంభించడం మా అదృష్టమని మావద్ద వివాహాది శుభకార్యములకు అందించే గిఫ్ట్ ఆర్టికల్స్ దాదాపు 300 రకాలు హెూల్ సేల్ ధరలకే అమ్మబడును అని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవరపల్లి మూర్తి, రుచి నాగేంద్ర చౌదరి, బచ్చల సుధీర్, నాండ్ల చిరంజీవి, పీలా మహేష్, తోలుగంటి ప్రవీణ్ రెడ్డి, కురుమల్ల నాగేశ్వరరావు, మారిశెట్టి రాధా, కొండ్రోతు శ్రీను, పలివెల యేసు రాజు, నాగిరెడ్డి అనిల్, వాకా గోవింద్ రెడ్డి, దేగల సత్తిబాబు, అల్లు అంజిబాబు, కోడూరి రమేష్, కింగం రామకృష్ణ, చెలికాని హరిగోపాల్, ముక్క పాలు బాబు, ఎండి కాజా, అమ్మ ఆర్ట్స్ శేఖర్, తుమ్మల కిషోర్,పాల్గొన్నారు.

# ఉచిత డీఎస్సీ కోచింగ్ సెంటర్ ను పరిశీలించిన జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ చైర్మన్ జ్యోతుల మణి



కాకినాడ జిల్లా, జగ్గంపేట, **ఆగస్టు 10 జనం రిపోర్టర్ :** స్థానిక గోకవరం రోడ్డులోగల కాపు కళ్యాణ మండపంలో జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ నిర్వహిస్తున్న ఉచిత టెట్ అండ్ డీఎస్సీ కోచింగ్ సెంటర్ ను పరిశీలించిన జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ చైర్మన్ జ్యోతుల మణి ఈసందర్భంగా కోచింగ్ తీసుకుంటున్న వారందరినీ పేరుపేరునా పలకరించి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మీ అందరి భవిష్యత్తు కోసం ఎంతటి మహత్తర కార్యక్రమం చేపట్టారని మీరందరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని పరీక్షల్లో ఉత్తీర్ణులై టీచర్ పోస్టులు సాధించి జ్యోతుల నెహ్రూ కి ఈ నియోజకవర్గానికి పేరు తీసుకురావాలని జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ చైర్మన్ మణి అన్నారు.

# అరకొరగా స్మశాన వాటిక పనులు,చేసి చేతులు దులుపుకున్నారు, ఇబ్బందులు పడుతున్న ప్రజలు



హసన్ పర్తి మండలం **ఆగస్టు 10 జనం రిపోర్టర్ :** వరంగల్ నగర పరిధిలోని 65వ డివిజన్ గ్రామం ఎల్లాపూర్ లో స్మశాన వాటిక దారుణంగా మారింది దాన సంస్కరణలకు వచ్చిన ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు ఈ స్మశాన వాటిక మరమ్మత్తుల కోసం వరంగల్ మహానగర పాలక సంస్థ స్మశాన వాటిక అభివృద్ధి నిర్మాణం వివిధ పనుల కోసం జనరల్ నిధుల నుండి అంచనా 50 లక్షల రూపాయలు ఖర్చు చేశారు 5/1/2022 లో శంకుస్థాపనకు నగర మేయర్ గుండు సుధారాణి,మరియు వర్ధన్నపేట నియోజకవర్గం ఎమ్మెల్యే ఆరూరి రమేష్ స్వయంగా ఈ శంకుస్థాపన చేయడం జరిగింది ఆనాటి నుండి ఈనాటి వరకు గ్రామంలో ఎవరైనా చనిపోయిన వీరిని చూడడానికి స్మశాన వాటికకు పోదామంటే సరైన దారి లేదు, దాన సంస్కరణల అనంతరం కాళ్లు చేతులు కడుక్కుందామంటే నీటి వసతులు లేవు,మహిళల కోసం మూత్రశాలలు, స్నానపు గదులు, నల్లాలు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారు గ్రామ ప్రజలతో పాటు వచ్చిన బంధువులు



నాయకులు స్థానిక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు కనీసం ఇక్కడ చేతిపంపు గాని,చిన్న గదులు నిర్మాణం గానీ ఎలాంటివి లేకుండా50 లక్షలతో అరకొరగా పనులు చేసి చేతులు దులుపుకున్నారు ఇప్పటికైనా ప్రజా పాలన వచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది వర్ధన్నపేట నియోజకవర్గ స్థానిక శాసనసభ్యులు ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కె ఆర్ నాగరాజు గారైన స్పందించి మా గ్రామ ప్రజలను దృష్టిలో పెట్టుకొని కనీసం మహిళల కోసం స్నానపు గదులు,మూత్రశాలలు, నల్లాలతో పాటు లైట్ల నిర్మాణం స్మశాన వాటికలో ఏర్పాటు చేయాలని ఎల్లాపూర్ గ్రామ ప్రజలు విన్నవిస్తున్నారు

# నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉంటాం జ్యోతుల లక్ష్మీదేవి




కాకినాడ జిల్లా, జగ్గంపేట, **ఆగస్టు 10 జనం రిపోర్టర్ :** జగ్గంపేట నియోజకవర్గ ప్రజలకు తమ కుటుంబం ఎప్పుడు రుణపడి ఉంటుందని కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్ సతీమణి జ్యోతుల లక్ష్మీదేవి అన్నారు. జగ్గంపేట నియోజకవర్గంలోని అమ్మవార్లకు మొక్కు తీర్చుకునే కార్యక్రమంలో భాగంగా శనివారం జగ్గంపేట మండలం రామవరం గ్రామంలో పలు ఆలయాలను



సందర్శించి అమ్మవార్లకు చీర మరియు సారె సమర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షుడు అడబాల వెంకటేశ్వరరావు స్వగృహంలో లక్ష్మీదేవి మీడియాతో మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు అఖండ మెజారిటీతో తన మావయ్య జ్యోతుల నెహ్రూను ఎమ్మెల్యేగా గెలిపించిన సందర్భంగా తాను ఎన్నికల్లో మొక్కుకున్న మొక్కులు చెల్లించుకుంటున్నానన్నారు. ఇప్పటికే గోకవరం, గండేపల్లి మండలాల్లో ఆలయాలను సందర్శించానని జగ్గంపేట మండల గ్రామాల్లో ఆలయాలను దర్శించుకుంటున్నానన్నారు.

# అంబేద్కర్ విగ్రహంపై దాడి చేసిన వారిని సిబిఐ ఎంక్వయిరీ చేసి దోషులను వెంటనే శిక్షించాలి:- సాదే నరేంద్ర బాబు



కాకినాడ జిల్లా, గండేపల్లి,**ఆగస్టు 10 జనం రిపోర్టర్ :** కాకినాడ జిల్లా గండేపల్లి మండలం ఉప్పలపాడు గ్రామంలో ఉన్నటువంటి అంబేద్కర్ విగ్రహానికి జై భీమ్ యువజన సేవ సంఘం ఆధ్వర్యంలో నివాళులర్పించి లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ జగ్గంపేట ఇంచార్జ్ సాదే నరేంద్ర మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి దళితుల ఆత్మ గౌరవంగా విజయవాడ నడిబొడ్డున ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ప్రపంచంలోఎక్కడా లేనిటి విధంగా 125 అడుగుల విగ్రహాన్ని విజయవాడ నడిబొడ్డున ఆవిష్కరించడం జరిగింది. దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బ తీయడానికి అధికారపాక్షం ఏదైతే ఉందో రాత్రి సమయంలో కరెంటు తీసివేసి స్మృతి వనంలో ఉన్నటువంటి పేర్లు తొలగించి అంబేద్కర్ విగ్రహం మీద రాళ్లు దాడి చేయడం జరిగింది. చాలా నీచమైన పనిగా భావిస్తూ ఎవరైతే దోషులు ఉన్నారో వారిని అధికార పక్షంలో ఉన్న ప్రభుత్వం వెంటనే సిబిఐ ఎంక్వైరీ వేసి దోషులను పట్టుకుని ఉరిశిక్ష వేసేదాకా దళితుల ఆత్మగౌరవం చల్లారదని ఆయన తెలియజేశారు. భారతదేశంలో రాజ్యాంగం అనేది అమలవుతుందా లేదా అని ఆయన వ్యక్తం చేశారు. రాజ్యాంగం అనేది ఉంటే రాజ్యాంగం రచించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి ఇలాంటి అవమానం జరగదని ఆయన తెలియజేశారు. భారత రాజ్యాంగ నిర్మాత అయిన విగ్రహానికి స్వేచ్ఛ లేనప్పుడు మన దళితులు గుండెలు చేతుల్లో పెట్టుకుని జీవించాలని తెలియజేశారు. మన రాష్ట్రంలో భారత రాజ్యాంగం కంటే రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తుందని వాపోయారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ యూత్ సభ్యుడు తలారి రాజ్ కుమార్ మాట్లాడుతూ భారతదేశంలో అత్యున్నతమైన రాజ్యాంగ నిర్మించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కి ఇలాంటి సంఘటన జరగడం హేయమైన చర్యని శాంతి భద్రత లు ఏమయ్యాని అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ యువజన సేవా సంఘం సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రామ్ రెడ్డి ని పరామర్శించిన ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు



హసన్ పర్తి మండలం **ఆగస్టు 10 జనం రిపోర్టర్ :** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 65వ డివిజన్ లోని దేవన్నపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయ్యాల రాంరెడ్డి,తండ్రి వెంకట్ రెడ్డి మరణించగా నేడు వారి నివాసానికి వెళ్లి భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ఎమ్మెల్యే వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తంగెళ్ళపల్లి తిరుపతి, మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, పాక్స్ చైర్మన్ బిల్లా ఉదయ్ రెడ్డి, విష్ణు, పోలేపాక అశోక్, ఆడేపు వీరస్వామి,రామంచ ఐలయ్య, యూత్ నాయకులు ఆవుల పవన్ కళ్యాణ్,నందిపాక భాస్కర్, గ్రామ పార్టీ అధ్యక్షుడు మల్లేశం,తో మండల, గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# భక్తులకు పెద్ద ఎత్తున అన్న ప్రసాదం



నందలూరు, **ఆగస్టు 10 జనం రిపోర్టర్ :** మండలంలోని నాగిరెడ్డిపల్లె మేజర్ గ్రామపంచాయతీ అరవపల్లి గ్రామంలో వెలిసిన శ్రీ ముత్తు మారమ్మ జాతర మహెూత్సవాలలో భాగంగా శనివారం పెద్ద ఎత్తున అన్న ప్రసాదం కార్యక్రమం నిర్వహించారు. నీలి పల్లె గ్రామానికి చెందిన ఉప్పు శెట్టి ఆదినారాయణ, లక్ష్మీదేవి, ఉప్పు శెట్టి సుధీర్ కుమార్,ఉప్పుశెట్టి పృథ్వీరాజ్ ల ఆధ్వర్యంలో దాదాపు 1500 మందికి రుచికరమైన భోజనాన్ని అందజేశారు. ముందుగా ఆలయంలో నిర్వహించిన కుంకుమ పూజ కార్యక్రమంలో మహిళ భక్తులు భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డిపల్లె మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ సూర్యనారాయణ, టిడిపి నాయకులు మోడపోతుల రాము, లైన్ మెన్ శ్రీరామ్ కిరణ్ కుమార్, లయన్స్ కుర్ర మణి యాదవ్, గురు ప్రసాద్, కానకుర్తి వెంకటయ్య, సునీల్ రెడ్డి, ధన, గండికోట కృష్ణ పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## పాటూరు హై స్కూల్ కు జిరాక్స్ స్కానర్ మిషన్ వితరణ



నందలూరు,**ఆగస్టు 10 జనం రిపోర్టర్ :** మండలంలోని పాటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు అదే పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ గా పనిచేసి పదవీ విరమణ పొందిన కె. వీరారెడ్డి జిరాక్స్ స్కానర్ మిషన్ వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా శనివారం దాత మాట్లాడుతూ ఇదే పాఠశాలలో దాదాపు 8 సంవత్సరాలు ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించమన్నారు. పాఠశాలలో స్థానిక ఉపాధ్యాయులతో పాటు ప్రజలు, విద్యార్థులు పాఠశాల అభివృద్ధికి ఎంతో సహకరించారని, తన వంతు తానుగా విద్యార్థులకు, పాఠశాలకు ఉపయోగకరమైన జిరాక్స్ స్కానర్ మిషన్ ను అందజేయడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాధవిలత ,ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు, విద్యార్థులు, కృతజ్ఞతలు తెలియజేశారు.

## రాజీలేని పోరాటాలు యుటిఎఫ్ కే సాధ్యం

### ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో యుటిఎఫ్ నాయకులు



నందలూరు, **ఆగస్టు 10 జనం రిపోర్టర్ :** సమస్యల పరిష్కారానికి రాజీలేని సమరశీల పోరాటాలు యుటిఎఫ్ కే సాధ్యమని నందలూరు యుటిఎఫ్ సీనియర్ నాయకులు షేక్ రౌఫ్ బాషు,మస్తాన్ రెడ్డి,శామ్యూల్, శివవర ప్రసాద్ పేర్కొన్నారు. శనివారం ఉదయం యుటిఎఫ్ స్వర్ణోత్సవ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని స్థానిక నందలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద యుటిఎఫ్ పతాకాన్ని యూటీఎఫ్ మండల శాఖ అధ్యక్షుడు ముక్కర హరినాథ్, కార్యదర్శులు కృపానందం, సుధాకర్ ఆవిష్కరించారు. ఈ సందర్బంగా నాయకులు మాట్లాడుతూ యుటిఎఫ్ నాటినుండి నేటి వరకు విద్యారంగ, ఉపాధ్యాయుల సమస్యలపై రాజీలేని సమరశీల పోరాటాలను నిర్వహిస్తున్నదన్నారు. ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణే ధ్యేయంగా, ఉపాధ్యాయుల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నదన్నారు. గడిచిన 50 ఏళ్లలో విద్యారంగానికి, ఉపాధ్యాయులకు ఎన్నో హక్కులను, సౌకర్యాలను సాధించిపెట్టిన ఘనత ఒక్క యుటిఎఫ్ కే దక్కుతుందన్నారు. అధ్యయనం, అధ్యాపనం, సామాజిక స్పృహ అనే లక్ష్యాలతో పని చేస్తున్న యుటిఎఫ్ కేవలం ఉపాధ్యాయుల సమస్యలకే పరిమితం కాకుండా పలు సామాజిక కార్యక్రమాల్లో సైతం పాలు పంచుకుందన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ కమిటీ సభ్యులు ఐజయ్య,ఇమామ్ భాష, ఆనంద్, నారాయణ, రెడ్డన్న తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ రేషన్ కార్డులు..!!

-గ్రామీణ పట్టణ అర్హులపై విధి విధానాలు..!!

-పరిశీలిస్తున్న మంత్రివర్గ ఉప సంఘం కమిటీ చైర్మన్ మంత్రిఉత్తంకుమార్ రెడ్డి..!!



వికారాబాద్ జిల్లా **ఆగస్టు 10 జనం రిపోర్టర్ :** రాష్ట్రంలోని అర్హులందరికీ తెల్లరేషన్ కార్డులు మంజూరు చేయాలని గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో అర్హుల వార్షిక ఆదాయం రూ. లక్షన్నరగానూ, మాగాణి 3.50 ఎకరాలు, చెలక 7.5 ఎకరాలుగా ఉండాలని నిర్ణయించారు. పట్టణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం రూ. 2 లక్షలు ఉండాలని సూచించారు. పాత కార్డుల స్థానంలో కొత్తకార్డులు ఇవ్వాలని, అది కూడా స్వైపింగ్ మోడల్లో ఉండాలని నిర్ణయం తీసుకున్నారు. తెల్లరేషన్ కార్డుల మంజూరుపై త్వరలోనే విధి విధానాలను ఖరారు చేయాలని, ఈ ప్రక్రియలో రాజకీయాలకు అతీతంగా ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని నిర్ణయించారు. అలాగే సక్సెనా కమిటీ సిఫారసులను పరిశీలించాలని, ఒక కుటుంబానికి ఒకే తెల్లరేషన్ కార్డు ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇతర రాష్ట్రాల్లో రేషన్ కార్డు ఉంటే ఇక్కడ తీసివేయాలని కేబినెట్ సబ్ కమిటీ సభ్యులు నిర్ణయం తీసుకున్నారు.

## జోస్ అలుక్కాస్ జ్యువెలరీ షోరూంలో

## 60 వ వార్షికోత్సవ సంబరాలు...

-కేక్ కట్ చేసి ప్రారంభించిన నగర మేయర్ దండు నీతూ కిరణ

-జోస్ అలుక్కాస్ సామాజిక సేవలు అభినందనీయం...

-బ్రోచర్ ఆవిష్కరించిన నగర మేయర్



నిజామాబాద్ **ఆగస్టు 10 జనం రిపోర్టర్ :** జోస్ అలుక్కాస్ జువెలరీ షోరూం అధునాతన డిజైన్ లో బంగారు, వజ్రాభరణాలను అందుబాటులో ఉంచుతూ వినియోగదారుల అభిమానాన్ని చూరగోనడం అభినందనీయమని నగర మేయర్ దండు నీతూ కిరణ్ అన్నారు శనివారం జోస్ అలుక్కాస్ 60 వ వార్షికోత్సవ వేడుకల ప్రారంభ కార్యక్రమం షోరూం ఆవరణలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన నగర మేయర్ దండు నీతూ కిరణ్ కేక్ కట్ చేసి సంబురాలను ప్రారంభించారు. మేయర్ చేతుల మీద బ్రోచర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జోస్ అలుక్కాస్ ఆభరణాల రంగంలో 60 వసంతాలు పూర్తి చేసుకోవడం గొప్ప విషయం అన్నారు. వినియోగదారులకు నాణ్యమైన ఆభరణాలను అందించడంతోనే ప్రజల మన్ననలు పొందారని కొనియాడారు. ఆభరణాల వ్యాపారం తో పాటు సామాజిక సేవ కార్యక్రమాలు చేపట్టడం హర్షణీమన్నారు. సి ఎస్ ఆర్ ఫండ్ ద్వారా పాఠశాలకు డిజిటల్ పాఠాలు బోధించడానికి వీలుగా టీవీలు ఫర్నిచర్ అందజేశారని వివరించారు. ఆరు వారాల పాటు వినియోగదారులకు లక్కీ డ్రా ద్వారా బహుమతులు అందజేయడానికి ఏర్పాట్లు చేశారన్నారు. ఆరు కోట్ల రూపాయల బహుమతులు ఆరు వారాలపాటు అందించనున్నారని తెలిపారు. ప్రతివారం లక్కీ డ్రా ద్వారా విజేతలకు గృహోపకరణాలు బహుమతులుగా అందించడానికి అందుబాటులో ఉంచారన్నారు. ప్రతి కొనుగోలు పై బహుమతులు అందజేస్తున్నారని తెలిపారు. మెగా బంపర్ బహుమతులు గా ఆరు కార్లు అందజేస్తున్నారని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ ధనీష్, ఫ్లోర్ మేనేజర్ సిబ్బంది, వినియోగదారులు తదితరులు పాల్గొన్నారు

## శాంతి భద్రతల పరిరక్షణ లక్ష్యం: ఎస్ఐ యం.వెంకటేశ్వర్లు

వేటపాలెం,**ఆగస్టు 10 జనం రిపోర్టర్ :** శాంతి భద్రతల పరిరక్షణ తన లక్ష్యంగా, ప్రజలకు ఫ్రెండ్లీ పోలిసింగ్ సేవలు అందించటమే ధ్యేయంగా కృషి చేస్తానని వేటపాలెం నూతన ఎస్.ఐ.గా బాధ్యతలు స్వీకరించిన యం. వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. శనివారం వేటపాలెం నూతన ఎస్సైగా ఎం. వెంకటేశ్వర్లు పదవీ బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు ఎస్సైగా విధులు నిర్వహించిన జి సురేష్ ఇంకొల్లుకు బదిలీ అయ్యారు. నూతన ఎస్ ఐ.వెంకటేశ్వర్లుకు స్టేషన్ సిబ్బంది సాదర స్వాగతం పలికి, పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్.ఐ. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వేటపాలెం పరిధిలో అసాంఘికశక్తుల ఆటకట్టించి, నేరాలు జరగకుండా తగిన చర్యలు చేపడతానన్నారు.




## మున్సిపాలిటీ అంటేనే అవినీతికి

## కేరఫ్ అడ్డాగా మారిందని



నిజామాబాద్ **ఆగస్టు 10 జనం రిపోర్టర్ :** మున్సిపాల్ అధికారిపై జరిగిన ఏసీబీ దాడుల పైన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ స్పందిస్తూ ఇందూర్ మున్సిపాలిటీ అంటేనే అవినీతికి కేరఫ్ అడ్డాగా మారిందని తను గెలిచినప్పటి నుండి ఇదే విషయం పై పలుమార్లు హెచ్చరించడం జరిగిందని నిన్న శుక్రవారం రోజున ఓ అధికారి ఇంట్లో జరిగిన ఏసీబీ దాడుల్లో 6 కోట్లకు పైగా నగదు, పెద్దమొత్తంలో బంగారు ఆభరణాలు,విలువైన ఆస్తుల దస్తవేజులు దొరకడమే ఇందుకు నిదర్శనం అని,మునిసిపల్ వివిధ శాఖల్లో అవినీతి తిమింగిలాలు ఇంకా ఉన్నాయని మునిసిపల్ అవినీతి ప్రక్షాళన ఇంకా జరగాల్సిన అవసరం ఉందని ఈ అవినీతి పరులైన అధికారులు ఉన్నంత కాలం సామాన్యులకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందని ద్రాక్షల మిగిలిపోతాయాని మునిసిపల్ కమీషనర్, జిల్లా కలెక్టర్ గారు క్రిందిస్థాయి అధికారులపైన శాఖల పైన ఎప్పటికప్పుడు న్యాయ సమీక్షా నిర్వహించుకొని ప్రజలకు న్యాయభద్దమైన పాలన అందించాలని అలాగే ఇందూర్ నగర ప్రజల నుండి దోచుకున్న ప్రతి పైసా ఇందూర్ నగర అభివృద్ధికే ఖర్చుపెట్టాలని ఆ సొమ్ముపై ఇందూర్ నగర ప్రజలకే హక్కు ఉంటుందని ఏసీబీ అధికారులు రికవరీ చేసిన అక్రమ ఆస్తులు తిరిగి మునిసిపల్ ఖాతాలో జమచేసి అభివృద్ధికి ఖర్చు చేయాలనీ డిమాండ్ చేసారు.

## ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా

## తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారిణి



నిజామాబాద్ **ఆగస్టు 10 జనం రిపోర్టర్ :** నిజామాబాద్ రూరల్ మండల్ పరిధిలోని తిరుమన్ పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ రాజశ్రీ మేడం గారు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిబ్బంది సమయం పాలన పాటిస్తూ రోగులకు వైద్య సేవలు అందించాలని కోరారు. ఈ సందర్భంగా హాజరు పట్టికను పరిశీలించారు. విధుల్లో ఉన్న ఎం.ఎల్.హెచ్.పి అఖిల్ గారికి అంటువ్యాధుల నియంత్రణ, జాతియ ఆరోగ్య కార్యక్రమాల అమలు ,తదితర అంశాలపై సూచనలు ఇచ్చారు. పి హెచ్ సి ని, పి హెచ్ సి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సీజనల్ వ్యాధులకు సరిపడా మందులను అందుబాటులో ఉంచాలని, స్వచ్ఛ దనం పచ్చదనం లో భాగంగా ఆరోగ్య కేంద్ర పరిధిలో మొక్కలు నాటాలన్నారు. ఆరోగ్య కేంద్రం సిబ్బంది నియామకం కై ఉన్నతాధికారులతో చర్చిస్తానని తెలియజేశారు.జిల్లాలోని ఆరోగ్య కేంద్రాలు అన్నింటిలో వారికి కేటాయించిన టార్గెట్ కనుగుణంగా హరితహారాన్ని నిర్వహించి మొక్కలు నాటాలనీ తెలియజేశారు. జిల్లా వ్యాప్తంగా వైద్య సిబ్బంది ఎవరు కూడా విధుల పట్ల అశ్రద్ధ వహించరాదని ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ ఆరోగ్య సేవలను సకాలంలో అందించాలని ఎక్కడ అంటు వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్త పడాలన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏవో చందర్, ఎమ్మెల్ హెచ్ పి అఖిల్, హెచ్ ఈ ఓ నాగరాజు, సూపర్వైజర్ మధుకర్, ఆశా కార్యకర్త పాల్గొన్నారు.

## మాజీ మంత్రి కేటీఆర్ జైలుకెళ్లడం పక్కా:

## కేంద్ర మంత్రి బండి సంజయ్..!!



వికారాబాద్ జిల్లా **ఆగస్టు 10 జనం రిపోర్టర్ :** బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను రేవంత్ రెడ్డి జైల్లో వేస్తారనే నమ్మకం ఉందని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. శనివారం హైద్రాబాద్ బీజేపీకార్యాలయంలో ఆయన మీడియాతో చిట్ చాట్ చేశారు. ఇతర పార్టీలను చీల్చి ప్రయోజనం పొందా లనే ఉద్దేశ్యం తమకు లేదని ఆయన చెప్పారు. కవితకు బెయిల్ విషయం బీజేపీకి ఏం సంబంధమని ఆయన ప్రశ్నించారు. బీఆర్ ఎస్ సర్కార్ అధికారంలో ఉన్న సమయంలో తనతో పాటు అనేక మంది బీజేపీ కార్యకర్తలను హింసించా రన్నారు.

## నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని

### వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఐఏఎస్..!!



వికారాబాద్ **ఆగస్టు 10 జనం రిపోర్టర్ :** శనివారం వన మహొత్సవం కార్యక్రమం లో భాగంగా మున్సిపల్ పరిధిలోని 14వ వార్డు, 23 వ వార్డు లలో గల పార్కులలో మున్సిపల్ చైర్మన్ మంజుల రమేష్ లతో కలిసి మొక్కలు నాటి నీళ్లు పోశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మానవ మనుగడ కు మొక్కలే ఆధారమని, సకాలంలో వర్షాలు కురిసేందుకు చెట్లు దోహద పడతాయని, పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని అన్నారు.పార్కుల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మున్సిపల్ పార్కుల అభివృద్ధితోపాటు ప్రజలకు ఉపయోగ పడే వాకింగ్ ట్రాక్ లను ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా కమిషనర్ ను కలెక్టర్ ఆదేశించారు. పార్కుల్లో యోగ బెడ్స్ ను, పిల్లలు ఆడుకునేందుకు వీలుగా వివిధ పరికరాలను



ఏర్పాటు చేయాలనీ కలెక్టర్ తెలిపారు. వార్డులవారీగా పారిశుద్ధ కార్యక్రమాలను చేపట్టి పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. 23 వ వార్డు చిన్నారుల తో పార్క్ లో మీకు ఎలాంటి ఆట వస్తువులు కావాలని పిల్లలతో ముచ్చటించారు. మున్సిపల్ సిబ్బంది మరియు డి ఆర్ డి ఎ, ఆర్ పి లతో మాట్లాడి వారికి ఉన్న సమస్య లను వివరాలు అడిగి తెలుసు కున్నారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రమేష్, కమిషనర్ జాకీర్ అహ్మద్, మున్సిపల్ మెప్మా అధికారి.రవి కుమార్, కౌన్సిలర్లు , రామస్వామి, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హత్య కేసులో ఇద్దరు అరెస్ట్.



పొన్నూరు **ఆగస్టు 10 జనం రిపోర్టర్ :** పొన్నూరు పట్టణం మూడవ వార్డు ఎరుకులవాడకు చెందిన పిట్ట నాగేంద్ర కుమార్,హిమబిందు(20)కు 2020లో వివాహం అప్పటినుంచి నాగేంద్ర కుమార్ అనుమానం పెంచుకొని ఆమెకు ఉన్న ఇంటి పట్టా అమ్మి 3 లక్షలు అప్పు తీర్చమని తరచు వేధించేవాడు. ఈ నెల5వ తేదీన తల్లి రమాదేవి సహాయంతో కత్తి తీసుకొని పొడిచి తీవ్రంగా గాయపరిచాడు. గుంటూరు జిజిహెచ్ లో చికిత్స పొందుతూ మృతి చెందింది. తెనాలి డిఎస్పి జనార్దన్ రావు ఆదేశాల మేరకు పట్టణ సీఐ భాస్కర్ విచారించి శనివారం నాగేంద్ర కుమార్ తో పాటు అతని తల్లి రమాదేవిని అరెస్ట్ చేశారు.

## ఎన్.డి.ఆర్.ఎఫ్.కమాండెంట్ గా వేటపాలెం వాసి




వేటపాలెం,**ఆగస్టు 10 జనం రిపోర్టర్ :** మూడు రాష్ట్రాలను పర్యవేక్షించే విజయవాడ కేంద్ర కార్యాలయ ఎన్.డి.ఆర్.ఎఫ్. కమాండెంట్ గా, వేటపాలెం మండలవాసి బాధ్యతలు స్వీకరించటం గర్వంగా ఉందని పట్టభద్రుల సంఘ అధ్యక్షులు ప్రత్తి వెంకట సుబ్బారావు హర్షం వ్యక్తం చేశారు. పట్టభద్రుల సంఘం ఆధ్వర్యంలో మండలంలోని పందిళ్ళపల్లి వాసి ఊటుకూరి వెంకట నాగ ప్రసన్న కుమార్, నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫో ర్స్(ఎన్.డి.ఆర్.ఎఫ్.), విజయవాడ కేంద్ర కమాండెంట్ గా, బా ధ్యతలు స్వీకరించిన సందర్భంగా, పట్టభద్రులసంఘ ప్రతినిధులు వారిని కలిసి అభినందించారు. ఈ సందర్భంగా ఊటుకూరి వెంకట నాగ ప్రసన్న కుమార్ మాట్లాడుతూ, గుజరాత్, రాజస్థాన్ రాష్ట్రాలలో,నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ కమాండెంట్ గా చేసి, నేడు స్వరాష్ట్రంలోని విజయవాడ ప్రధాన కార్యాలయంలో, కమాండెంట్ గా బాధ్యతలు స్వీకరించడం ఆనందంగా ఉందన్నారు. ఈ సంద ర్భంగా పట్టభద్రుల సంఘం అధ్యక్షులు ప్రత్తి వెంకట సుబ్బా రావు మాట్లాడుతూ విపత్కర పరిస్థితుల నుండి ప్రజలను కాపాడి, ప్రధానమంత్రి మోడీ మన్నన పొంది, అనేక అవార్డులతో పాటు, రాష్ట్రపతి నుండి ఉత్తమ సేవా అవార్డు పొందటం ప్రశంస నీయమన్నారు. జాతీయ విపత్తుల విభాగం ద్వారా, ఇంకా ఎంతో సేవలను అందించి, ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పట్టభద్రుల సంఘం సహాయ కార్యదర్శి చుండూరి నాగాంజ నేయులు, ఊటుకూరి శ్రీమన్నా రాయణ, ఊటుకూరి సుబ్బారా వు, మంచికంటి వెంకటేశ్వర్లు, క్రేన్ సత్యం తదితరులు పాల్గొ న్నారు.


## సిఐటియు ఆధ్వర్యంలో రామగుండం పట్టణంలో

## కేరళ వరద సహాయ నిధి వసూలు....




రామగుండం **ఆగస్టు 10 జనం రిపోర్టర్ :** సిఐటియు రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా కేరళ రాష్ట్రంలో కొండ చరియలు విరిగిపడి వరద భీభత్సం మూలంగా ఆస్తి, ప్రాణ నష్టం జరిగిన వైనాట్ ప్రజానీకానికి సహాయం అందించడం లో భాగంగా రామగుండం పట్టణంలో రు.-1319/- విరాళాలు సేకరించడం జరిగింది. సేకరించిన ఈ డబ్బును జిల్లా కమిటీ నుండి రాష్ట్ర కమిటీ ద్వారా కేరళ ముఖ్యమంత్రి సహాయ నిధికి పంపించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి ఎం రామాచారి, సిఐటియు ఎన్టిపిసి రామగుండం ఏరియా కమిటీ, కన్వీనర్, గీట్ల లక్ష్మారెడ్డి,, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు వై. సత్యనారాయణ,హమాలీ సంఘం నాయకులు మామిడి సతీష్, మార్త పోచం, కీర్తి వెంకటేశ్, మాద నర్సింగ్, రాములు, పాల్గొన్నారు.

## తెలంగాణలో కొత్త తెల్ల రేషన్ కార్డులకు అర్హతలివే!






తెలంగాణలో అర్హులందరికీ రేషన్ కార్డులు ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తులు ముమ్మరం చేసింది. రాష్ట్రంలో నూతన తెల్ల రేషన్ కార్డులు పొందేందుకు అర్హతలపై మంత్రివర్గ ఉపసంఘం చర్చించింది. కేబినెట్ సబ్ కమిటీ చైర్మన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి, సభ్యులు దామోదర రాజనర్సింహా, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమావేశమై రేషన్ కార్డుల జారీకి అర్హతలు, విధివిధానాలపై కసరత్తు చేశారు. ఇప్పటికే ఉన్న వారితో పాటు, అర్హులకు కొత్తగా తెల్లరేషన్ కార్డులు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. తెల్లరేషన్ కార్డుల జారీకి గరిష్ఠ వార్షికాదాయం, భూమి పరిమితిపై పౌర సరఫరాల శాఖ ప్రతిపాదనలపై కేబినెట్ సబ్ కమిటీ చర్చించింది. గ్రామాల్లో రూ.లక్షన్నర, పట్టణాల్లో రూ.2 లక్షల గరిష్ఠ వార్షికాదాయంగా ప్రతిపాదించింది. గ్రామాల్లో మూడున్నర ఎకరాల మాగాణి, ఏడున్నర ఎకరాల చెలకగా గరిష్ట భూపరిమితిగా ప్రతిపాదించిన పౌరసరఫరాల శాఖ.. పట్టణాల్లో భూమితో సంబంధం లేకుండా వార్షికాదాయన్ని మాత్రమే పరిగణనలో తీసుకోవాలని స్పష్టం చేసింది. అర్హతలు, విధివిధానాలపై అన్ని రాజకీయ పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధుల సలహాలు తీసుకోవాలని మంత్రివర్గ ఉపసంఘం నిర్ణయించింది. రెండు రాష్ట్రాల్లో తెల్ల రేషన్ కార్డులు ఉన్న వారికి, ఏదో ఒక చోట ఉండేలా నిర్ణయించుకునేందుకు ఆప్షన్ ఇవ్వాలని పేర్కొంది. కేంద్ర ప్రభుత్వం నియమించిన సక్సేనా కమిటీ సిఫార్సులను పరిగణనలోకి తీసుకుంటామని మంత్రి ఉత్తమ్ కుమార్ చెప్పారు. ఇతర రాష్ట్రాల్లో తెల్లరేషన్ కార్డుల జారీపై అధికారులు అధ్యయనం చేశామని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో 89 లక్షల 96 వేల రేషన్ కార్డులు ఉండగా, సుమారు పది లక్షల దరఖాస్తులు కొత్తగా వచ్చాయని మంత్రి చెప్పారు. అర్హతలు, విధివిధానాలపై సూచనలు స్వీకరించిన తర్వాత మరోసారి సమావేశమై ఖరారు చేయాలని మంత్రివర్గ ఉపసంఘం నిర్ణయించింది. అర్హులందరికీ కొత్త రేషన్ కార్డులు ఇస్తామని పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న వారెవరూ అవకాశం కోల్పోకుండా లోతైన అధ్యయనం చేస్తామని మంత్రి ఉత్తమ్ చెప్పారు.

## శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ

## తహశీల్దార్ ఆఫీసులో భారీ స్కామ్

-దొంగ బిల్లులు పెట్టి దోచేసిన వైనం

-లోకాయుక్త లో ఫిర్యాదు చేసిన సమాచార హక్కుల సంఘం రాష్ట్ర కార్యదర్శి నాయక్




హిందూపురం (భారత్ న్యూస్)శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గనికి సంబందించిన ఎన్నికల ఖర్చుల నిమిత్తం విడుదల అయిన డబ్బులో జరిగిన అవినీతి పై పట్టణానికి చెందిన రాష్ట్ర సమాచార హక్కుల చట్టం రాష్ట్ర కార్యదర్శి రామచంద్ర నాయక్ లోకాయుక్త కోర్టు కు ఫిర్యాదు చేసారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2024 సాధారణ ఎన్నికల ఖర్చుల నిమిత్తం పెనుకొండ నియోజకవర్గానికి కోటి రూపాయల పైనే విడుదల అయ్యాయని అందులో కేవలం 50 లక్షల వరకే ఖర్చు చేసారని కానీ రికార్డు పరంగా మొత్తం డబ్బు ఖర్చు చేసినట్టు చూపుతున్నారని ఏదైతే ఖర్చు చేశారు అని చెపుతున్న డబ్బులు కూడా సగానికి పైగా దొంగ బిల్లులు ఉన్నాయని కొన్నింటిలో జిఎస్టీ లేకుండా లక్ష యాభై వేల కు పైగా కొనుగోళ్లు చేసారని కిలో కంది బ్యాల్లు 800-/ రూపాయలకు కొన్న ఘనత పెనుకొండ తహసీల్దార్ కార్యాలయం వారికే చెల్లుతుందన్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే ఉన్న బిల్లులు మొత్తం ఫేక్ బిల్లులే అని ఇదే విషయాన్ని లోకాయుక్త న్యాయస్థానాం వారికి తగిన సాక్షాల తో ఫిర్యాదు చేసినట్టు వారు తెలిపారు.

## టైం చూసి దెబ్బ కొట్టిన ఏపీ మాజీ సీఎం జగన్..



వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డి తీసుకున్న స్టాండ్ ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. పార్లమెంట్ వేదికగా ఆయన కీలక నిర్ణయం తీసుకున్నారు.. వక్ఫ్ చట్టం సవరణను వైసిపి తీవ్రంగా వ్యతిరేకించింది. తెలుగుదేశం పార్టీ ఈ బిల్లుకు మద్దతు ప్రకటించింది.. ఈ సవరణ బిల్లు మీద ఎలాంటి కసరత్తు చేయకుండానే బిజెపి లోక్సభలో ప్రవేశపెట్టిందట.. కనీసం తటస్థ పార్టీల సైతం సంప్రదించలేదు. మహారాష్ట్ర హర్యానా అసెంబ్లీలకు ఈ ఏడాది జరగాల్సిన ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని కేంద్రం వక్ఫ్ చట్టం సవరణ బిల్లును లోక్సభలో ప్రవేశపెట్టింది.. తటస్థ పార్టీలు కూడా ఈ సవరణ బిల్లుకు మద్దతు ప్రకటిస్తాయని బిజెపి భావించింది.. అయితే వైఎస్ఆర్ కాంగ్రెస్ ఎపాత మద్యం బ్రాండ్లు, ధరల పై ఏపీ ప్రభుత్వం తాజా నిర్ణయం..!!

## మోడీ వయనాడ్ పర్యటనకు వచ్చారు.



వయనాడ్: భారీ వరదలతో కొండచరియలు జారిపడి విధ్వంసానికి గురైన కేరళలోని వయనాడ్లో ప్రధాని నరేంద్ర మోడీ పర్యటించారు. శనివారం ఉదయం 11 గంటలకు కన్నూర్ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్న ప్రధాని మోడీకి.. కేరళ గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్, ముఖ్యమంత్రి పినరయి విజయన్ స్వాగతం పలికారు. అనంతరం వీరంతా వాయుసేనకు చెందిన హెలికాప్టర్లో వయనాడ్కు చేరుకున్నారు. ఆ మార్గంలోనే కొండచరియలు విరిగిపడిన ముండక్కై, చురాల్మల తదితర ప్రాంతాల్లో ప్రధాని ఏరియల్ సర్వే చేశారు. ప్రధాని వెంట కేంద్రమంత్రి సురేశ్ గోపి కూడా ఉన్నారు. ఏరియల్ సర్వే అనంతరం ప్రధాని మోడీ కాల్?పెట్టలో పర్యటించారు. అక్కడి నుంచి రోడ్డు మార్గంలో కొండచరియలు విరిగిపడిన ప్రాంతాల్లో మోడీ పర్యటించారు. ఆ తర్వాత సహాయక చర్యల్లో పాల్గొన్న రెస్క్యూ సిబ్బందితో మోడీ భేటీ అయ్యారు. అనంతరం వయనాడ్లోని పలు సహాయ శిబిరాలు, ఆసుపత్రులను ప్రధాని మోడీ సందర్శించారు. వయనాడు బాధితులను, క్షతగాత్రులను పరామర్శించారు. ఆ తర్వాత అధికారులతో మోడీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొండచరియలు విరిగిపడిన ఘటన గురించి, కొనసాగుతున్న సహాయక చర్యల గురించి ఆయనకు అధికారులు వివరించారు. గత నెల (జులై) 29-30 తేదీల్లో జరిగిన ఈ భారీ ప్రకృతి విపత్తులో కనీసం 300 మందికిపైగా ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు వెల్లడించారు. వందల మంది గాయపడగా, వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. భారీ వరదలు, కొండచరియలు విరిగిపడటంతో వందలాది ఇళ్లు నేలమట్టమవడంతో వేలాది మంది నిరాశ్రయలయ్యారు. కాగా, విపత్తు బాధిత ప్రాంతాల్లో పునరావాసం, సహాయక చర్యల కోసం కేరళ ప్రభుత్వం రూ.2,000 కోట్లను సాయంగా కోరింది. ఈ సమయంలోనే మోడీ వయనాడ్ పర్యటనకు వచ్చారు. ప్రభావిత ప్రాంతాలను పరిశీలించడంతోపాటు బాధితులను పరామర్శించి భరోసా ఇచ్చారు

## మాల్దీవుల అధ్యక్షుడితో కేంద్రమంత్రి జైశంకర్ భేటీ



హైదరాబాద్: భారత విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జైశంకర్ శనివారం మాల్దీవుల అధ్యక్షుడు మొహమ్మద్ ముయిజ్జుతో భేటీ అయ్యారు. మూడు రోజుల పర్యటన నిమిత్తం జైశంకర్ నిన్న మాల్దీవులకు వెళ్లారు. తన పర్యటనలో రెండో రోజైన శనివారం ఆ దేశ అధ్యక్షుడితో సమావేశమయ్యారు. వీరిద్దరు పలు అంశాలపై చర్చించుకున్నారు. ఇరుదేశాల మధ్య సత్సంబంధాలపై చర్చించినట్లుగా తెలుస్తోంది. రేపటి వరకు మాల్దీవుల్లోనే ఉండనున్న జైశంకర్ ద్వైపాక్షిక అంశాలపై చర్చించనున్నారు. జైశంకర్ చివరిసారి 2023 జనవరిలో ఆ దేశంలో పర్యటించారు. ఆ తర్వాత ముయిజ్జు ఈ ఏడాది జూన్లో మన దేశంలో పర్యటించారు. మాల్దీవుల ప్రధానితో భేటీకి సంబంధించిన ఫొటోను జైశంకర్ ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. అధ్యక్షుడితో భేటీ కావడం విశేషమన్నారు. భారత ప్రజలు, ఈ ప్రాంత ప్రజల ప్రయోజనాల కోసం భారత్-మాల్దీవుల సంబంధాలను బలోపేతం చేసేందుకు ఇరుదేశాలు కట్టుబడి ఉన్నాయని పేర్కొన్నారు. ముయిజ్జు మాట్లాడుతూ భారత్ తమకు ఎప్పుడూ మిత్రదేశమే అన్నారు. తమకు అవసరం వచ్చినప్పుడల్లా సహాయాన్ని అందిస్తుందని గుర్తు చేసుకున్నారు.

## కేటీఆర్ను రేవంత్ జైల్లో వేస్తారు...

హైదరాబాద్, ఆగస్టు 10: 'కేటీఆర్ను రేవంత్ రెడ్డి జైల్లో వేస్తారనే నమ్మకం ఉంది...కేటీఆర్ చేసిన అరాచకాలు, అవినీతి అందరికీ తెలుసు...నాతో సహా బీజేపీ కార్యకర్తలను కేటీఆర్ హింసించిన, జైల్లో వేసిన తీరును ఎవరూ మర్చిపోలేదు. రేవంత్పై నమ్మకం పోయిన రోజు నుంచి కాంగ్రెస్తో జరగబోయేది యుద్ధమే. కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటైనా బీజేపీ ధాటికి తట్టుకోలేనంతగా యుద్ధం చేస్తాం" అంటూ కేంద్రమంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు.

చాలా కతలే ఉన్నాయ్.. మాధురిపై వాణి సంచలన కామెంట్స్..!

శనివారం మీడియాతో నిర్వహించిన చిట్చాట్లో బండి మాట్లాడుతూ... బీఆర్ఎస్తో బీజేపీ చర్చలు ఫేక్ న్యూస్ అని అన్నారు. బీఆర్ఎస్ అవుట్ డేటెడ్ పార్టీ అంటూ వ్యాఖ్యలు చేశారు. కవిత బెయిల్కు, బీజేపీకి ఏం సంబంధమని ప్రశ్నించారు. సిసోడియాకు బెయిల్ వస్తే... బీజేపీకి సంబంధముందా అని నిలదీశారు. కోర్టు విషయాలను పార్టీతో ముడిపెట్టడం సరికాదన్నారు. నిజాయితీగా పనిచేసే ఐఏఎస్లకు నేటికీ పోస్టింగ్ ఇవ్వడం లేదన్నారు. బీఆర్ఎస్కు కొమ్ముకాసిన ఐఏఎస్లకే మళ్లీ మంచి పోస్టింగులిస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్కు, బీఆర్ఎస్కు తేడా లేకుండా పోయిందన్నారు. అతి తక్కువ టైంలో ప్రజా వ్యతిరేకత చూరగొన్న ఏకైక పార్టీ కాంగ్రెస్సే అని వ్యాఖ్యలు చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ మధ్యే పోటీ అని స్పష్టం చేశారు. పంచాయతీలకు నిధులిచ్చే పరిస్థితి రాష్ట్ర ప్రభుత్వానికి లేదన్నారు. ఏకగ్రీవ పంచాయతీలకు కూడా ప్రోత్సహక నిధులివ్వడం లేదన్నారు. కేంద్ర నిధులతోనే పంచాయతీలు నడుస్తున్నాయన్నారు. మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీ, జడ్పీటీసీలే మా బ్రాండ్ అంబాసిడర్లు అని చెప్పుకొచ్చారు. ఏ పార్టీ గెలిస్తే పంచాయతీలు అభివృద్ధి అవుతాయనే గుండె మీద చేయి వేసుకుని ఆలోచించాలన్నారు. పంచాయతీలకు కేంద్రమే నిధులిస్తోందని హరీష్ రావు ఇప్పటికైనా చెప్పడం శుభ పరిణామమన్నారు. హైదరాబాద్ చుట్టుపక్కల భూములు కొనుగోలు దందా బాధ్యతను కాంగ్రెస్ నేతకు అప్పగించిందన్నారు. తమ్ముడి కోసమే రేవంత్ రెడ్డి అమెరికా వెళ్లారనడం సరికాదన్నారు. రాజకీయాల్లో విమర్శలు చేసేటప్పుడు హుందాగా వ్యవహరించాలని హితవుపలికారు. కాంగ్రెస్లో లుకలుకలు మొదలైనయన్నారు. ఇతర పార్టీలను చీల్చి లాభం పొందాలనే ఆలోచన బీజేపీకి లేదన్నారు. కాంగ్రెస్కు ప్రజలు ఐదేళ్ల తీర్పు ఇచ్చారని.. ఐదేళ్లు అధికారాన్ని ఉంచుకుంటారా? వదులుకుంటారా? అనేది ప్రభుత్వ తీరుపై ఆధారపడి ఉందన్నారు.

వినేశ్ ఫొగట్ అప్పీల్పై నేడే తీర్పు.. రాత్రి 9.30 కోసం భారతావని ఎదురుచూపు

"పాతబస్తీలో రోహింగ్యాలున్న మాట వాస్తవమే కదా... ఆనాడు డిప్యూటీ సీఎం మహమూద్ అలీయే రిబ్బన్ కటింగ్ చేశారు కదా? అసదుద్దీన్ ఒవైసీ.. ఎన్ని వక్ఫ్ బోర్డు భూములను కాపాడారో సమాధానం చెప్పాలి. ఒకచోట ఊరు ఊరంతా వక్ఫ్ బోర్డు భూములేనని చెప్పడం ఎంత వరకు న్యాయం? వక్ఫ్ బోర్డు భూములకు సంబంధించి ఎంత మంది పేద ముస్లింలకు ఇచ్చారో చెప్పగలరా? ప్రైవేట్ భూములు కూడా చాలా చోట్ల వక్ఫ్ బోర్డులో ఉన్నాయి... పూర్తి విచారణ చేస్తే వివరాలు బయటకొస్తాయి. గతంలో వక్ఫ్ బోర్డు భూములను కాంగ్రెస్, ఎంఐఎం నేతలు చాలా చోట్ల కబ్జా చేశారు. వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు ఆమోదం పొందితే... వాస్తవాలన్నీ బయటకు వస్తాయి. నేను అందరి మనిషిని... కొందరు కాదనుకుంటే నేనేం చేయగలను. పార్టీకి, శాసనసభ్యులకు మధ్య గ్యాప్ ఉందనేది సరికాదు. నా పార్లమెంట్ పరిధిలో 80 శాతానికిపైగా ఓట్లు నమోదు చేయించిన పోలింగ్ బూత్ కమిటీలను త్వరలోనే సన్మానిస్తా. రాష్ట్ర అధక్ష మార్పు జాతీయ అధ్యక్షులు నడ్డా చూసుకుంటారు. హైకమాండ్ నిర్ణయమే మాకు శిరోధార్యం" అని బండి సంజయ్ స్పష్టం చేశారు.

## 50 గ్రాములు రూ.850 కోట్లా..
## బిహార్లో కాలిఫోర్నియం స్వాధీనం

అత్యంత విలువైన రేడియో యాక్టివ్ పదార్థం కాలిఫోర్నియం ను బిహార్ లోని గోపాల్ గంజ్ పోలీసులు స్వాధీనం చేసుకొన్నారు. ఈ సందర్భంగా ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేశారు. దాదాపు 50 గ్రాముల బరువున్న ఈ పదార్థం విలువ అంతర్జాతీయ మార్కెట్లో రూ.850 కోట్లకు పైమాటే. ఈ విషయాన్ని జిల్లా ఎస్పీ స్వార్న్ ప్రభాత్ ధ్రువీకరించారు. నిందితులు ఈ పదార్థాన్ని అక్రమ రవాణా చేస్తున్నారని పేర్కొన్నారు. "మా జిల్లా నుంచి విలువైన రేడియో ధార్మిక పదార్థాన్ని అక్రమ రవాణా చేస్తున్నట్లు ఓ టిప్ వచ్చింది. దీంతో మేం బృందాలు సిద్ధం చేశాం. డిస్ట్రిక్ట్ ఇన్వెస్టిగేషన్ యూనిట్ను అప్రమత్తంగా ఉంచాం. స్పెషల్ ఆపరేషన్ గ్రూప్, ఎస్టీఎఫ్ దళాలను రంగంలోకి దించాం. వీరిని ఉత్తరప్రదేశ్-బిహార్ సరిహద్దుల్లో మోహరించాం. ఈ సమయంలో మోటార్ సైకిల్పై వస్తున్న ఇద్దరు వ్యక్తులను తనిఖీ చేయగా.. నాలుగు మొబైల్ ఫోన్లతోపాటు 50 గ్రాముల కాలిఫోర్నియం కూడా బయటపడింది. అంతర్జాతీయ మార్కెట్లో దీని ధర గ్రాము రూ.17 కోట్లు" అని ఎస్పీ ప్రభాత్ వెల్లడించారు. నిందితులను చోటే లాల్ ప్రసాద్, చందన్ గుప్తాగా గుర్తించారు. వీరు ఈ కాలిఫోర్నియంను విక్రయించేందుకు కొన్ని నెలలుగా యత్నిస్తున్నట్లు చెప్పారు.

# 'మురారి' చిత్రానికి ప్రపంచ వ్యాప్తంగా అదిరిపోయే స్పందన లభించింది.




తెలుగు సినిమా పరిశ్రమలో ఎప్పటికప్పుడు సరికొత్త ట్రెండ్లు పుట్టుకొస్తున్నాయి. ఇందులో భాగంగానే ఇటీవలి కాలంలో రీరిలీజ్లు ఎక్కువగా కనిపిస్తున్నాయి. గతంలో వచ్చి సూపర్ హిట్ అయిన చిత్రాలనో, అప్పుడు ప్రేక్షకులు ఆదరించని క్లాసిక్ మూవీలనో ఇప్పుడు మళ్లీ విడుదల చేస్తున్నారు. ఇలా ఇప్పటికే ఎన్నో సినిమాలు రాగా.. వాటికి విశేషమైన స్పందన వచ్చింది. దీంతో ఆయా చిత్రాలకు మంచి కలెక్షన్లు కూడా దక్కాయి. ఈ క్రమంలోనే ఇప్పుడు మహేశ్ బాబు నటించిన 'మురారి' సినిమాను కూడా రీ రిలీజ్ చేశారు. మరి ఈ మూవీ కలెక్షన్లను మీరే చూడండి!

### మహేశ్ బర్త్డేకు మురారి

సూపర్ స్టార్ మహేశ్ బాబు హీరోగా క్రియేటివ్ డైరెక్టర్ కృష్ణ వంశీ రూపొందించిన చిత్రమే 'మురారి'. ఫుల్ లెంగ్త్ ఫ్యామిలీ ఎంటర్టైనర్గా తెరకెక్కిన ఈ సినిమా అదిరిపోయే స్పందనతో భారీ వసూళ్లు సాధించింది. ఇలా ఎన్నో రికార్డులను క్రియేట్ చేసింది. ఈ చిత్రాన్ని మహేశ్ పుట్టినరోజు సందర్భంగా ఆగస్టు 9న రీ రిలీజ్ చేశారు. దీన్ని ఏకంగా 1000 థియేటర్లలో తీసుకు వచ్చారు.

### అంతటా భారీ రెస్పాన్స్

ఇప్పటికే ఎన్నో సినిమాలు రీరిలీజ్ అయ్యాయి. కానీ, 'మురారి' రేంజ్లో దేనికీ హడావిడి కనిపించలేదని చెప్పొచ్చు. అందుకు అనుగుణంగానే ప్రపంచ వ్యాప్తంగా ఈ సినిమాకు రెస్పాన్స్ భారీ స్థాయిలో వచ్చింది. దీంతో ఈ సినిమాకు అనుకున్న దానికంటే ఓపెనింగ్ డేన అత్యధిక కలెక్షన్లు వస్తాయని ట్రేడ్ వర్గాలు వెల్లడించాయి. అందుకు తగ్గట్లే వసూళ్లు భారీగా లభించాయి.

### ఫస్ట్ డే తెలుగు వసూళ్లు

'మురారి' మూవీకి ఆంధ్రా, తెలంగాణలో ఫస్ట్ డే భారీ రెస్పాన్స్ వచ్చింది. ఫలితంగా నైజాంలో రూ. 2.93 కోట్లు, సీడెడ్లో రూ. 32 లక్షలు, ఉత్తరాంధ్రలో రూ. 30 లక్షలు, ఈస్ట్ గోదావరిలో రూ. 18 లక్షలు, వెస్ట్ గోదావరిలో రూ. 16 లక్షలు, గుంటూరులో రూ. 22 లక్షలు, కృష్ణాలో రూ. 25 లక్షలు, నెల్లూరులో రూ. 4 లక్షలు రాబట్టింది. ఇలా తెలుగు రాష్ట్రాల్లో రూ. 4.40 కోట్లు గ్రాస్ వచ్చింది.

### ప్రపంచ వ్యాప్తంగా ఎంత

'మురారి' చిత్రానికి ప్రపంచ వ్యాప్తంగా అదిరిపోయే స్పందన లభించింది. దీంతో మొదటి రోజు కర్నాటకలో రూ. 20 లక్షలు, తమిళనాడులో రూ. 10 లక్షలు, రెస్టాఫ్ ఇండియాలో రూ. 14 లక్షలు, యూఎస్లో రూ. 37 లక్షలు, మిగిలిన దేశాల్లో రూ. 20 లక్షలు గ్రాస్ వసూలు అయింది. ఇలా వరల్డ్ వైడ్గా మొదటి రోజే దీనికి రూ. 5.41 కోట్లు గ్రాస్ వసూలు అయింది.

ఆల్టైం రికార్డు నమోదు

రీరిలీజ్ల ట్రెండ్ మొదలైన తర్వాత కొన్ని చిత్రాలు టాప్ కలెక్షన్లతో సత్తా చాటింది. మరీ ముఖ్యంగా సూపర్ స్టార్ మహేశ్ బాబు నటించిన 'బిజినెస్మేన్' సినిమా మొదటి రోజు ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో కలిపి రూ. 4.37 కోట్లు రాబట్టింది. అలాగే, వరల్డ్ వైడ్గా రూ. 5.27 కోట్లు రాబట్టింది. ఇప్పుడు ఈ రికార్డును 'మురారి' మూవీ బ్రేక్ చేసి ఆల్టైం టాలీవుడ్ రికార్డు సాధించింది.

### నైజాంలో టాప్ లేపేసి

తెలుగు రాష్ట్రాల్లో నైజాం ఏరియా ప్రభావం సినిమాల కలెక్షన్లపై తీవ్ర స్థాయిలో చూపిస్తూ ఉంటుంది. అక్కడ 'మురారి' మూవీ రూ. 2.93 కోట్లు రాబట్టింది. దీంతో రీరిలీజ్లో టాప్ వసూళ్లు సాధించిన చిత్రంగా రికార్డు సాధించింది. అలాగే, తెలుగు రాష్ట్రాల్లో అత్యధిక కలెక్షన్ల ఘనతను కూడా అందుకుంది. వరల్డ్ వైడ్గా మాత్రం 'గిల్లి' సినిమా తర్వాతి స్థానంలో ఉండిపోయింది.

# ఏపీలో కొత్త మద్యం పాలసీ సిద్ధం




ఏపీలో పాత మద్యం బ్రాండ్లు అందుబాటులోకి రానున్నాయి. కొత్త ఎక్సైజ్ పాలసీ పైన కసరత్తు జరుగుతోంది. ఇకపై కొత్త ఎక్సైజ్ విధానంలో ప్రయివేటు వ్యక్తులకు ఆక్షన్ ద్వారా మద్యం దుకాణాలను కేటాయించనున్నారు. మద్యం దుకాణాల సంఖ్యకూడా పెరిగే అవకాశముంది. ధరలను తగ్గించేలా ప్రయత్నిస్తున్నామని ప్రభుత్వంలోని ముఖ్యులు చెబుతున్నారు.గతంలో ఉన్న బ్రాండ్లను ఇతర రాష్ట్రాల్లో విక్రయిస్తున్న బ్రాండ్లను విక్రయించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోనుంది.

కొత్త పాలసీ

ఏపీలో కొత్త మద్యం పాలసీ సిద్ధం అవుతోంది. అక్టోబర్ 1 నుంచి నూతన మద్యం పాలసీ అమలు దిశగా అడుగులు పడుతున్నాయి. ఈ పాలసీ తయారీ కోసం అన్ని అంశాలను సమగ్రంగా అధ్యయనం చేస్తోంది ఏపీ సర్కార్. దేశంలో ఇతర రాష్ట్రాల్లో మద్యం పాలసీలు ఏ విధంగా ఉన్నాయి.. ఆ పాలసీ వల్ల ఎదురయ్యే సమస్యలు ఏమిటి.. ప్రయోజనాలు ఏమిటి.. ఇలా అన్నింటిపైనా ఫోకస్ పెట్టింది. అలాగే మద్యం విషయంలో అక్రమాలకు తావులేకుండా చేయాలన్నదే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశంగా ఉంది.

### పాత మద్యం బ్రాండ్లు

ఇప్పటి వరకూ గత ప్రభుత్వం ప్రభుత్వం ద్వారా మద్యం దుకాణాలను నిర్వహించేది. ఇకపై కొత్త ఎక్సైజ్ విధానంలో ప్రయివేటు వ్యక్తులకు ఆక్షన్ ద్వారా మద్యం దుకాణాలను కేటాయించనున్నారు. మద్యం దుకాణాల సంఖ్యకూడా పెరిగే అవకాశముంది. నాణ్యమైన బ్రాండ్లు... ఇక ఏపీ ప్రభుత్వం తెచ్చే నూతన ఎక్సైజ్ విధానంలో ధరలు కూడా తగ్గించాలని నిర్ణయించింది. తక్కువ ధరలకే నాణ్యమైన మద్యాన్ని సరఫరా చేసేలా చర్యలు తీసుకునేలా పాలసీని రూపొందిస్తుంది.

దుకాణాల నిర్వహణ

అన్ని నాణ్యమైన బ్రాండ్లను అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకుంటుంది. బ్రాంది, విస్కీ, బీరుల్లో గతంలో ఉన్న బ్రాండ్లను ఇతర రాష్ట్రాల్లో విక్రయిస్తున్న బ్రాండ్లను విక్రయించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోనుంది. తక్కువ ధరకు మద్యం అమ్మకాలు చేయడంతో పాటు ఆదాయాన్ని పెంచుకునేలా కొత్త ఎక్సైజ్ పాలసీలో కసరత్తును ప్రభుత్వం చేస్తున్నట్లు తెలిసింది. గత అయిదేళ్ల కాలంలో అందుబాటులో లేకుండా పోయిన ప్రముఖ బ్రాండ్ల మద్యం ఏపీలో తిరిగి అందుబాటులోకి రానుంది॰ర్టీ మాత్రం ముస్లింల మనోభావాలను దృష్టిలో ఉంచుకొని ఈ బిల్లును వ్యతిరేకిస్తున్నట్లు లోక్సభలో మిథున్ రెడ్డి ప్రకటించారు.. వైసిపి తీసుకున్న ఏ నిర్ణయం జాతీయస్థాయిలో కొత్త చర్చకు దారితీస్తోంది.. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో.. జగన్మోహన్ రెడ్డి ప్రధాని నరేంద్ర మోడీతో సన్నిహితంగా ఉండేవారు.. ఏపీకి నిధుల విషయంలో కూడా పలుమార్లు ఆయన మోడీని కలిశారు.. అయితే ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత. వారిద్దరి మధ్య గ్యాప్ పెరిగింది అనే ప్రచారం జరుగుతుంది.. ఈ క్రమంలోనే జగన్మోహన్ రెడ్డి బిజెపికి దూరమై.. ఇండియా కూటమికి దగ్గరవుతున్నారనే చర్చ జాతీయ స్థాయిలో నడుస్తోంది.. అందులో భాగంగానే వక్ఫ్ చట్టం సవరణ బిల్లును వైసీ వ్యతిరేకించిందట. వైసీపీ బలం ఏంటో టైం చూసి జగన్మోహన్ రెడ్డి నరేంద్ర మోడీకి చూపెట్టారని కూటమి పార్టీలు భావిస్తున్నాయి. ఏపీలో అధికారం కోల్పోయిన జాతీయ స్థాయిలో తమ పార్టీ హవా ఏ మాత్రం తగ్గలేదనే సంకేతాన్ని జగన్మోహన్ రెడ్డి మోడీకి పంపారని కామెంట్స్ వినిపిస్తున్నాయి.. ఇండియా కూటమి వైపు జగన్ మోహన్ రెడ్డి అడుగులు వేస్తున్నారని అందుకే బిజెపి ప్రవేశపెట్టిన ఈ బిల్లుని వ్యతిరేకించారనే ప్రచారం కూడా జోరుగా సాగుతోంది.. వైసిపి మాత్రం ముస్లింల మనోభావాలను దెబ్బతీసే ఏ బిల్లుకుతావో మద్దతు ఇవ్వబోమని స్పష్టం చేస్తుంది..

# తెలంగాణలో భారీ పెట్టుబడులే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి




హైదరాబాద్: తెలంగాణ కు పెట్టుబడుల వెల్లువ కొనసాగుతోంది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికా పర్యటన విజయవంతంగా కొనసాగుతోంది. తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు అమెరికాలోని బడా కంపెనీలతో ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంటోంది. ఇప్పటి వరకు మొత్తం 11 కంపెనీలు తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయి. మరిన్ని కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపిస్తున్నాయి.అమెరికా టూర్ విజయవంతంగా కొనసాగుతోంది. యూఎస్లోని ప్రముఖ కంపెనీల అధినేతలు, ప్రతినిధులతో రేవంత్ బృందం వరుసగా సమావేశాలు నిర్వహిస్తూ ఒప్పందాలు కుదుర్చుకుంటున్నారు. తాజాగా.. కాంగ్రెస్ ప్రభుత్వంతో కలిసి పనిచేయడానికి కాలిఫోర్నియాలోని స్టాన్ఫోర్డ్ యూనివర్సిటీ ముందుకు వచ్చింది. సీఎం రేవంత్ రెడ్డి, పరిశ్రమలు వాణిజ్య శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు నేతృత్వంలోని ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం శనివారం నాడు స్టాన్ ఫోర్డ్ యూనివర్సిటీని సందర్శించింది. స్టాన్ ఫోర్డ్ బైర్స్ సెంటర్ ఫర్ బయోడిజైన్ విభాగంలోని సీనియర్ ప్రతినిధులతో సమావేశమైంది. ఈ సందర్భంగా హెల్త్ కేర్లో కొత్త ఆవిష్కరణలు, విద్య, నైపుణ్య అభివృద్ధి అంశాలపైనే ప్రధానంగా చర్చించారు. రాష్ట్రంలో ఏర్పాటు చేసే యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ, న్యూ లైఫ్ సైన్సెస్ యూనివర్సిటీలో భాగస్వామ్యం పంచుకోవాలని ప్రభుత్వం వారిని ఆహ్వానించింది. పరస్పరం అధునాతన పరిజ్ఞానాన్ని పంచుకునే కార్యక్రమాలతో పాటు ఉమ్మడిగా పరిశోధనలు నిర్వహించాలనే అభిప్రాయాలు ఈ సమావేశంలో వ్యక్తమయ్యాయి.

### బయోడిజైన్ ఆవిష్కరణలు..

తెలంగాణలో స్టాన్ ఫోర్డ్ బయోడిజైన్ శాటి లైట్ సెంటర్ను ఏర్పాటు చేసే సాధ్యాసాధ్యాలపై చర్చలు జరిగాయి. స్టాన్ఫోర్డ్ అధ్వర్యంలో జరిగే బయోడిజైన్ ఆవిష్కరణలను రాష్ట్రంలో అకడమిక్, హెల్త్ కేర్ విభాగాలకు అనుసంధానం చేయాలని తన ఆలోచనలను ముఖ్యమంత్రి ఈ సందర్భంగా వారితో పంచుకున్నారు. ఈ సమావేశం అనంతరం రేవంత్ ప్రభుత్వానికి తగిన సహకారం అందిస్తామని యూనివర్సిటీలోని బయోడిజైన్ విభాగం అధిపతులు డాక్టర్ అనురాగ్ మైరాల్, డాక్టర్ జోష్ మాకోవర్ ప్రకటించారు. తమ ఆసక్తిని వ్యక్తం చేస్తూ సీఎంకి లేఖను అందించారు. భారీ వైద్య పరికరాల పరిశ్రమను అభివృద్ధి చేసేందుకు రాష్ట్రం ప్రభుత్వం దృష్టి సారించిందని, దీంతో యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయని ప్రస్తావించారు. వైద్య పరికరాల విద్య, కొత్త ఆవిష్కరణలకు తమ మద్దతు ఉంటుందని ఆ లేఖలో ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

### హెల్త్ కేర్ రంగంలో నైపుణ్యాల కోసం..

ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... స్టాన్ఫోర్డ్ లాంటి ప్రఖ్యాత యూనివర్సిటీతో భాగస్వామ్యం పంచుకోవటం రాష్ట్ర యువత భవితకు కొత్త బాటలు వేస్తుందని చెప్పారు. హెల్త్ కేర్ రంగంలో యువతకు నైపుణ్యాల అభివృద్ధిని అందించేందుకు స్టాన్ఫోర్డ్ భాగస్వామ్యం కోరినట్లు తెలిపారు. ఇప్పటికే దేశంలో పరిశ్రమలు, కొత్త ఆవిష్కరణల్లో రాష్ట్రం ముందంజలో ఉందని చెప్పారు. స్టాన్ఫోర్డ్ బయోడిజైన్ లాంటి ప్రపంచ స్థాయి విభాగాలు కలిసి వస్తే స్కిల్స్ డెవలప్మెంట్లో ప్రభుత్వం ఆశించిన లక్ష్యం నెరవేరుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ భాగస్వామ్యం ఒక్క తెలంగాణ వృద్ధికే కాకుండా.. యావత్ ప్రపంచానికి హెల్త్ కేర్ రంగంలో కీలకంగా నిలుస్తుందని అన్నారు. స్టాన్ ఫోర్డ్ భాగస్వామ్యంతో తెలంగాణలో ఏర్పాటయ్యే యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, లైఫ్ సైన్సెస్ యూనివర్సిటీల లక్ష్యం నెరవేరుతుందని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. తెలంగాణలో లైఫ్ సైన్సెస్, హెల్త్కేర్ పరిశ్రమల వృద్ధికి మరో ముందడుగు పడుతుందని మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారు.

## తెలుగు రాష్ట్రాల్లో కొత్త రైల్వే ప్రాజెక్టులు..




ఏపీ, తెలంగాణతో పాటు బిహార్, ఝార?ండ్ కొత్త రైల్వే ప్రాజెక్టు వివరాలను రైల్వేమంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. హౌరా-చెన్నై రైల్వే కారిడార్ అనేక రాష్ట్రాలను కలుపుతుందని తెలిపారు. ఈ కారిడార్ సామర్థ్యాన్ని పెంచాలని నిర్ణయించామని, విజయనగరం వరకు 3వ లైన్ నిర్మాణం ఆమోదం పొందిందని చెప్పారు. మొత్తంగా 4 లైన్ల కారిడార్ నిర్మించాలని ఆలోచిస్తున్నామని తెలిపారు. అసన్సోల్ (బెంగాల్) వరంగల్ వరకు కలిపేలా సరికొత్త కారిడార్ ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. జునాగఢ్ నవరంగ్పూర్, మల్కన్గిరి పాండురంగాపురం వయా భద్రాచలం రైల్వే లైన్లు ఈ కారిడార్లో భాగంగా ఉంటాయని తెలిపారు. రూ.7,383 కోట్ల ఈ రెండు ప్రాజెక్టులు ఏర్పాటవుతున్నాయని చెప్పారు. దక్షిణాది రాష్ట్రాల్లో విద్యుత్ ప్రాజెక్టులకు బొగ్గు సరఫరా చేయడంలో ఈ కారిడార్లు చాలా ఉపయోగకరంగా మారతాయని అశ్విని వైష్ణవ్ తెలిపారు. ఉత్తరాది రాష్ట్రాల్లో బొగ్గును నేరుగా తెలంగాణ సహా దక్షిణాది రాష్ట్రాలకు చేరుకుంటుందని చెప్పారు. ఈ కారిడార్ ద్వారా 500-700 కి.మీ దూరం తగ్గుతుందని తెలిపారు. తెలంగాణలో 19.7, ఏపీలో 85.5 కి.మీ దూరం ఈ ప్రాజెక్టులో కవర్ అవుతోందని చెప్పారు. గోదావరి నదిపై రైల్వే బ్రిడ్జితో పాటుగా ఈ రైల్వే లైన్ నిర్మాణం జరగనుందని తెలిపారు. కోస్తా ఏరియాలో తుఫాన్లు ఏర్పడినప్పుడు ఈ కారిడార్ సరకు రవాణాకు కీలకంగా మారుతుందని అన్నారు.మావోయిస్ట్ ప్రభావిత ప్రాంతం మీదుగా ఈ లైన్ సాగుతుందని చెప్పారు. ఆ ప్రాంతం అభివృద్ధికి ఈ మార్గం కీలకంగా మారనుందని తెలిపారు. ఈ మార్గంలో టన్నెల్స్ కూడా చాలా ఉన్నాయని చెప్పారు. వైజాగ్ రైల్వే జోన్పై సీఎంతో మాట్లాడానని తెలిపారు. తమకు కేటాయించిన స్థలం నీరు నిలిచే ప్రాంతమని, కొత్తగా వేరే భూమి ఇవ్వాలని కోరామని, ఆ ఏర్పాట్లలో రాష్ట్రం ఉందని చెప్పారు.

## అమెరికాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బృందం పర్యటన



హైదరాబాద్: అమెరికాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బృందం పర్యటన కొనసాగుతోంది. కాలిఫోర్నియాలోని స్టాన్ ఫోర్డ్ యూనివర్సిటీ, గూగుల్ ప్రధాన కార్యాలయం, జొయిటిస్ కంపెనీని సీఎం సందర్శించారు. విద్య, నైపుణ్యాభివృద్ధి, హెల్త్ కేర్ రంగాల్లో పరస్పర సహకారంపై స్టాన్ ఫోర్డ్ సెంటర్ ఫర్ బయోడిజైన్ సీనియర్ ప్రతినిధులతో రేవంత్ రెడ్డి బృందం చర్చించింది. రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ ముందుకొచ్చింది. హెల్త్ కేర్ రంగంలో భాగస్వామ్యం, కొత్తగా ఏర్పాటు చేయనున్న లైఫ్ సైన్సెస్, స్కిల్ యూనివర్సిటీలకు మద్దతుతో పాటు.. రాష్ట్రంలో కేంద్రం ఏర్పాటు చేయాలని స్టాన్ ఫోర్డ్ బయోడిజైన్ అధికారులను రేవంత్‌రెడ్డి ఆహ్వానించారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో సాంకేతిక పరిజ్ఞానం వినియోగంపై గూగుల్ ప్రతినిధులతో మాట్లాడారు. హైదరాబాద్‌లో తమ కెపాబిలిటీ సెంటర్‌ను సెప్టెంబరులో విస్తరించనున్నట్టు జంతు ఆరోగ్య సంస్థ జొయిటిస్ ప్రకటించింది. కొత్త ఆవిష్కరణల అభివృద్ధితో తెలంగాణ దేశంలో ముందు వరుసలో ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. కొత్తగా ఏర్పాటు చేయనున్న లైఫ్ సైన్సెస్, యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీల్లో భాగస్వామ్యం కావాలని కోరారు. సానుకూలంగా స్పందించిన స్టాన్ ఫోర్డ్ యూనివర్సిటీ ప్రతినిధులు.. ప్రభుత్వానికి లేఖ సమర్పించారు. వైద్య పరికరాల పరిశ్రమ అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం చూపుతున్న చొరవ.. ఎంతో మందికి ఉపాధి కల్పిస్తుందని స్టాన్ ఫోర్డ్ ప్రతినిధులు అనురాగ్ మైరాల్, జోష్ మేకొవర్ పేర్కొన్నారు. కొత్త సంస్కరణలతో తెలంగాణ భారత్‌లో ముందు వరుసలో ఉందని సీఎం రేవంత్ రెడ్డి వారికి వివరించారు. స్టాన్ ఫోర్డ్ వంటి గ్లోబల్ లీడర్ల భాగస్వామ్యంతో హెల్త్ కేర్ రంగంలో అవసరమైన ఆధునిక నైపుణ్యం, పరిజ్ఞానాన్ని తెలంగాణ యువత అందించాలనే లక్ష్యంతో ఉన్నట్లు సీఎం తెలిపారు. తెలంగాణ రాష్ట్రం, స్టాన్ ఫోర్డ్ భాగస్వామ్యం వల్ల ప్రపంచవ్యాప్తంగా హెల్త్ కేర్ రంగానికి ఉపయోగకరంగా ఉంటుందన్నారు. తెలంగాణలో స్టాన్ ఫోర్డ్ యూనివర్సిటీ శాటిలైట్ సెంటర్ ఏర్పాటును పరిశీలించాలని కోరారు. పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, సీఎస్, వివిధ శాఖల ఉన్నతాధికారులు కూడా చర్చల్లో పాల్గొన్నారు

## పంచాయితీల నిధుల విషయంలో డిప్యూటీ సీఎం

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కీలక నిర్ణయం తీసుకున్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పంచాయితీలకు అందించే నిధుల విషయంలో కీలక ప్రకటన చేశారు. స్వాతంత్ర్య దినోత్సవం ఖర్చుల కోసం ఏటా ప్రభుత్వం చిన్న గ్రామ పంచాయతీలకు రూ.100, పెద్ద గ్రామ పంచాయతీలకు రూ.250 ఇచ్చేదని.. గత 34 సంవత్సరాలుగా ప్రభుత్వం ఇంతే మొత్తంలో నిధులు ఇచ్చేదని పవన్ తెలిపారు. అయితే తాజాగా పవన్ కళ్యాణ్ ఆ మొత్తాన్ని భారీ స్థాయిలో పెంచారు. మేజర్ గ్రామ పంచాయతీలకు రూ.25 వేలు, మైనర్ గ్రామ పంచాయతీలకు రూ.10 వేల రూపాయలు ప్రకటించారు. ఈ మేరకు రాష్ట్రంలోని అన్ని గ్రామ పంచాయతీలకు నిధులు విడుదల చేయాలని పంచాయతీ రాజ్ శాఖకు ఆదేశాలు జారీ చేశారు.

కూతురు పుట్టినరోజు.. నటీనటులకు మంచు విష్ణు 10 లక్షల విరాళం

ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వం పంచాయితీలను నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. కనీసం పంద్రాగస్టు, రిపబ్లిక్ డే నిర్వహణ కోసం తగినన్నీ నిధులు ఇవ్వలేదని పేర్కొన్నారు. నామ్ కే వాస్తే గా రూ. 100, రూ. 150లు ఇచ్చారని మండిపడ్డారు. ఏపీలో పంచాయితీలు, సర్పంచుల వ్యవస్థ బలోపేతానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని పవన్ కళ్యాణ్ తెలిపారు. పంచాయతీలు, సర్పంచుల వ్యవస్థను ఎన్డీఏ ప్రభుత్వం బలోపేతం చేసేందుకు కృషి చేస్తుందని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తెలిపారు. ఈ మేరకు వారికి నిధుల కేటాయింపు పెంచుతున్నామన్నారు.

ఇదేందయ్యా ఇదీ.. కొత్త సినిమా కంటే మురారి రీ రిలీజ్ ఎక్కువ కొల్లగొట్టిందే?

అలాగే.. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలు కోసం రాష్ట్రంలోని 13 వేల 326 పంచాయతీల్లో ఒకేసారి గ్రామసభలు నిర్వహించాలని నిర్ణయించినట్లు పవన్ కళ్యాణ్ తెలిపారు. గ్రామాల్లో ఏ పనులు చేయాలి? ఎలాంటి పనులకు ఆమోదం తెలపాలన్న విషయాల్ని గ్రామ సభలో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. తాము చేపట్టే పనుల ద్వారా గ్రామాల్లో మౌలిక వసతులు పెరుగుతాయని తెలిపారు. ఎంపీ, ఎమ్మెల్యే, సర్పంచి, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థులతో కలిసి సభ జరుగుతుందని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.

## సుంకిశాల సైడ్ వాల్ కూలిపోవడంపై సమగ్ర దర్యాప్తు

### - సీపీఐ(ఎం) పరిశీలన బృందం సందర్శన



సుంకిశాల ప్రాజెక్టు సైడ్ వాల్ కూలిపోవడంపై సమగ్ర దర్యాప్తు జరపాలని, అందుకు బాధ్యులైన వారిపై చట్ట రిత్యా చర్య తీసుకోవాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. శనివారం సుంకిశాల ప్రాజెక్టు రిటైనింగ్ వాల్ పడిపోయిన ప్రాంతాన్ని సందర్శించి పరిశీలించారు. నిర్మాణం చేస్తున్న మెగా ఇంజనీరింగ్ కన్స్ట్రక్షన్ కంపెనీ కాల పరిమితిలో నిర్మాణం పూర్తి చేయకపోవడం వల్ల ఈ ప్రమాదం జరిగిందని తెలిపారు. దీనికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం ఈ ప్రాజెక్టుపై జరుగుతున్న పనులను పర్యవేక్షించడం లేదన్నారు. కూలిపోయిన సమయంలో పనిచేసే వాళ్ళు లేకపోవడం వల్ల ప్రాణ నష్టం జరగలేదన్నారు. పర్వేదుల నుండి సుంకిశాల ప్రాజెక్టు వరకు రోడ్డు అధ్వానంగా ఉన్నదని, రాష్ట్ర ప్రభుత్వం ప్రాజెక్టుకు అవసరమైన భూసేకరణ పనులు కూడా చేయలేదని చెప్పారు. నిర్మాణం చేస్తున్న సంస్థ కొన్ని జాగ్రత్తలు తీసుకొని ఉంటే ఈ ప్రమాదం జరిగి ఉండేది కాదని, వరదలు పైనుండి వస్తున్నప్పుడు సిమెంటు పనులు చేయడం, సరిగా క్యూరింగ్ కాలేదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం జరుగుతున్న పనులపై నిరంతరం పర్యవేక్షణ పెట్టి త్వరగా పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) ప్రతినిధి బృందం ప్రభుత్వాన్ని కోరింది. ఈ ప్రతినిధి బృందంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, నాయకులు బండా శ్రీశైలం, కూనురెడ్డి నాగిరెడ్డి, చిన్నపాక లక్ష్మీనారాయణ, మహమ్మద్ సలీం, పి నర్సిరెడ్డి, దండంపల్లి సత్తయ్య, షేక్ బషీర్, పూల సత్యనారాయణ, దుబ్బ రామచంద్రం, బాపు రెడ్డి తదితరులు ఉన్నారు.

## మాజీ మంత్రి రోజా సంచలన నిర్ణయం!

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాలలో రోజా మాట్లాడిన మాట్లాడకపోయినా సంచలనమే. ప్రస్తుతం గత ఎన్నికల ఓటమితో సైలెంట్ గా తన పని తాను చేసుకోబోతున్న రోజా పైన ఆసక్తికర చర్చ జరుగుతుంది.

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబు పైన, లోకేష్ పైన, పవన్ కళ్యాణ్ పైన నోరు పారేసుకున్న రోజా ప్రస్తుతం పార్టీ అధికారంలో లేకపోవడంతో రోజా సైలెంట్ అయ్యారు.

రోజా ఏపీ రాజకీయాలకు గుడ్ బై

అలాగే నగరి నియోజకవర్గంలో రోజా ఓటమిపాలు కావడంతో ఆమె పొలిటికల్ కెరీర్ పైన ప్రస్తుతం సోషల్ మీడియా వేదికగా చర్చ జరుగుతుంది. రోజా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెప్పి తమిళ స్టార్ హీరో విజయ్ పార్టీ తరఫున పోటీ చేస్తారని ప్రస్తుతం వార్తలు వినిపిస్తున్నాయి. ఇటీవల ఎక్కువగా తమిళనాడులోనే తిరుగుతున్న రోజా తమిళ రాజకీయాలలోకి ఎంట్రీ ఇస్తారని, ఏపీ రాజకీయాల నుంచి వైదొలుగుతారని ఆసక్తికర చర్చ జరుగుతుంది.

రోజా పై జరుగుతున్న ప్రచారానికి కారణం ఇదే

రోజా సొంత నియోజకవర్గమైన నగరిలోనూ సొంత పార్టీలో ఆమెకు శత్రువులు ఉండడంతో వైసీపీలో ఇమడలేకపోతున్నట్టుగా కూడా టాక్ వినిపిస్తుంది. ఓ పక్క వైసిపి అధికారంలో లేకపోవడం, మరోవైపు సొంత పార్టీ నేతలతో ఉన్న సమస్యలు, వైసీపీకి గుడ్ బై చెప్పి వేరే పార్టీలోకి వెళదామన్నా ఏపీలోని ఇతర పార్టీలలోకి వెళ్లలేని పరిస్థితి వెరసి రోజా రాజకీయాలలో ఎలాంటి అడుగు వేయాలో అర్థంకాక తమిళనాడు రాజకీయాలపై ఫోకస్ చేస్తున్నారని ప్రచారం సాగుతుంది.

రోజా సైలెన్స్ తోనూ అనుమానం

అయితే గత కొద్ది రోజులుగా రోజా పొలిటికల్ కెరీర్ పైన పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతున్నా దీనిపైన ఇప్పటివరకు రోజా స్పందించలేదు. ఇది నిజమా.. అబద్ధమా.. తన రాజకీయ భవితవ్యం ఏంటి అన్న విషయం పైన రోజా ఇప్పటివరకు మాట్లాడలేదు. దీంతో కూడా ఆమె రాజకీయంగా సంచలన నిర్ణయం తీసుకుంటారన్న అనుమానం బలపడుతుంది.

### రోజా మౌనం వీడితేనే విషయం తెలిసేది

అయితే రోజా పార్టీ మారుతున్నట్టు పెద్ద ఎత్తున ప్రచారం అవుతున్న వార్తల పైన ఆమె వేగంగా స్పందిస్తే బాగుంటుందని నెటిజెన్లు అభిప్రాయపడుతున్నారు. మరి ఏపీ రాజకీయాలకు నిజంగానే రోజా గుడ్ బై చెబుతారా? రోజా రాజకీయాల విషయంలో సంచలన నిర్ణయం తీసుకున్నారా? అన్నదానికి రోజానే సమాధానం చెప్పాలి.

# టీడీపీ పోటీలో ఉన్నట్టా.. లేనట్టా.?



విశాఖ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికపై తెలుగుదేశం పార్టీ ఇంకా నాన్చుతోంది. నోటిఫికేషన్ విడుదలై నామినేషన్‌లు స్వీకరణ ప్రక్రిక మొదలైనా ఇప్పటివరకు అభ్యర్థిని ఖరారు చేయలేదు చంద్రబాబునాయుడు. అధికారంలో ఉండి కూడా అభ్యర్థిని ఖరారు చేయకపోవడంపై పార్టీ శ్రేణులు అసంతృప్తికి లోనవుతున్నారు. విశాఖకు చెందిన టీడీపీ నేతలు పోటీకి రెడీగా ఉన్నారు. అభ్యర్థిగా పీలా గోవింద్ సత్యనారాయణ పేరును ఫైనల్ చేసుకున్నారు. అన్ని వివరాలతో చంద్రబాబు వద్దకు వెళ్ళగా ఇంకా గ్రీన్ సిగ్నల్ ఇవ్వలేదు. ఖచ్చితంగా గెలిచేలా ఉంటేనే పోటీ చేద్దామని శ్రేణులకు చెప్పినట్లు సమాచారం. అసలు ఎంత మంది ఓటర్లు ఉన్నారు.. ఎవరికి ఓటేస్తారు.. సహా మొత్తం సమగ్ర వివరాలతో రావాలని ఆదేశాలు ఇవ్వడంతో వారు నిరుత్సాహానికి గురవుతున్నారు. విశాఖ జిల్లాలోని మూడు నియోజకవర్గాల నుంచి స్పష్టత రావాల్సి ఉండటంతో నిర్ణయాన్ని వాయిదా వేసినట్లు ప్రచారం జరుగుతోంది. ఇదాలా ఉంటే మాజీసీఎం జగన్ ముందు జాగ్రత్తగా ఓటర్లను క్యాంపులకు తరలించి చంద్రబాబుకి షాక్ ఇచ్చారు. ఎమ్మెల్సీ ఉప ఎన్నిక అనగానే ముందస్తు జాగ్రత్త పడ్డారు జగన్. ముఖ్యంగా అరకు, పాడేరు నియోజకవర్గాల ఓటర్లను క్యాంపులకు తరలించారు. నియోజకవర్గాల వారీగా వారిని తనవద్దకు పిలిపించుకుని బుజ్జగించి ఎలాంటి ప్రలోభాలకు లొంగవద్దని చెప్పి క్యాంపులకు పంపించారు. ఎమ్మెల్సీ ఎన్నికను జగన్ ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు కాబట్టి నెలాఖరు వరకూ వారిని క్యాంపుల్లో ఉంచి నేరుగా ఓటింగ్ కు తీసుకు రావాలని నిర్ణయించుకున్నారు. దీంతో టీడీపీ నేతలు నేరుగా ఓటర్లతో సంప్రదింపులు జరపడానికి వీలు లేకుండా పోయింది. చేసేదేమీ లేక చంద్రబాబు కేడర్‌పై అసహనం వ్యక్తపరుస్తున్నారని తెలుస్తోంది. ముందుజాగ్రత్త చర్యలు ఎందుకు తీసుకోలేదని వారిని ప్రశ్నిస్తున్నారట. వైసీపీ ఓటర్లు .. జగన్ తో భేటీకి వెళ్లినా ఆ పార్టీకి ఓటు వేయలేదని స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల సమయంలోనూ అదే జరుగుతుందని అంటున్నారు. ఎంపీ, ఎమ్మెల్యేలు అందరూ కూటమి నేతలేనని.. అలాగే ప్రభుత్వం కూడా చేతిలో ఉన్నందున.. వైసీపీ క్యాంపులకు వెళ్లిన ఓటర్లు కూడా చివరికి ఓటు దగ్గరకు వచ్చే సరికి కూటమికే వేస్తారని చెప్తున్నారట. ఈ మేరకు తాము ఏర్పాట్లు చేసుకుంటామని అధినేతకు గ్యారంటీ ఇచ్చారని తెలుస్తోంది. ప్రస్తుతం విశాఖ వేదికగా జరుగుతున్న స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలో పోటీ జరిగితే.. రెండు పార్టీలకు ప్రతిష్టాత్మకంగా మారుతుంది. పూర్తి బలమున్నా అభ్యర్తి ఓడిపోతే వైసీపీ గడ్డు పరిస్థితిని ఎదుర్కోవాల్సి ఉంటుందని విశ్లేషకులు భావిస్తున్నారు. టీడీపీ ఓడిపోతే కావాల్సిన ఓట్లను మేనేజ్ చేసుకోవడం చేత కాలేదన్న విమర్శలు ఎదుర్కోవాల్సి వస్తుంది. అందుకే పోటీ చేస్తే గెలిచి తీరాలన్న టార్గెట్ తో ఉన్నారు ఇరుపార్టీల అధినేతలు. విశాఖ స్థానిక సంస్థల బలాబలాలను ఓసారి పరిశీలిస్తే వైసీపీకి 600 మంది సభ్యులుండగా టీడీపీ కేవలం 200 మంది ఓటర్లు మాత్రమే ఉన్నారు. వైసీపీ నుంచి ఓటర్లను లాక్కునేందుకు టీడీపీ విశ్వప్రయత్నాలు చేస్తోంది. ఎమ్మెల్సీ ఎన్నికకు సంబంధించి ఆగస్టు 13 వరకు నామినేషన్ల స్వీకరణకు గడువు ఉండగా 14న పరిశీలన, ఆగస్టు 16న ఉపసంహరణకు అవకాశం ఉంది. ఆగస్టు 30న ఉదయం 8 నుంచి సాయంత్రం 4గంటల వరకు ఉపఎన్నిక జరగనుంది. సెప్టెంబరు 3న ఫలితాలు రిలీజ్ కానుండగా సెప్టెంబరు 6వ తేదీతో ఎన్నికల ప్రక్రియ ముగియనుంది.

## న్యూఢిల్లీలో ఇండియా వాటర్‌వీక్

**- జాతీయ, అంతర్జాతీయ ప్రతినిధుల రాక**

**- 'సమ్మిళిత జలాభివృద్ధి, నిర్వహణా భాగస్వామ్యాలు, సహకారం' లక్ష్యం**

**- సెప్టెంబరు 17-20 తేదీల్లో నిర్వహణ**




జల వనరులను ఒక సమీకత విధానంలో ఉపయోగించుకొనే, సంరక్షించే జల సంబంధ అవగాహనను పెంచే ప్రయత్నాలను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్నాయి. ఇందులో భాగంగా కేంద్ర ప్రభుత్వ జలశక్తి మంత్రిత్వ శాఖకు చెందిన జలవనరులు, నదీ వికాసం, గంగా శుద్ధి విభాగం ఎనిమిదో ఇండియా వాటర్ వీక్ -2024 (ఐడబ్ల్యూడబ్ల్యూ-2024)ను న్యూఢిల్లీలో సెప్టెం బరు 17 నుంచి 20 వరకు చేపట్టనుంది. ఈమేరకు సన్నాహక సమావేశాన్ని హైదరాబాద్ కవాడిగూడలోని సీజీవో టవర్స్‌లో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గోదావరి రివర్ మేనేజ్మెంట్ బోర్డు (జీఆర్‌ఎంబీ) చైర్మెన్ ముకేశ్ కుమార్ సిన్హా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో న్యూఢిల్లీలో జరగనున్న ఎనిమిదో ఇండియా వాటర్ వీక్-2024 అంతర్జాతీయ ప్రమాణాలతో ఉంటుందని చెప్పారు. ఇది 'సమ్మిళిత జలాభి వృద్ధి-నిర్వహణల కోసం భాగస్వామ్యా లు-సహకారం అనేది ఐడ బ్ల్యూడబ్ల్యూ-2024కు ఇతివత్తంగా ఉంటుందని చెప్పారు. విధాన రూపకర్తలు, వాటర్ మేనేజర్లు, సమాజంలో ఆయా వర్గాలకు చెందిన వత్తి నిపుణులు సహా జల రంగంలో పని చేస్తున్న సంబంధిత వర్గాల వారందరికీ జల సంబంధిత అంశాలను చర్చించడానికి ఒక వేదికను సమకూర్చడమే ఈ కార్యక్రమ ప్రధానోద్దేశ్యమని వ్యాఖ్యానించారు. నేషనల్ వాటర్ డెవలప్మెంట్ ఆథారటీ (ఎన్డబ్ల్యూడీఏ) డైరెక్టర్ జనరల్ బోపాల్ సింగ్ మాట్లాడుతూ ఐడబ్ల్యూడబ్ల్యూ-2024 కార్యక్రమాన్ని గురించి సమగ్రంగా వివరించారు. నీటికి సంబంధించిన అంశాలన్నింటినీ దేశీయ, అంతర్జాతీయ స్థాయి ఉమ్మడి వేదికపై విస్తృతంగా చర్చించి, ప్రభుత్వాలతో ఏకాభిప్రాయాన్ని సాధించడం ద్వారా తగిన పరిష్కారాలను కనుగొంటామని చెప్పారు. బుందేల?ండ్లో కరవు ప్రాంతాన్ని సద్వినియోగ పరచుకోవడానికి కేంద్రం ఆర్థిక సహాయాన్ని అందిస్తూ, మధ్యప్రదేశ్, ఉత్తర్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య కెన్-బేట్వా అంతర్రాష్ట్ర అనుసంధానాన్ని సాకారం చేసిన సంగతిని ఆయన గుర్తు చేశారు. దేశంలో నదుల అనుసంధానాన్ని అమలు చేయాల్సిందిగా రాష్ట్రాలకు ఎన్డబ్ల్యూడీఏ నిరంతరంగా చెబుతూ వస్తున్నదన్నారు. కష్ణా రివర్ మేనేజ్మెంట్ బోర్డ్ (కేఆర్‌ఎంబీ ) చైర్మెన్ పోలవరం ప్రాజెక్టు ఆథారిటీ (పీపీఏ) ముఖ్య కార్యనిర్వహణ అధికారి (సీఈవో) అతుల్ జైన్ మాట్లాడుతూ త్వరలో జరుగనున్న ఐడబ్ల్యూడబ్ల్యూ-2024లో పాల్గొనడానికి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు ఇప్పటికే అంగీకరించాయని అన్నారు. ప్రారంభ కార్యక్రమం ముగిశాక సంబంధిత తరగతులు, జల సంబంధ పరిశ్రమల ప్రతినిధులు పలువురు ఎన్డబ్ల్యూడీఏ డైరెక్టర్ జనరల్తోను, ఇతర ప్రముఖులతోను తమ, తమ సందేహాలను అడిగి నివత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డబ్ల్యూడీఏ చీఫ్ ఇంజినీర్ (సౌత్) పి. దేవేందర్ రావు ఎన్డబ్ల్యూడీఏ డిప్యూటీ డైరెక్టర్ కె. లలిత, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సహా, వివిధ రాష్ట్రాల అధికారులతో సహా ఆయా కేంద్ర సంస్థల అధికారులు పాల్గొన్నారు.

నేపథ్యం:

8వ ఇండియా వాటర్ వీక్ -2024 (ఐడబ్ల్యూడబ్ల్యూ-2024) సమావేశాలు ఢిల్లీలో జరగనున్నాయి. మొదటి మూడు రోజులు సదస్సులు, ప్రదర్శన నిర్వహిస్తారు. తర్వాతి రెండు రోజులు క్షేత్రస్థాయి పర్యటనలు చేపడతారు. 2012లో ప్రారంభించిన నాటి నుంచి జరుగు తున్న ఎనిమిదో కార్యక్రమం ఇది. నీటికి సంబం ధించిన అన్ని అంశాలు చర్చించి, పరిష్కారా లను గుర్తిం చేందుకు నీటిరంగంలో పని చేస్తున్న విధాన రూపకర్తలు, వాటర్ మేనేజర్లు, వృత్తి నిపు ణులు, విద్యాసంస్థలకు చెందిన వారు, సమాజం లోని వివిధ వినియోగదారుల బఖీందాలకు చెందిన వారికి ఒక వేదిక కల్పించడమే ఐడబ్ల్యూడబ్ల్యూ ప్రధాన లక్ష్యం. నీటి రంగంలోకి అంతర్జాతీయ అనుభ వాలను తీసుకురావడంతో పాటు ఆసక్తిగల దేశాలకు భారత్లో జరిగిన పనిని పంచుకోవడానికి ఇండియా వాటర్ వీక్ దోహదపడనుంది. కీలక మైన వనరైన నీటి రంగంలో అభివృద్ధి, నిర్వహణకు సంబంధించి సహకారం, భాగస్వామ్యం ప్రాము ఖ్యతను గుర్తిస్తూ 'సమ్మిళిత నీటి అభివృద్ధి, నిర్వహణ కోసం భాగస్వామ్యాలు, సహకారం' అనే ఇతివత్తంతో ఐడబ్ల్యూడబ్ల్యూ-2024 నిర్వహించ నున్నారు. ఈ కార్యక్రమంలో సదస్సులు, ప్యానల్ డిస్కషన్లు, సైడ్ ఈవెంట్లు తదితర అనేక కార్య క్రమాలు జరగనున్నాయి. రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర ప్రభుత్వంలోని మంత్రిత్వ శాఖలు, అంతర్జాతీయ సంస్థలు, భాగస్వామ్య దేశాలు, సంబంధిత సంస్థలు, దేశంలోని ఎన్జీఓలు వంటి వివిధ భాగ స్వాముల సహకారంతో ఈ కార్యక్రమం జరగ నుంది. ఇతివృత్తానికి తగ్గట్టుగా ఐడబ్ల్యూ డబ్ల్యూ-2024లో భాగంగా నీటి రంగంలోని వేర్వేరు అంశాల్లో అందుబాటులోకి వచ్చిన సాంకేతికతలు, తాజా పరిణామాలు, పరిష్కారాల ప్రదర్శన ఉండ నుంది. న్యూఢిల్లీలోని ప్రగతి మైదాన్ హాల్ నెంబర్ 12(ఏ)లో జరగనున్న ఐడబ్ల్యూడబ్ల్యూ-2024 సదస్సు వద్దనే 4,800 చదరపు మీటర్ల ప్రాంతం లో ఈ ప్రదర్శన నిర్వహిస్తారు. భారత్తో పాటు విదేశాల నుంచి దాదాపు 3,000 మంది వృత్తి నిపు ణులు ఈ కార్యక్రమానికి హాజరవుతారని అంచనా. వివిధ మంత్రిత్వ శాఖలు అవలంబిస్తున్న ఉత్తమ పద్ధతులపై కూడా దృష్టి పెంచాలని ఈ ఏడాది లక్ష్యంగా పెట్టుకున్నారు.

# రష్యాలోకి ఉక్రేనియన్ చొరబాటు




మంగళవారం తెల్లవారుజామున ఉక్రేనియన్ సైన్యం రష్యాలోని కుర్స్క్ ప్రాంతంపై భారీ దాడిని ప్రారంభించింది. అనేక ప్రదేశాల్లో సరిహద్దును ఛేదించింది. సరిహద్దుకు 9 కిలోమీటర్ల దూరంలో ఉన్న సుద్జా పట్టణంపై దాడి జరిగింది. నేమ్సేక్ జిల్లా పరిపాలనా కేంద్రంగా ఉన్న పట్టణం నిరంతర విచక్షణారహిత ఫిరంగి, డ్రోన్ దాడులకు గురైంది. రష్యా సైనిక అంచనాల ప్రకారం 1,000 మంది వరకు ఉక్రేనియన్ సైనికులు దాడిలో పాల్గొన్నారు. వివిధ రకాల ట్యాంకులు, అమెరికా-నిర్మిత స్ట్రైకర్ ఆర్మర్డ్ పర్సనల్ క్యారియర్లు, ఇతర సాయుధ కార్లు, సామగ్రితో సహా డజన్ల కొద్దీ భారీ హార్డ్వేర్ను ఉపయోగించారు. రష్యా సైన్యం ముందుకు సాగుతున్న ఉక్రేనియన్ బలగాలపై ఫిరంగి, వైమానిక, బాలిస్టిక్ క్షిపణి దాడులను నిర్వహించడంతో ఈ పోరాటం బుధవారం వరకు కొనసాగింది. ఆక్రమణ దళం 300 మంది సైనికులను, కనీసం ఆరు ట్యాంకులతో సహా 54 సాయుధ వాహనాలను కోల్పోవడంతో చొరబాటు ఆగిపోయిందని రష్యా జనరల్ స్టాఫ్ చీఫ్ వాలెరీ గెరాసిమోవ్ బుధవారం అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్కు చెప్పాడు. పౌరులు, నివాస భవనాలు, అంబులెన్స్లపై ఉక్రేనియన్ మిలిటరీ 'విచక్షణారహితంగా దాడులు' చేయడంతో పుతిన్ 'పెద్ద-స్థాయి రెచ్చగొట్టే చర్య'గా అభివర్ణించిన దాడిని మాస్కో ఖండించింది. రష్యా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి మరియా జఖరోవా ఈ దాడిని కీవ్ తన 'ఘోరమైన సమీకరణను' పొడిగించేందుకు ఒక పొగ తెరగా ఉపయోగించారని సూచించింది. డ్రైవ్ను మరో మూడు నెలలు పొడిగించే చట్టాన్ని ఉక్రేయిన్కు చెందిన వ్లాదిమిర్ జెలెన్స్కీ బుధవారం నిశ్శబ్దంగా సంతకం చేశారని ఆమె పేర్కొంది. కీవ్ రష్యన్ మిలిటరీ ద్వారా కొత్త సరిహద్దు దాడిని ఊహించినట్లు కనిపిస్తోంది. కుర్స్కో సరిహద్దుగా ఉన్న ఉక్రెయిన్లోని సుమీ రీజియన్లోని అధికారులు బుధవారం సరిహద్దుకు 10 కిలోమీటర్ల లోపు ప్రాంతాల నుంచి పౌరులను ఖాళీ చేయమని ప్రకటించారు. డ్రుజ్బా పైప్లైన్ ద్వారా ప్రవహించే సహజ వాయువు పరిమాణం ఇప్పటికే తగ్గింది. రష్యాలోని కుర్స్క్ ప్రాంతంలోని సుడ్జా వద్ద స్టేషన్ను ఉక్రేనియన్ దళాలు స్వాధీనం చేసుకున్నాయని మాజీ స్లోవాక్ ఆర్థిక మంత్రి కారెల్ హిర్మాన్ ఆరోపించాడు. 'స్లోవేకియా వైపు ఉక్రెయిన్ ద్వారా రష్యా గ్యాస్ సరఫరాలు తీవ్రంగా ప్రమాదంలో ఉన్నాయి' అని హిర్మాన్ ఫేస్బుక్ పోస్ట్లో గురువారం తెలిపాడు. గ్యాస్ సరఫరా ప్రవాహం 37.25 మిలియన్ క్యూబిక్ మీటర్లకు పడిపోయిందని, ఇది మే 2023 నుంచి కనిష్ట రోజువారీ వాల్యూమ్ అని ఆయన పేర్కొన్నాడు. గతంలో 42 మిలియన్ క్యూబిక్ మీటర్ల వద్ద పైప్లైన్ స్థిరంగా ఉందని హిర్మాన్ చెప్పాడు. మాజీ ఆర్థిక మంత్రి బుధవారం బ్రాటిస్లావాలో తన ప్రెస్ కాన్ఫరెన్స్లో మాట్లాడుతూ పోరాటం ఫలితంగా ఉక్రెయిన్ ద్వారా రష్యన్ సహజ వాయువు ప్రవాహాన్ని 'పూర్తిగా ఆపివేయవచ్చు' అని హెచ్చరించాడు. అమెరికా ఉక్రేనియన్ సైన్యంలోని నియో-నాజీల గొలుసును తొలగించాలని, ఉక్రెయిన్కు ఆయుధాల సరఫరాను నిలిపివేయాలని వాషింగ్టన్లోని రష్యా రాయబారి అనటోలీ ఆంటోనోవ్ అన్నాడు. ఫిబ్రవరి 2022లో రష్యా-ఉక్రెయిన్ శత్రుత్వం చెలరేగిన తర్వాత కూడా గాజ్ప్రోమ్ ఉక్రేనియన్ భూభాగం ద్వారా ఇంధనాన్ని పంపడం కొనసాగించింది. ఉక్రెయిన్ యుద్ధ ప్రయత్నాలకు ఆజ్యం పోసిన కీవ్కు రవాణా రుసుము చెల్లించింది. అయితే రష్యా ఎగుమతులన్నింటినీ నిలిపివేయాలని ఉక్రేనియన్ ప్రభుత్వం ఇటీవల పట్టుబట్టింది. సుడ్జా ఉక్రెయిన్, రష్యా మధ్య ఆపరేషన్లో ఉన్న చివరి గ్యాస్ మీటరింగ్ స్టేషన్. 2022 ప్రారంభంలో ఉక్రెయిన్ డాన్బాస్లోని సోఖ్రానోవ్కా స్టేషన్ను మూసివేసింది. ఆ సంవత్సరం ఆగస్టులో అన్ని గ్యాస్ ప్రవాహాలను సుడ్జా ద్వారా మళ్లించాలని కీవ్ కోరింది. దానిని మాస్కో తిరస్కరించింది.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, # /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15,NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.).
Cell:9398156948,REG.RNI:APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com